ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమ వారము, ఆగస్టు 21, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VI నంబరు --3

శక సంవత్సరము - 1928, శ్రావణం - 30

**MONDAY, THE 21st AUGUST, 2006**

**12 L.A. VII S. VOL-- VI No. - 3**

30 **- Sravan, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఏడవ సమావేశము : మూడవ రోజు )
**సోమవారము, ఆగస్టు 21, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

4. ప్రభుత్వ బిల్లు

2006, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

5. సంతాప ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి మృతి పట్ల
2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సి. నారాయణ గారి మృతి పట్ల
3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సర్దార్ గౌతులచ్చన్న గారి మృతి పట్ల

6. లఘుచర్చ

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు-సహాయ పునరావాస చర్యల గురించి (కొనసాగింపు)

-------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud garu and others regarding change of alignment in the construction of Outer Ring Road, acquisition of lands from weaker sections and other irregularities - id disallowed.

2. Adjournment Motion given notice of by Sri (Dr.) G. Vijaya Rama Rao garu and others regarding forcible acquisition of thousand acres of land from poor farmers in and around Hyderabad and Ranga Reddy District in the name of development of Outer Ring Road - is disallowed.

3. Adjournment Motion given notice of by Sri N. Narasimhaiah garu and others regarding forcible acquisition of lands from small and weaker section farmers in Hyderabad, Ranga Reddy and Medak Districts in the name of developmental activities - is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the discontentment among the farmers in payment of compensation for the lands acquired in and around Hyderabad for construction of Outer Ring Road - is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Saheb and others regarding the controversial auction of lands, land acquisition for Outer Ring Road and other projects and land allotments by the Government in and around Hyderabad Twin-Cities - is disallowed.

6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding irregular acquisition of lands in and around Hyderabad and its surrounding districts and change of alignment of Outer Ring Road - is disallowed.

7. Adjournment Motion given notice of by Sri K. Ramulu regarding averting fatal accidents on National Highways and other Roads in Twin-Cities and repairs to all roads in Metpalli Constituency - is disallowed.

( ఇందుకు నిరసన తెలుపుతూ, తెలుగుదేశం, సిపి ఐ, సిపిఎం, బిజెపి, టిఆర్ఎస్, సభ్యులు సర్వశ్రీ ఇ . దయాకర రావు, నోముల నర్సింహయ్య, చాడా వెంకట రెడ్డి, జి . కిషన్ రెడ్డి, డా . జి . విజయ రామా రావు, నాయిని నరసింహా రెడ్డి తదితరులు తమస్థానాల నుండి లేచి నిలబడ్డారు )

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) ః సార్, తమరు చెప్పిన తరువాత, ఎజెండాలో వచ్చిన తరువాత మారింది . బిఏసిలో కరువు తరువాత అంశంగా దీనిని తీసుకుంటామని చెప్పారు .

మిస్టర్ స్పీకర్ ః న్యాచురల్ కలామిటీస్ ముందు, తరువాత ఇదే అంశం ఉంటుంది . దయచేసి మీరు వినాలి . ఈ రోజు వరదల పైన రిప్లయి ఉంటుంది .

శ్రీ జి . కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : సార్, ముందు భూములు, తరువాత కరువు అనుకున్నాము, ఏజెండాలో భూములు లేవు, వరదలు వచ్చాయి .

మిస్టర్ స్పీకర్ : మీరు అనేక అంశాలు చర్చించవచ్చు . క్వశ్చన్ అవర్ ఐపోయిన తరువాత...... నర్సింహయ్యగారూ, క్వశ్చన్ అవర్ అయిన వెంటనే there will be reply by the Government on the issue of recent Floods and after that the other important issues which were agreed to by all of your during the course of the Business Advisory Committee meeting, would be taken-up for discussion. వరదలపై చర్చ ఈరోజు రేపటిలోగా పూర్తిచేసి రిప్లయి తీసుకుందాము . Therefore, I request all the Members to kindly cooperate with the Chair in concluding the day's agenda.

శ్రీ నోముల నర్సింహయ్య : ఏమిటి సార్ ఇది , ఈ విధంగా మార్చివేస్తే రోజుకు ఒక సబ్జక్టు పూర్తి చేయాలని అనుకున్నాము .

మిస్టర్ స్పీకర్ : రోజుకు ఒక సబ్జక్టే కాదు, నాలుగు టేకప్ చేయవచ్చు . న్యాచురల్ కలామిటీస్ సబ్జక్టు తరువాత అది తీసుకుందాము, అందులో రెండవ అభిప్రాయం లేదు .

డా . జి . విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : బిఏసి నిర్ణయాలు ఇంప్లిమెంట్ కావాలి సార్ .

మిస్టర్ స్పీకర్ : బిఏసిలో తీసుకున్న నిర్ణయాల ప్రకారంగా there is a reply by the Government on the issue of recent Floods. Please try to understand. There will be no deviation.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): సార్, మీరు టెక్నికల్‌గా మాట్లాడితే మేము జవాబు చెప్పలేము .

MR.SPEAKER: There is no deviation. వెంకట రెడ్డిగారూ , మీరు అర్థం చేసుకోవాలి . వరదలపై ఇంకా సమాధానం రాలేదు . చిన్న చిన్న టెక్నికాలిటీస్‌లోకి మీరు ఎందుకు వెళుతున్నారు ?

శ్రీ చాడా వెంకట రెడ్డి : బిఏసిలో నిర్ణయం జరిగింది కదా సార్, మేమందరం అబద్ధం ఆడుతున్నామా ?

మిస్టర్ స్పీకర్ : బిఏసిలో అనేకమంది సభ్యులు ఉంటారు . ఈ అంశం టేకప్ చేయాలని సభ్యులందరూ ఒప్పుకున్నారు . ఏ అంశం ఏ విధంగా టేకప్ చేయాలనేది చెబుతున్నాను . ఈ రోజు ల్యాస్ట్‌డే కాదు . To-day is the third working day.

శ్రీ చాడా వెంకట రెడ్డి : టిఆర్ఎస్ వాళ్లు వెళ్లిపోతామని అంటే కాదని మేము ఆపాము . మళ్లీ ఎట్లా అధ్యక్షా, ఇది .

MR. SPEAKER: I request you to please go back to your respective seats. Please cooperate with the Chair.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, అందరినీ సమన్వయం చేసుకునే పద్ధతి ఉండాలి . ప్రభుత్వాన్ని, ప్రతిపక్షాన్ని సమన్వయం చేసుకోవాలి .

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరు ఒక మాట వినండి . ఐపోయిన అంశం పైన అల్లరి ఎందుకు ? టేకప్ చేద్దాము . మీరు ఇచ్చిన Adjournment Motion has been disallowed and I have requested all of you to come in a different form to raise those issues.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఎజెండాలో మనం ఆ విధంగా చేయాలని నిర్ణయం తీసుకున్నాము .

మిస్టర్ స్పీకర్ : మీరు మీ అభిప్రాయం చెప్పారు .

శ్రీ చాడా వెంకట రెడ్డి : నిర్ణయం తీసుకున్నాము అధ్యక్షా .

MR.SPEAKER: Natural calamities followed by other important issues like land acquisition etc. will be taken-up for discussion.

శ్రీ నోముల నర్సింహయ్య : న్యాచురల్ కలామిటీస్ ఇది రెండు కలిపి చేయాలని అనుకున్నాము .

డా . జి . విజయ రామారావు : ఇట్లా అయితే బిఏసి అవసరం లేదు సార్ .

MR.SPEAKR: Please cooperate with the Chair. ప్రశ్నోత్తరాలు కాగానే ఫ్లడ్స్ ఇస్యూ పూర్తిచేసి ఈ సబ్జక్టుకు వెళాదాము . You are all senior members and well versed with the rules of procedures of this august House.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, మీరు ఈ రోజు వరదలు విషయం పూర్తి చేయలేరు .

శ్రీ ఇ . దయాకర రావు (వర్ధన్నపేట) : మీరు ఈ రోజు కూడా పొడిగించితే ఎట్లా సార్ ?

శ్రీ చాడా వెంకట రెడ్డి : ప్రతిపక్షాలకు హౌస్‌లో గౌరవం ఉండాలి సార్ .

మిస్టర్ స్పీకర్ : మీరు కూడా సహకరించాలి .

శ్రీ చాడా వెంకట రెడ్డి : బిఏసి నిర్ణయం మీద నిలబడకపోతే ఎట్లా ?

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ విషయం ఎవరిని అడుగుతున్నారు సార్ ?

మిస్టర్ స్పీకర్ ః ఏమన్నా మాట్లాడేప్పుడు రోజుకు ఒక సబ్జక్టే కాదు, 3, 4 టేకప్ చేయవచ్చు . ఒక నిముషం దయచేసి కూర్చోండి . వెంకట రెడ్డిగారూ, నర్సింహయ్య గారూ, విజయ రామారావు గారూ, దయాకర రావు గారూ దయచేసి కూర్చోండి .

ఉ.8.40

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

( 'బోఫోర్స్ సోనియా, ఆంధ్ర రాష్ట్ర బోఫోర్స్ చూడు ', ' ఔటర్ రింగ్ రోడ్ కాదు, అది పేద రైతులకు, బలహీన దళితులకు ఉరి త్రాడు ' ' మంత్రుల భూ'ఫోర్సు' అనే ప్లకార్డ్‌లను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ తెలుగుదేశం సభ్యులు వెల్‌లోనికి వచ్చారు. )

( 'రైతులకు నోటీసులు, రాబందులకు రాజబాటలా ? ' 'దళితుల భూములు కొట్టేసి ధనికులకు కట్టబెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం ? ' అనే ప్లకార్డులను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ టి.ఆర్.ఎస్. సభ్యులు వెల్ లోనికి వచ్చారు. )

( ఎం.ఐ.ఎం., సి.పి.ఎం., సి.పి.ఐ. పార్టీలకు చెందిన సభ్యులు కూడా వెల్ లోనికి వచ్చారు. )

మిస్టర్ స్పీకర్ ః అవునండీ, ఇప్పుడు ప్రశ్నోత్తరాల తరువాత వరదలపై జరిగిన చర్చపై ప్రభుత్వం నుంచి రిప్లయ్ రాబోతోంది. ఆ రిప్లయ్ తరువాత ఇమ్మీడియట్‌గా మనం టేకప్ చేస్తాము.

( వెల్‌లో వున్న ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

As agreed to by all of you during the course of the Business Advisory Committee meeting, immediately after the Question Hour, there will be a reply by the Government on the issue of recent Floods in the State followed by land issue. There will be no deviation. I request you to kindly co-operate with the Chair.

శ్రీ నోముల నర్సింహయ్య ః అన్ని పార్టీల వారూ బి.ఎ.సి.లో ఒప్పుకున్నారు కదా. మరి మన ప్రాధాన్యతా క్రమం తగ్గిపోతోంది కదా.

మిస్టర్ స్పీకర్ ః తప్పనిసరిగా అన్నీ వస్తాయి. కాని మీరు ఈ విధంగా చేయడం ఏమీ బాగోలేదు.

( తిరిగి అంతరాయం )

ఇందులో రెండో అభిప్రాయానికి తావు లేదు. ఈ విధంగా చేయడం ద్వారా మీరు మీ సమయాన్ని కోల్పోతున్నారు. నేను ముందే చెప్పాను, క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేద్దామని.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకటరెడ్డి ః మా సమయాన్ని మేము కోల్పోవడం కాదు, ఇది చర్చకు రానీయకుండా వరద మీద జరిగిన చర్చకు 3 రోజులు సమాధానం చెబుతారు, దాంతో సరిపోతుంది, మిగతావి ఏమీ రావు.

మిస్టర్ స్పీకర్ ః తప్పనిసరిగా చర్చకు వస్తుంది. ఈ రోజు వరద మీద జరిగిన చర్చకు రిప్లయ్ వస్తుంది. ప్రభుత్వం రిప్లయ్ కానేలేదు.

( అంతరాయం )

You please meet me in my chambers, we will sort out the issue. Please cooperate with the Chair.

డా. జి. విజయ రామారావు : సర్, బి.ఎ.సి. మినిట్స్‌ను చూడండి, బి.ఎ.సి.లో ఒప్పుకున్నారు. కాని అందులో ఒప్పుకున్న ప్రాధాన్యతా క్రమం మారిపోయింది. కాని మనం అక్కడ చర్చించాము.

MR.SPEAKER: You please meet me in my chambers, we will sort out the issue. Please cooperate with the Chair. ఏ విధంగా ఏ మెంబర్ మాట్లాడారో, ఏ నిర్ణయం తీసుకున్నామో నా దగ్గర రికార్డ్ వుంది, మీరు చూడవచ్చు. As agreed to by all of your in the BAC meeting, we are going ahead. Please resume your seats and cooperate with the Chair.

( శ్రీ నోముల నర్సింహయ్యచే అంతరాయం )

నరసింహయ్య గారూ దయచేసి వినండి, I don't want to convert into two separate issues. మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. మీరు చెయిర్‌కు సహకరించాలి. తప్పనిసరిగా ఈ ఇష్యూ చర్చకు వస్తుంది. ఇందులో మీకేమైనా సందేహాలు వున్నట్లయితే, you please meet me in my chambers, I will sort out the issue.

( అంతరాయం )

you will be losing your time. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీకు కొంచం డిఫరెన్సెస్ వున్నట్లుగా వున్నాయి. మీకు డిఫరెన్సెస్ ఏమైతే వున్నాయో I will sort out them.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

వరదలపైన సమాధానం రానేలేదు. ఆ సబ్జక్ట్ మీద సమాధానం రాకుండా, నెక్స్ట్ ఐటమ్ ఏది వస్తుందని, ఫలానాదే రావాలని అంటే ఎట్లా ? షార్ట్ డిస్కషన్ ఇంకా పూర్తి కాలేదు. మీరు దాని తరువాత సబ్జక్ట్ గురించి మాట్లాడుతున్నారు. In today's agenda it is not covered. బి.ఎ.సి. తీసుకున్న నిర్ణయాలలో అదే వుంది. మీకు టెక్నికాలిటీస్ కావాలా, చర్చ కావాలా అనేది చెప్పండి.

( అంతరాయం )

మొన్న వర్కింగ్ లంచ్ పెట్టి సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రభుత్వం నుంచి రిప్లయ్ రాలేదు. వారి నుంచి సమాధానం రాకముందే ఇంకొక అంశాన్ని గురించి మాట్లాడదామంటే ఎట్లా ? Every time for every issue you are all confronting with the Chair. You will be wasting your time.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మొన్న వరదల మీద చర్చ కావాలని ఇక్కడకు వచ్చారు. మరి వరద మీద జరిగిన చర్చకు సమాధానం రాక ముందే మళ్లీ మరొక సబ్జక్ట్ మీద ఇక్కడకు రావడమేమిటి ? ప్రభుత్వం ఈ రోజే సమాధానం చెప్పబోతోంది, దయచేసి మీరు అర్థం చేసుకోవాలి.

( తిరిగి అంతరాయం )

ఒక ఇష్యూ చర్చలో వుంది. దాని మీద సమాధానం రావాలి. ప్రభుత్వం సమాధానం వచ్చిన తరువాత, if the Members are satisfied with the reply given by the Government, then the items of the agenda will be taken-up for discussion. Now the issue is not yet over. ఇంకా ఆ ఇష్యూ క్లోజ్ కాలేదు. ఇంకొక అంశాన్ని ఎప్పుడు టేకప్ చేస్తారని, ఆ ఇష్యూ క్లోజ్ కాకముందే అడగడమేమిటి ? We will take-up for discussion one after the other. ఒక విషయం మీద మాట్లాడిన దానికి సమాధానం రావాలి. ఆ సమాధానం వచ్చిన తరువాత కదా మనం అడగాల్సింది ? ముందు క్వశ్చన్ అవర్ కంప్లీట్ కానీయండి, ప్రభుత్వం సమాధానం రానీయండి, ఆ తరువాత మనం సార్టవుట్ చేసుకోవచ్చు.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు ) : సర్, ఒక్క మాట,

మిస్టర్ స్పీకర్ : గఫూర్ గారూ, మీరు సీనియర్ మెంబర్. ఉదయం పూట ఇట్లా టైమ్ వేస్ట్ చేసి, ఆ తరువాత మాకు అవకాశం రాలేదని బాధ పడితే సరిపోదు. I am going ahead according to what you have decided during the course of the Business Advisory Committee meeting. Unless you cooperate with the Chair, it becomes difficult for me to run the House.

( శ్రీ సున్నం రాజయ్యచే అంతరాయం )

రాజయ్య గారూ కరువులో మీరే ఎక్కువ ఎఫెక్ట్ అయ్యారని ఇక్కడకు వచ్చారు. ప్రభుత్వం రిప్లయ్ ఇవ్వాలి. ప్రభుత్వం నుంచి రిప్లయ్ రాకముందే మీరు ఇక్కడకు వచ్చేస్తే ఎట్లా ? You will be losing your valuable time. Please resume your time and cooperate with the Chair.

ఉ.8.50

You are in the midst of an important subject. దయచేసి అర్థం చేసుకోండి.

( అంతరాయం )

నర్సింహయ్యగారు ఇలా మాట్లాడితే ఎలా? ఒక సబ్జక్ట్ పై హౌజ్‌లో చర్చ జరిగింది. దాని మీద ప్రభుత్వం సమాధానం ఈ రోజు ఇస్తుంది. ఇది కాకుండా ఇంకో సబ్జక్ట్ ఏ విధంగా టేకప్ చేస్తారు? ఇలా అయితే నేను హెల్ప్ చేయలేను. ఐయామ్ సారి. ఈ రోజు ప్రభుత్వం నుండి సమాధానం వస్తుంది. సమాధానం వచ్చిన తరువాత మళ్లీ మీకు ఏ అంశం కావాలన్నా మాట్లాడవచ్చు.

( ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు సభ్యులు పోడియం వద్దకు చేరారు )

వరద గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. మీరు నా ఛాంబర్‌లో కలవండిఅని అన్నాను, మాట్లాడతానని చెప్పాను. మీరు ఏ అంశం ఎప్పుడు టేకప్ చేస్తారో, ఎప్పుడు క్లోజ్ చేస్తారో, ఏది ఎలా మాట్లాడతారని ఇప్పుడు ఇక్కడ అడుగుతారు .ఇది పద్ధతా? బి.ఏ.సిలో తీసుకొన్న నిర్ణయం ప్రకారమే వెళుతున్నాము.అక్కడ తీసుకొన్న నిర్ణయాల్లో మీరు ఇంకా కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మార్పు అడుగుతున్నారు. ఆ ఇష్యూ మీద you please meet me in my chambers, I will sort out.

(Interruptions)

దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి. మీరు సమయాన్ని వృథా చేస్తున్నారు. వరద గురించి జరిగిన చర్చకు సంబంధించి సమాధానం రావాలా వద్దా? సమాధానం రాకుండా ఇంకో సబ్జక్ట్ చర్చించాలని అంటే, కొత్త

సాంప్రదాయాలు నేను అలా చేయను. మీరు మీ సీట్లలోకి వెళ్లండి, సమయాన్ని వృధా చేస్తున్నారు. దయచేసి మీ మీ సీట్లలోకి వెళ్లండి. సమయం వృధా చేస్తూ, మళ్లీ వర్కింగ్ లంచ్ అంటే ఎలా? ఉన్న సమయాన్ని ఉపయోగించుకోండి. ఇది పద్ధతి కాదు. I request you to please cooperate with the Chair.

(Interruptions)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 8.55 A.M. for ten minutes)

దృ0

**THE HOUSE RE-ASSEMBLED AT 9.10 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

MR.SPEAKER: Immediately after the Question Hour, there will be a reply by the Government on the issue of the recent Floods in the State. I am going ahead in accordance with what you have agreed to during the course of the Business Advisory Committee meeting. I request you to please resume your seats and cooperate with the Chair in completing the day's agenda.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని) :- అధ్యక్షా, బి.ఏ.సి.లో తీసుకొన్న నిర్ణయాల గురించి తమరు పదే పదే చెపుతున్నారు. బి.ఏ.సి.లో మా పార్టీ తరఫున రెండవ అంశంగా భూములకు సంబంధించిన అంశాలను చర్చించాలని చాలా క్యాటగారికల్‌గా చెప్పాము. రెండవ అంశంగా ఈ భూములకు సంబంధించిన అంశాన్నే తీసుకొంటామని తమరు అస్యూరెన్స్ ఇచ్చినట్లు మిగత పార్టీల వారు కూడా మాకు చెప్పారు. డ్రౌట్ కూడా చాలా ముఖ్యమైన అంశం. ఈ 'డ్రౌట్' అంశాన్ని మూడవ అంశంగా చర్చిద్దాము. భూముల విషయం ప్రధాన మైన అంశం. పేదవారి, దళితుల భూములను తీసుకొని ధారాదత్తం చేస్తున్నారు.

MR.SPEAKER: Ramakrishnudu garu you are a senior member.

డా. జి. విజయరామారావు :- ఒక పార్టీ వారు చెప్పిన అభిప్రాయాన్ని తెలుసుకొని, మా పార్టీ అభిప్రాయం వినకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :- ప్రతి అంశం పైన అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవడం ఉండదు. సందర్భాన్ని బట్టి అవకాశాలు ఇస్తాము. Some times, when the mood of the House is one and the same, to save the time of the House, I want to go for the next issue. వరదలపై సమాధానం ఇప్పించి డ్రౌట్‌పై we will limit to the time.

డా. జి. విజయరామారావు :- ప్రాధాన్యత క్రమంలో ప్రాధాన్యత కల అంశంగా రావాలి. భూ సేకరణ, జి.ఓ. 610 అంశాలను ప్రాధాన్యత క్రమంలో పెట్టమని అడిగాము. కరువు పరిస్థితులపై చర్చించే అంశాన్ని రెండవ అంశంగా తీసుకోవాలి.

MR. SPEAKER : You all have already expressed your view point in the form of Adjournment Motions which have been disallowed and that all the Adjournment Motions are one and the same. Please resume your seats. విజయరామారావు గారు, ఇది ఒకటే ఇస్యూ కాదు, జి.ఓ. 610 పై కూడా అన్నారు. ఏ పద్ధతిలో సంబంధిత అంశాలను చర్చించాలో వాటికి మార్గాన్ని చూపించాను. As agreed to all of you during the BAC's meeting, immediately after the Question Hour, there will be a reply by the Government on the issue of recent Floods in the State and after that, one after the other important issues which have been listed in today's agenda, will be taken-up for discussion. All this can be possible only if you cooperate with the Chair.

డా. జి. విజయరామారావు :- జి.ఓ. నెం. 610 పై చర్చకు రాకుండా చేస్తున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో సేకరిస్తున్న భూములు ......

MR. SPEAKER : Let us not stick to the technicalities. I will go by one by one. Please cooperate with the Chair.
ఉ. 9.20

డా. జి. విజయ రామారావు: భూసేకరణ అంశం చర్చకు రాకుండా నెట్టి వేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : డా. విజయ రామారావు గారూ మీరు ఆ విధంగా మాట్లాడటం కాదు. ఏ పద్ధతిలో టేకప్ చేయాలో you have to think over. There are various provisions to raise the issues on the Floor of the House. You please take advantage of those provisions.

(INTERRUPTIONS)

మీరు ఛాంబర్‌లో మాట్లాడారు. ఇప్పుడు 610 జి.ఓ రావాలని అంటూ, ఈ విధంగా సభను ఆపితే అవకాశం ఎలా వస్తుంది? ఒక ఇష్యూ కాకుండా మీరు రోజూ నాలుగు అంశాలు మాట్లాడాలని చెబుతుతున్నారు. ఆ విధంగా ఎలా సాధ్యం అవుతుంది? నేను మీకు చెబుతున్నాను , ఇక్కడ ఏ విధంగా మాట్లాడాలో మార్గాలు చూపిస్తాను. మనకు రూల్స్ ప్రొవిజన్సు చాలా స్పష్టంగా ఉన్నాయి .

డా. జి. విజయ రామారావు : ప్రాధాన్యత లేని అంశాలలో ముందుకు వెళ్లాలంటే ఎలాగండీ?

శ్రీ నోముల నర్సింహయ్య : మమ్మల్ని కూడా మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్ : నేను ఇప్పుడే చెప్పాను. నరసింహయ్య గారూ , కైండ్లీ కోపరేట్. నేను చాలా స్పష్టంగా చెప్పాను. సభలో ఒక ఇష్యూపై చర్చకు వచ్చింది అది ముగింపు కావాలి. తర్వాత వేరేవి తీసుకోవాల్సి ఉంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మా మాటలను విశ్వాసం లోకి తీసుకోరా?

మిస్టర్ స్పీకర్ : లిస్టెడ్ ఎజెండా ముఖ్యం . వెంకట రెడ్డి గారు , ఇది పద్ధతి కాదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు టెక్నికాలిటీస్‌లోకి దయ చేసి పోకండి. మీరు అర్థం చేసుకోవాలి. గౌరవ ఫ్లోర్ లీడర్సు మీరంతా గమనించాలి. నేను ఇంపార్టెంట్ కాదని అనడం లేదు. ఒక విషయంలో చర్చ ఉంది. కరువు అంశం గురించి చర్చ జరుగుతున్నది. ఆ సమయంలో , చర్చ జరుగుతున్నప్పుడు మరో అంశం చర్చించాలని ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేయడం న్యాయమా? మీకు అవకాపశం వస్తుంది. అలా అవకాశం వచ్చినప్పుడు మీరు వచ్చి మాట్లాడండి. నేను ప్రభుత్వం తరఫున వాళ్లను పిలిపిస్తాను, మిమ్మల్ని పిలిపిస్తాను మీరు వచ్చి మట్లాడండి. ప్రతి ఒక్క దానికీ ఈ విధంగా సభలో పట్టింపు అనేది మంచిది కాదు. నేను చాలా క్లియర్‌గా, క్యాటగారికల్‌గా చెప్పాను. దయ చేసి అర్థం చేసుకోండి. మీరు ఈ విధంగా పట్టింపుగా ఉంటే ఎలా? అర్థం చేసుకుంటేనే కదా? లేకపోతే ఎజెండా ఎలా పూర్తి అవుతుంది? హౌస్‌లో చర్చించుకునే సమయంలో మీరు నాతో మాట్లాడటానికి అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ ఇంత వివరంగా క్లియర్‌గా చెప్పాను. మళ్లీ ఇంత పట్టింపు ఉంటే ఎలా? మీరు నిన్న ప్రారంభించిన చర్చ ఇంకా పూర్తి కాలేదు. ఇప్పుడు మీరు వారికి ఇచ్చారు. విషయం వారికి ఇచ్చారు. మాకు ఇవ్వాలని అనడం, మళ్లీ ఇదో ఇష్యూ, ప్రభుత్వం తరఫున

మాట్లాడితే మాకు అవకాశం ఇవ్వాలనడం . ఈ విధంగా మీరు పట్టింపుగా ఉండ కూడదు. మీ అభిప్రాయాలు చెప్పారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మా అభిప్రాయాలు ప్రజలలోకి పోవాలి. మాకు అవకాశం ఇవ్వకపోతే ఎలాగు? మేము అడ్జర్నమెంట్ మోషన్ తమకు ఇచ్చాము. దాని గురించి మేము చెప్పాలి. అలాకానప్పుడు ఇక మేము ఎందుకు ఇక్కడ ఉన్నట్లు?

మిస్టర్ స్పీకర్ : మీరు ఒక్కరే ఇక్కడ ఉన్నామంటే నేను ఏమి చెప్పాలి? నిర్ణయం చేసుకున్న అంశాన్ని, మనం అనుకున్న ప్రకారం ఇక్కడ పూర్తి చేయించాలి. ఆ బాధ్యత నాది. మీరు ప్రతి ఒక్క అంశాన్ని ఎజండాలో లేని దానిని మేము మాట్లాడతాం అంటే ఎలా? సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం మంచిది కాదు. నేను మరొక అంశం గురించి చెబుతాను అంటే సరి కాదు. ఆ విధంగా ఎప్పటికి చర్చ పూర్తి అవుతుంది?

(Interruptions)

ప్రశ్నోత్తరాల సమయం కానీయండి. వెంకట రెడ్డి గారూ మీరు నాకు ఏం చెప్పారండీ? నేను చాలా కఠినంగా ఉండాలన్నారు. అలా కఠినంగా ఉండమని మేరే చెబుతారు, ఉంటే మళ్లీ ఇలా మాట్లాడతారు. ఈ విధంగా సభను మీరు స్టాల్ చేయాలంటారా? మీరు ఒక రూల్ కోట్ చేసి చెప్పండి. ఇక్కడ హౌస్ రూల్స్ ప్రకారం ఏ రూల్ ఉందో దాని ప్రకారం అవకాశం ఇవ్వాలి.

వెంకట రెడ్డి గారూ మీరు నాకు ఇచ్చిన అధికారాల ద్వారానే నేను మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. ఒకసారి మీరు మాట్లాడిన తర్వాత దానిని ఉదాహరణ చేసుకుంటే అంత బాగుండదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మాకు ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేసి వెళ్లి పోయేందుకు అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: Let us not go into the technicalities. Please try to understand. అప్పుడు మీరు మాట్లాడండి. నాకు రెండవ ఒపీనియన్ ఏమీ లేదు. ఆ మాట నేను మీకు సాఫ్ట్ టోన్‌లో మెల్లిగా చెప్పాలని ప్రయత్నం చేస్తే మీరు వినరు.

ఉ.9.30

అది ఎప్పుడు టేకప్ చేస్తారో చెప్పాను అది మీకు నచ్చలేదు, దానిపైన మీ ఒపీనియన్ ఇవ్వాలని అనుకుంటున్నారు Who has to be blamed for all this? I am sorry. This is not done. It is a very bad practice. This House cannot go like this. This House is bound by rules.

(Interruptions)

ఇక్కడ కొన్ని రూల్సు రెగ్యులేషన్సు ఉన్నాయి, దానిని పాటించే బాధ్యత మనందరిపైన వున్నది Unless we go by that మీరు ఏ రూలు క్రింద మాట్లాడాలో చెప్పండి You show me the provision. You show me the rule. Then I will allow you. Where are the provisions? It cannot be allowed. I am sorry. You are also senior member. No. This is not done. Kindly co-operate.

(Interruptions)

రోజు ఒక కొత్త సాంప్రదాయం తీసుకొచ్చి పెడతాము అంటే No. This is not the way. I will not allow you. No. Every day I am allowing it. మీ మీ అభిప్రాయలు తీసుకోవడం లేదా? What is happening? What is the outcome of that?ఈ పరిణామలే ఈ పరిస్థితి అండీ Let us go by the rules. You show me the rule. You tell me. You guide me with rules. You guide me with conventions. You show me the conventions. This is how the House runs. You are senior members. This House goes by precedents and conventions. I will abide by whatever the House decides provided you advise me with proper rule. అవునండీ, ఏమిటిది రోజు ఒకటి ఇది, అవునండి, రూల్సు నా చేతుల్లో , మీ చేతుల్లో కాదు.

(Interruptions)

Yes. It is disallowed. You come and meet me. What is that protest? How you can you protest when the adjournment motion is disallowed? What is this? I will show you the proceedings. You cannot interpret the way you want. No. It cannot be allowed. I will show you the record how it happens.

(Interruptions)

This is not proper. No. I will not allow these things. This House has to be disciplined. Yes. It cannot go like this. Unless and until we follow the rules the House cannot function.

(Interruptions)

You quote me rules. If you want to change the rules you come and meet me.

(Interruptions)

No. This is not proper. I have to be guided rules.రూల్సు పాటించవలసినపాటించవలసిన బాధ్యత మన అందరి పైన వున్నది, రూల్సు పాటించాలి మీరు What is this? Can you quote one rule which allows me to give permission to you to speak?అందుకే చెప్పాను నేను From today absolutely rules. If you have any objections you quote rule. If the rule says yes I will agree.

(Interruptions)

How do we finish the agenda? ఈ రోజు 10 అంశాలు ఏజెండాలో లిస్టు చేసి ప్రశ్నోత్తరాల సమయం కూడా పూర్తి చేయలేకుండా ఎట్లా? It is your responsibility also equally. Yes. What is this? అవును అనుకున్నారండి

(Interruptions)

Yes. Definitely. అవును ఒప్పుకున్న ప్రకారంగానే నడుస్తుంది. Let us close the issue. Please co-operate. No. Narasimhaiah garu.ఇవి అన్ని ఇట్లా అవకాశాలు వుండవు I am telling you. You cannot be allowed now. No. I am telling you. You cannot be allowed.

(Interruptions)

ఇప్పుడు ఒక్కొక్క రూల్ ప్రొవిజన్ మీకు చెబుతూవుంటే మీకు ఇబ్బంది కల్గుతుంది I understand.రూల్సు అండ్ ప్రాక్టీస్ మధ్యనే మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. In fact, Narasimhaiah garu I have given you the maximum time. No other Member has spoken. మళ్లీ మాకు అవకాశం ఇవ్వడంలేదు అంటున్నారు, మీరు మాట్లాడినంత ఎవ్వరు మాట్లాడలేదు. ఎందుకు టైమ్ ఇచ్చాను మీరు ఒక పార్టీ

నాయకులు కాబట్టి మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. What is this? మీ బావాలు చెప్పారు, మీకు అవకాశం ఇచ్చారు కాబట్టి ఆ పొజిషన్ వచ్చింది. ఇప్పుడు వాళ్లు అంటారు, మాకు కూడా అవకాశం ఇవ్వాలి. We will take it up. I am going as per that only. No more. Kindly co-operate. Kindly understand. Kindly co-operate. You are very senior members. I have got highest regard. Kindly respect rules and regulations and co-operate. Kindly co-operate. Kindly co-operate. Narasimhaiah garu, kindly co-operate. I have got responsibility. Malreddy Ranga Reddy garu. నాకు కూడా బాధాకరంగా వుంది There is nothing I can do. We have to finish the business.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## ఆటోలలో డిజిటల్ మీటర్లను బిగించుట

ప్రశ్న నెం . 23 (5790)

సర్వశ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన సహకార, రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆటోల మీటర్లను తారుమారు చేయడాన్ని అరికట్టేందుకు అన్ని ఆటోల ప్రస్తుత మీటర్ల స్థానే డిజిటల్ మీటర్లు అమర్చేటట్టు చూడడానికి రాష్ట్రంలోని ప్రాంతీయ రవాణా అధికారులను ప్రభుత్వం ఆదేశించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే మీటర్లు మార్చడాన్ని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

**సహకార, రవాణా శాఖ మంత్రి(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ప్రధానంగా రాష్ట్రంలో దాదాపు 3 లక్షల పైచిలుకు ఆటోలు ఉన్నాయి. ఆటోల రవాణా సదుపాయం అవసరం ఎంతైనా వున్నది. కాని దానికి తగ్గట్టుగా అక్కడ జరుగుతున్నటువంటి మోసాలు అరికట్టడంలో పూర్తిగా విఫలం అయినట్టు కనిపిస్తావున్నది. ఎందుకంటే హైద్రాబాదు నగరంలో దాదాపు లక్ష ఆటోలు ప్రతి రోజు లక్షలాదిమందిని అటు, ఇటు చేరవేయడానికి పనిచేస్తున్నాయి. అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ యొక్క అవకతవకలు అరికట్టడానికి ఏదైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? అదే విధంగా ఈ అవకతవకల్లో ఒకవైపు ఆటో డ్రైవర్లకు ఇబ్బంది వున్నది. ప్రజలకు ఇబ్బంది వున్నది అందులో ఏ మాత్రం అనుమానం లేదు. చాలా రోజుల నుంచి ఈ డిజిటల్ మీటర్సు పెట్టాలనే ఆలోచన వున్నది. ఇతర రాష్ట్రాలలలో కూడా ఈ డిజిటల్ మీటర్సు వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉన్నదా, మోసాలు జరగకుండా ఉన్నదా అనే విషయం అధ్యయనం చేసినటువంటి విషయం కూడా వాస్తవమేనా? ఈ యొక్క ఆటో మీటర్ల మీద ఒక ఉధాహరణ చెబుతున్నాను. ఒక 10 కిలో మీటర్లు ఒక ఆటో మీద ప్రయాణం చేస్తే, సేమ్ ఆటో అదే దారిలో వెళితే విపరీతమైన వ్యత్యాసం వున్నది. ఒక ఆటో డ్రైవర్‌కు 100 రూపాయలు దొరుకుతుంది, ఇంకో డ్రైవర్‌కు 150 రూపాయలు దొరుకుతుంది. అక్కడ

డ్రైవర్ మోస పోతున్నాడు, ఇక్కడ ఉన్నటువంటి ప్రజానీకం మోస పోతుంది. దాని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతుంది. అది ఎప్ప టిలోగా తీసుకుంటారు. దాని మీద సమగ్రంగా విచారణ ఎప్పటివరకు జరపబోతున్నారు మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆలోచన ఏమైనా వుందా అంటే అట్లాగే చెప్పేవాడిని, కాని గౌరవ సభ్యులు వేసిన క్వొశ్చన్‌లో ఆటోలలో మీటర్ల రీడింగును తారుమారు చేయడాన్ని అరికట్టేందుకు రాష్ట్రంలోని అన్ని ఆటోలలో ప్రస్తుతమున్న మీటర్ల స్థానంలో డిజిటల్ మీటర్లను బిగించేటట్లు చూడాలని ప్రాంతీయ రవాణా అధికారులను ప్రభుత్వం ఆదేశించిన విషయం వాస్తవమేనా, లేదు అన్నాను. కాని ప్రభుత్వం డిజిటల్ మీటర్సు పెట్టాలని నిర్ణయం తీసుకున్న మాట మాత్రము వాస్తవం . దీనికి సంబంధించి ప్రిలిమనరీ నోటిఫికేషన్ 2.6.06, జి.ఒ.ఆర్.టి. నెం .601 ప్రభుత్వం ప్రిలిమనరీ నోటిఫికేషన్ ఇచ్చింది. 5.6.06 గజిట్ పబ్లికేషన్ ఇచ్చారు. ఒక నెల అబ్జక్షన్‌తోటి తెలియపర్చాలి అని అబ్జక్షన్ కాల్‌ఫర్ చేసినారు.4.7.06 తోటి ఒక నెల టైమ్ కూడా అయిపోయింది. దగ్గర దగ్గర 4 అబ్జక్షన్సు వచ్చాయి. దానికి కూడా వాళ్లను పిల్చి వాళ్లు రైజ్ చేసిన అబ్జక్షన్సు క్లారిఫై చేసి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఒక నెలలో నోటిఫికేషన్ ఖచ్చితంగా ఇస్తున్నామని తెలియచేస్తున్నాను.
ఉ.9.40

ఒక నెలలో ఈ నోటిఫికేషన్ ఖచ్చితంగా ఇస్తాము. ఇతర రాష్ట్రాల్లో మీరేమైనా స్టడీ చేశారా అని గౌరవస భ్యులు అడిగారు. ఈ మీటర్స్ పెట్టాలనుకున్నప్పుడు ఒక ఇన్ఫర్మేషన్ మాకు తెలిసింది. ఢిల్లీలో వాడుతున్న ఈ డిజిటల్ మీటర్స్‌గురించి లీగల్ మెట్రాలజి డిపార్ట్‌మెంట్‌కు ఒక కంప్లైంట్ వచ్చింది. ఈ డిజిటల్ మీటర్స్ ప్రాప ర్‌గా పనిచేయటంలేదనే దానిపై ఆఫీసర్స్ కమిటీని వేశాము. To study the digital meters functioning మరియు వాటి కాస్ట్ గురించి తెలుసుకోవటానికి ఒక అఫిషియెల్స్ కమిటీని 19-12-2005 నాడు వేశాము. ఆ కమిటి ఢిల్లీ, పూణే, చెన్నైలను విజిట్ చేసింది. అక్కడి లీగల్ మెట్రాలజి డిపార్ట్‌మెంట్, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లతో వారివారి అనుభవాలను స్టడీచేసిన తరువాత అఫిషియల్స్ కమిటి 23-12-2005 నాడు గవర్నమెంట్‌కు ఒక రిపోర్ట్ ఇచ్చింది. వారి ఫైండింగ్స్ ప్రకారం 2002నుండి కేరళలోగాని, ఢిల్లీలో గాని, పూణేలోగాని వాడుతున్న మీటర్స్‌లో ఏవిధమైన టాంపరింగ్ జరగటానికి వీలులేదని, ప్రస్తుతానికి కూడా మీటర్స్ ఆవిధంగానే పనిచేస్తున్నాయని పేర్కొంటూ కమిటి ఒక రిపోర్ట్ ఇచ్చింది. ఆ ఫైండింగ్స్ ప్రకారమే మేము నోటిఫికేషన్ ఇస్యూ చేశాము. At any moment, ఫర్దర్ నోటిఫికేషన్ ఇస్తాము. ఒన్ ఇయర్ టైమ్‌లో ఈ డిజిటల్ మీటర్స్‌ను రీప్లేస్ చేయాలని ఉన్నది. ఒక నెలలో ఈ నోటిఫికేషన్ ఇస్యూ చేస్తాము. అదేవిధంగా మెకా నికల్ మీటర్స్‌పై మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారని అడిగారు. అధ్యక్షా, 29-11-2005 నాడు మూడు డిపార్ట్‌మెంట్స్‌తో కలిపి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, లీగల్ మెట్రాలజి ఇన్‌స్పెక్టర్‌లతో కలిపి సిటీలో 10 టీమ్స్ ఫామ్ చేశాము. పాసింజర్స్‌నుండి వచ్చిన కంప్లైంట్స్‌ను దృష్టిలో పెట్టుకుని first time in the state ప్రయోగాత్మకంగా ఏవిధంగా ఈ మెకానికల్ మీటర్స్ టాంపరింగ్ జరుగుతున్నాయో 10 రోజులపాటు చెక్‌చేయిస్తే ఆ పది రోజుల్లు 3,118 కేసులు బుక్‌చేయటం జరిగింది. వారిపై కేసులుపెట్టి చర్యలు తీసుకున్నాము. ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు బుక్‌చేయబడిన కేసులు ఈ సంవత్సరం ఇప్పటివరకు దగ్గ రదగ్గర 4,591 ఫాల్టీ మీటర్ కేసులు బుక్‌చేయటం జరిగింది. గత సంవత్సరం 13,723 కేసులు బుక్‌చేయటం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## గృహ సంబంధ పని వారికి కనీస వేతనాలు

ప్రశ్న నెం. **24 (5962)**

**SARVASRI** M.A. Gafoor, Nomula Narasimhaiah, T. Veerabhadram (Khammam), J. Ranga Reddy(Miryalaguda), Sunnam Rajaiah (Bhadrachalam), Paturu Ramaiah (Nidumolu), K. Lakshmana Murthy (Nagur), K. Venkata Narasaiah (Madhira), M. Narasimha (Ibrhaimpatnam). - Will the Minister for Labour and Employment be pleased to state:

A) Whether there is any proposal with the Government to enact a legislation to recognise domestic workers on par with the workers working in unorganised sector and to fix minimum wages as was done in the states of Karnataka, Kerala and Maharashtra?

B) If so, the details thereon.

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT (SRI G. VINOD):**

A) For the welfare of domestic workers, a social security and welfare scheme is under formulation. Fixation of minimum rates of wages is also under process.

B) The employement of domestic workers is added to Part-I to the Schedule of Minimum Wages Act, 1048 vide G.O.Ms.No.51, Labour, Employment, Training and Factories (Lab.II) Department, Dated:6-7-2006. Accordingly, the fixation of wages in the said employment is under process.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రాసెస్‌లో ఉందని చెప్పారు. దీని ప్రాసెస్ 2004లో బిగిన్ అయినది. ఈనాడు మనం 2006 చివరలో ఉన్నాము. క్రొత్త ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అయిపోయింది. గృహాలలో పనిచేసేవారు 2 లక్షలకు పైగా ఉన్నారు. వారికి ఎలాంటి రక్షణ లేదు. వారి మీద చాలా అత్యాచారాలు జరుగుతున్నాయి, చిత్రహింసలు పెడుతున్నారు. వారిలో బాలకార్మికులు కూడా ఉన్నారు. వారికి పనిగంటలు లేవు. వేతనాలు ఇంత అని చెల్లించటంలేదు. ఈ విషయాలపై చాలా కేటగారికల్‌గా గవర్నమెంట్‌ను అడిగాము. 2004లో ప్రభుత్వం ఇనిషియేట్ చేసింది. 2004 నుండి ఇప్పటివరకు ఎంతో కాలం జరిగింది. దక్షిణ భారతదేశంలో ఉన్నటువంటి కర్ణాటక, మహారాష్ట్ర, కేరళవంటి అన్ని రాష్ట్రాల్లో ఉన్నప్పుడు మన రాష్ట్రంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? ఎప్పటిగా దీనిని పూర్తిచేస్తారు? ఎప్పటిలోగా ఫైనలైజ్ చేస్తారు?

SRI G. VINOD: Sir, the domestic workers are a new employment in the first instance. The employment has to be included in Part I of the Schedule of the Minimum Wages Act, 1948. The Government has issued draft notification calling for objections and suggestions of domestic workers as 67 Schedule Employment Part I of Minimum Wages Act, 1948 in Government Order 51 dated 6.7.2006. The Gazette Notification in this regard is awaited. After receiving Gazette Notification draft proposals fixing minimum wages will be prepared by the Commissioner of Labour and submitted to the Government. After examination of the proposals submitted by the Commissioner of Labour the Government will publish draft notification fixing minimum rates of wages in the said employment. Two months time is provided for receiving objections. After receiving objections this matter will be placed before the A.P. Minimum Wages Advisory Board. After receiving recommendations from the Board the Commissioner of Labour will submit proposal for final notification. The Government will issue final notification

which will be published in the Gazette. Once the notification is published in the Gazette the minimum wages for the domestic workers will come into force from the date of publication. The workers should get themselves registered by paying initial registration fee and renew every year and on payment of registration fee the workers should be given ID Card. The application containing self certification and details of the work place is also being considered. The basic issue which I would like the Hon'ble Member to know is that it is a very important concern. The issue of domestic workers is very important and serious concern of the entire country. The Government of India is taking social security measure in this respect. I would like the Hon'ble Member to apprise that all the steps connected with the protection of the domestic workers are under active consideration. We are certainly going to take steps to see that they are protected in all forms.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: మంత్రిగారు చాలా చక్కని మాటలు చెబుతారు. ఆచరణలో ఏమి చేస్తున్నారనేది చూస్తే 2004లో ఇది ఇనిషియేట్ అయినది. 2004నుండి గెజిట్ నోటిఫికేషన్ ఇష్యూ చేస్తున్నామని చెబుతున్నారు. లేబర్ కమిషనర్ 26-07-2004లో లెటర్ వ్రాశారు. అంటే 2 సంవత్సరాలు పూర్తిఅయినది. ఇప్పుడు మంత్రిగారు ప్రొసెస్‌లో ఉందంటూ ఇంకొక సంవత్సరం తీసుకుంటారు. ఇదే హౌస్‌లో గతంలో చర్చ జరిగింది. అసంఘటిత రంగంలోని సమస్యల విషయమై అందరు ఫ్లోర్ లీడర్స్‌తో కూర్చుని మాట్లాడమని గౌరవనీయులైన స్పీకర్‌గారు ఆదేశాలు ఇచ్చారు. అందుకు అనుగుణంగా మంత్రిగారు అందరినీ పిలుస్తామని ఈ హౌస్‌లోనే హామీ ఇచ్చారు. ఇంతవరకు పిలవలేదు. బీడీ కార్మికుల విషయంలో కూడా తమరు గవర్నమెంట్‌ను డైరెక్ట్ చేశారు. దానిమీద కూడా సమావేశం జరుగలేదు. కార్మికశాఖామంత్రిగారు ఈ విషయాలపై టైమ్ కేటాయిస్తే ఏదైనా అవుతుంది. ఇంటిపనివారు సుమారు 2 లక్షలమంది ఉన్నారు. చాలా ఇష్యూస్ ఉన్నాయి. ఐ.డి. కార్డ్‌కు పే చేయాలని అన్నారు. ఎంత పే చేయాలి? వారికి ఐ.ఎస్.ఐ. సౌకర్యం లేదు. ఇళ్లలో పనిచేసేవారికి హాస్పటల్‌కు పోవటానికి కూడా టైమ్ దొరకదు. వారికి ఐ.ఎస్.ఐ. హాస్పటల్ సౌకర్యం కల్పిస్తున్నారా, లేదా?

వారికి గాయాలైతేనో లేక ప్రమాదాలు జరిగితేనో రక్షణ కల్పిస్తున్నారా? లేదంటే వారి కొరకు ఒక నిధి ఏదైనా ఏర్పాటుచేసి వారు పనిచేయలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు సహాయం చేస్తారా? అటువంటి అంశాలన్నీ చెప్పాలి. దీనిపైన ఒక మీటింగ్ పిలవమనండి. ఇంతవరకు కార్మికరంగంలో ఏ పనీ జరగటంలేదు, వారికి చాలా అన్యాయం జరుగుతోంది.

SRI G. VINOD: Sir, my point of suggestion to our Hon'ble Member is that it is an important concern. They are taking appropriate steps. Very shortly there is a ruling which is coming from the Government of India which will be applicable.

మిస్టర్ స్పీకర్: ఎంత టైమ్‌లోపల చేస్తారని సభ్యులు అడుగుతున్నారు?

SRI G. VINOD: This issue which has come up now will take not more than three to four months. Two months is the time for allowing the issue to be given according to the procedure. In another four months we will get order.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, ………………………. (అంతరాయం)

MR. SPEAKER: He said that within two to three months it will be coming up.

ఉ.9.50

## నల్గొండ వద్ద జానపద గిరిజన విజ్ఞాన పీఠానికి భవన సముదాయ నిర్మాణం

ప్రశ్న నెం. 25(5911 )

శ్రీ కె.వెంకట రెడ్డి (నల్గొండ) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. నల్గొండలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు చేపట్టిన జానపద గిరిజన విజ్ఞాన పీఠం, జానపద కళాక్షేత్రం భవన సముదారాయల నిర్మాణం కోసం చేసిన బడ్జెటు కేటాయింపుల వివరాలేమిటి?

ఆ. సదరు భవన నిర్మాణాన్ని పూర్తి చేయడంలో జాప్యం జరగడానికి గల కారణాలేమిటి?

ఇ. నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుంది?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు):**

అ. భవన నిర్మాణం కోసం 2006-07 సంవత్సరపు వార్షిక బడ్జెట్‌లో రు. 50.00 లక్షల మొత్తాన్ని విశ్వవిద్యాలయం ప్రతిపాదించింది.

ఆ. ఆశించిన నిధులు అందనందున భవన నిర్మాణం పనిని చేపట్టలేకపోయాం.

ఇ. అవసరమైన నిధులను సమీకరించిన ఒక సంవత్సరం లోపల భవనం పూర్తి కాగలదని భావించడమయింది.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువ-32కు గండ్లు

ప్రశ్న నెం.26(5524)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)– గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పంపిణీ కాలువ-32 లైనింగ్ పనులను సుమారు 3 సంవత్సరాల క్రితం ఎపి 3 ఎస్4-11 ఎ ప్యాకేజి క్రింద నిర్వహించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే నాసిరకపు నాణ్యతా పనుల మూలంగా సదరు కాలువకు గండిపడినందున నీరు వృథాగా పోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ. అవునండీ.

ఆ. పంపిణీ కాలువ-32కు ఎటువంటి గండి పడలేదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, డిస్ట్రిబ్యూటరీ ఛానల్-32 కు గండి పండిందా అంటే మంత్రి గారు లేదన్నారు. నాసిరకమైన పనులు జరిగాయన్న దానికి మంత్రి గారు ఆన్సర్ ఇవ్వలేదు. అధ్యక్షా, దీనికి సంబంధించి ఒరిజినల్ ఎస్టిమేట్ ఎంత ఉండింది? టెండర్స్ ఎంతకు కాల్‌ఫర్ చేశారు? ఎంత పేమెంట్ చేశారు? తరువాత ఈ డి.సి.32 అంతా కూడా లీకేజెస్ వుండడం వల్ల మొత్తం లైన్ అంతా కూడా నష్టమవుతున్నదా లేదా? తరువాత దీనికి సంబంధించి ఏ సంవత్సరంలో టెండర్స్ కాల్ చేశారు? ఏ సంవత్సరంలో ఈ వర్క్ కంప్లీట్ అయింది? దయచేసి మంత్రి గారు చెప్పాలని మనవి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, వారడిగినట్లుగా డి.32లో నాసిరకపు నాణ్యతా పనులు జరిగినందువల్ల నష్టం వచ్చిందా అన్నారు. దానికి సమాధానంగా లేదన్నాను. కాని మెట్‌పల్లి గ్రామపంచాయితి అథారిటీ వారు త్రాగునీటి అవసరాల కోసం డి.32ను .260 కిలోమీటర్ నుంచి .360 కిలోమీటర్ దగ్గర వరకు కట్ చేసినందువల్ల దానిని పూడ్చి లైనింగ్ కూడా వేయడం జరిగింది. ఇది ఎ.పి.శ్రీ వాల్యూంలో తీసుకోవడం జరిగింది. అదేవిధంగా దీనిని 1998 ఆగస్టులో ఇచ్చారు. దీని ఒరిజినల్ ఈసీవీ రూ.12 కోట్ల 95 లక్షలు అయితే బిడ్ వాల్యూ రూ.14 కోట్ల 98 లక్షలు. ఇందులో దాదాపు 15.19 శాతానికి ఎక్సెస్‌తో ఆ రోజు ఇవ్వడం జరిగింది. రేటాఫ్ వాల్యూ ఆఫ్ ది వర్క్ డన్ రూ.21 కోట్ల 73 లక్షల అరవై వేలు. అంటే ఈసీవీ కంటే బిడ్ వాల్యూ కంటే సుమారు అరవై శాతం పైగా ఈ పని చేయబడింది. దీనిలో రూ.నాలుగు కోట్ల యాభై నాలుగు లక్షలు ప్రైస్ వస్తుంది. అదే విధంగా మిగతా బ్యాలెన్స్ ఏదైతో ఉందో బిడ్ వాల్యూకు, తరువాత పేమెంటు వాల్యూకు రివిజన్ కూడా చేసి దాదాపు రూ.9 కోట్ల వరకు ఎక్సెస్ కావడం జరిగింది. దీనికి మొదటగా మూడు సంవత్సరాల కాలపరిమితి ఉంటే దానిని మరో రెండు సంవత్సరాలు పొడిగించారు. ఆ తరువాత కూడా మళ్లీ 7 మాసాలు పొడిగించారు. అంటే 5 సంవత్సరాల 7 మాసాలలో రూ.12 కోట్ల 95 లక్షల రూపాయల పనిని రూ21,73,00,000/లకు చేయడమైంది.

SRI KOMIRREDY RAMULU : Sir, through you, I would like ask the Minister that whether he has given a justified answer. Sir, an excess expenditure of Rs.9.00 crores has been incurred and the time taken was five years and seven months. The question is, what action has been taken against the contractor for these things ? So far, no action has been initiated against him. The Minister has to answer for all these things.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఇది డి.శ్రీనివాస్ రెడ్డి అండ్ కంపెనీ అనే ఏజెన్సీకి ఇవ్వడం జరిగింది. ప్రపంచ బ్యాంకు షరతుల మేరకు ఇచ్చిన టెండర్ ప్రాసెస్ కాబట్టి దానిలో రివిజన్ ప్రైస్ ఎస్కలేషన్ వున్న నేపధ్యంలో దీని టోటల్ అమౌంట్ పే చేయడం జరిగింది. ఫైనల్ బిల్ ఇంకా సెటిల్ కాలేదు. కోర్టు వివాదంలో చిక్కుకున్న నేపధ్యంలో కోర్టు వివాదం ముగిసిన తరువా దాని మీద తుది పేమెంట్ చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.27(5528) has been postponed at the request of the Member.

## ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించుట

ప్రశ్న నెం.28(5901 )

సర్వశ్రీ/శ్రీమతి టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్), యనమల రామకృష్ణుడు (తుని), పి.కేశవ్ (ఉరవకొండ), కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి), కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాద్), ఎ.చంద్రశేఖర్ (వికారాబాద్), టి.పద్మారావు (సికింద్రాబాద్), కె.నగేష్ (ఆలేరు), ఇ.రవీందర్‌రెడ్డి (ఎల్లారెడ్డి), సి.లక్ష్మారెడ్డి (నర్సంపేట), జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) – గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను, నిర్వాసితుల భూములను, ట్రస్టు భూములను ప్రయివేట్ వ్యక్తులకు కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చెరువుల క్రిందగల శిఖం భూములను ఆక్రమించుకుంటున్నప్పటికీ, ప్రయివేట్ వ్యక్తులకు ప్రయోజనం కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం వారికి సానుకూలంగా వ్యవహరిస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ. ప్రభుత్వ స్వాధీనంలో లేని ప్రభుత్వ భూముల వివరాలతోపాటు ప్రయివేట్ వ్యక్తులకు ప్రయోజనం కల్పించడానికి భూముల కేటాయింపు, భూముల బదిలీకి సంబంధించిన నిబంధనలకు చేసిన మార్పుల వివరాలు ఏమిటి?

ఈ. ఆ భూములను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ. లేదండీ.

ఆ. లేదండీ.అన్ని శిఖం భూములను, ఇతర జలాశయాలను పరిరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆక్రమణలు జరిగాయని దృష్టికి వచ్చినపుడు వాటిని తొలగించేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను తీసుకోవడమవుతున్నది.

ఇ. లేదండీ. ప్రయివేట్ వ్యక్తులకు ప్రయోజనం కలిగించడానికి నిబంధనలలో ఎట్టి మార్పులు చేయలేదు.

ఈ. అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు భూ దురాక్రమణ చట్టం క్రింద చర్య తీసుకోవడమవుతున్నది. రాష్ట్రంలో 7879 ఎకరాల 36 సెంట్ల భూమి ఆక్రమణకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు 1692 భూ ఆక్రమణ కేసులను దాఖలుచేసింది.

శ్రీ పి.కేశవ్ః సర్, ఈ ప్రశ్నకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను, నిర్వాసితుల భూములను, ట్రస్టు భూములను ప్రయివేట్ వ్యక్తులకు కేటాయిస్తున్న విషయం వాస్తవమా అంటే లేదన్నారు. ఒకవైపు లేదంటూనే మరొకవైపు ప్రభుత్వం కోర్టుకు వెళ్లింది. కోర్టుకు ఎందుకు పోయిందీ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి. అయితే ఈరోజు ప్రధానంగా చాలా అంశాలు ప్రస్తావించడం జరిగింది.

ముఖ్యంగా కాందిశీకులకు సంబంధించిన భూముల కేటాయింపు విషయంలో మాట్లాడుతూ ఇప్పటి ప్రభుత్వం నిన్న, మొన్న చెబుతున్న విషయాలగురించి వార్తాపత్రికలలో తమరు కూడా చూస్తున్నారు. వేల కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టింది. పుప్పాలగూడలో ఉన్న రెండు వందల ఎకరాల భూమిని ప్రస్తుత మార్కెట్ వాల్యూ ప్రకారం తీసుకున్నా నిన్న, మొన్న ప్రభుత్వం ఆక్షన్ వేసింది. దాని ప్రకారం ఎకరా పద్నాలుగు, పదిహేను కోట్లు పలికిందంటే రూ.3 వేల కోట్ల విలువైన భూమిని పాకిస్తాన్ నుంచి ఇక్కడికి శరణార్థుల పేరుతో వచ్చిన వ్యక్తికి కట్టబెట్టామని చెబుతున్నారు. ఆ వ్యక్తి ఎవరు? ఎక్కడ ఉన్నారు? ఇలాంటి వాటికి ప్రభుత్వం వద్ద సరైన సాక్ష్యాధారాలు కూడా లేవు. అయితే ఆ పేరుమీద హైదరాబాదులో పేరుపొందిన రియల్ ఎస్టేట్ కంపెనీలు అన్నీ కూడా కుమ్మక్కై, వారు ఈ ప్రభుత్వం చేత కేటాయించుకున్నారు. సంబంధిత అధికారులతో సక్సెస్‌ఫుల్‌గా ఈ ఆర్డర్స్ తీసుకురావడంలో ఈ గవర్నమెంటు వెనుక ఉండి ఈ కథ నడిపించిందని ఆ రోజు ప్రధానంగా పత్రికల్లో వచ్చిన ఆరోపణలను విశ్వసించడానికి కావలసిన సాక్ష్యాధారాలు,చాలా అనుమానాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఈ భూముల కేటాయింపు విషయంలో చూస్తే, ఒక్కసారి చరిత్రలోకి వెళితే హైదరాబాదులో దాదాపు 900 కేసులు ఇలాంటివి ఉన్నాయని ప్రభుత్వం గతంలో చెప్పిన విషయం మన అసెంబ్లీ రికార్డులలో కూడా వచ్చింది. అయితే ప్రధానంగా ఈరోజు ఈ మలానీ అనే వ్యక్తి పాకిస్తాన్ నుంచి ఇక్కడికి వచ్చిన తరువాత అతను కాందిశీకునిగా మాకు ఇక్కడ భూములు కేటాయించాలని ప్రభుత్వాన్ని అడిగినపుడు 1957లోనే నలభై స్టాండర్డ్ ఎకరాలకు సంబంధించిన విలువైన భూమిని అతనికి కేటాయించారు. తరువాత నాకు ఇంకా హక్కుదారులున్నారని అడిగినపుడు, గత టిడిపి హయాంలోనే ఆనాటి సి.సి.ఎల్.ఏ గారు భూములను కేటాయించడం జరిగింది. ఆ రోజుల్లో అది చాలా విలువైన భూమి అని తెలుసుకొని ముఖ్యమంత్రిగారు ఇదే శాసనసభలోనే స్పష్టంగా చెప్పారు. అప్పటికే దానిపైన స్టే విధించారు. ఈ భూములను ఎట్లా ఐనా ప్రొటెక్ట్ చేసుకోవాలనే ఆలోచనతో ఆరోజు ప్రభుత్వం ముందుకు పోయింది. ఈరోజు ప్రభుత్వంలో ఉన్న మీరు ఆరోజు అక్కడ కూర్చుని మాట్లాడారు. రకరకాల డిమాండ్స్ చేశారు. హౌస్ కమిటీ వేయాలని అన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత వీరు చేసిన విషయాలు పరిశీలిస్తే ఇందులో రెండు, మూడు ఇష్యూస్ కలిపి ఉన్నాయి.....

శ్రీ ధర్మాన ప్రసాదరావు: స్పీకర్ సర్, కొశ్చన్ అవర్‌లో ఒక విషయాన్ని అడిగారు. కానీ డిబేటుకు వెళుతున్నారు. దీనిమీద ప్రభుత్వం ఇప్పటికే హైకోర్టులో వ్యాజ్యం వేసింది. స్టే కూడా తీసుకుంది. దీనిని మీరు డిబేటు కింద అలా చేస్తే మాకేమీ అభ్యంతరం లేదు. సభ్యులు తెలిసీ, తెలియని విషయాలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసినట్లుగా చెబుతున్నారు. మీరు ఇప్పుడు చెబుతున్న అంశాలు మేం చేసినటువంటివి కాదు. మీ ప్రభుత్వం హయాంలో ఆనాటి సెటిల్మెంట్ కమీషనర్‌గా సి సి ఎల్ఏ ఒక ఆర్డర్ ఇస్తే, దాని మీద చీఫ్ సెటిల్‌మెంట్ కమీషనర్‌గా రెవిన్యూ సెక్రటరీ యాక్ట్ చేశారు. ఇప్పుడు ఈ విషయాలన్నీ ఏదో తెలిసినట్లుగా మాట్లాడేస్తుంటే ఎట్లా? మీరు చేసిన పనే ఈ ప్రభుత్వం కూడా చేసింది. సెటిల్మెంట్ కమీషనర్ చేసినదానిపై ఛీఫ్ సెటిల్మెంట్ కమీషనర్‌కు అప్పీల్ చేసిన విషయం కూడా తమరు మరిచిపోయారు. అదే పని ఈ ప్రభుత్వం కూడా చేసింది. ఛీఫ్ సెటిల్మెంట్ కమీషనర్ ఇచ్చినట్లుగా చెబుతున్నారు ...... దీనికి సంబంధించి స్పెసిఫిక్ కొశ్చన్ అడగండి. వివరాలు అందచేస్తాం . డిబేటుకు వెళితే అలా చేయండి. మాట్లాడతాం .

**ఉ.10.00**

శ్రీ పి. కేశవ్ : ఇప్పుడేమన్నాను సార్ నేను? ఎందుకు వాళ్లంత ఉలిక్కిపడుతున్నారు? నేనేమైనా వేరే చెప్పానా? గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆనాడు సిసిఎల్ఏ గా వున్న వ్యక్తి ఆర్డర్స్ ఇస్తే, ఆనాడు

ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారు ఆభూములను కాపాడాలనే ఉద్దేశ్యంతో స్టే విధించారని చెప్పాను. ఇంకా మంత్రిగారు కొత్తగా ఏమి చెబుతున్నారు సార్? మీ సెక్రటరీ ఏమి చేస్తున్నాడో తెలుసుకోలేని పరిస్థితుల్లో మీరున్నారు. ఎందుకండీ అంత ఉలిక్కిపడుతున్నారు? ప్రజల్లో వచ్చిన అనుమానాలను నివృత్తి కోసం ప్రభుత్వం ముందు పెడుతున్నాం, వాటికి వివరాలు ఇస్తే సరిపోతుంది, దానికి ఉలిక్కిపడి మామీద తిరిగి ఎదురుదాడి చేయడమెందుకు? ప్రధానంగా ఇందులో చాలా అనుమానాలు వచ్చాయి. ఇది డిబేట్ చేయదగ్గ అంశమే. మూడు వేల కోట్ల రూపాయలకు సంబంధించి అంశం . ఒక రూపాయి కాదు, రెండు రూపాయలు కాదు సార్. మూడు వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములకు సంబంధించిన అంశంపై మూడు నిముషాలు కూడా మాట్లాడక ముందే మంత్రిగారు అడ్డుకుంటున్నారు. ఇందులో చాలా అనుమానాలు వచ్చాయి. కాందిశీకులకు భూములు కేటాయించే విషయానికి సంబంధించిన కేంద్ర చట్టం 1980 లో రద్దు చేయబడింది. దాని తర్వాత అధికారాలు సంక్రమించాయా లేదా అన్న దాని మీద రాష్ట్ర ప్రభుత్వ న్యాయ సలహాదారు ప్రభుత్వానికి ఒక లెటరు వ్రాస్తూ అధికారాలు సంక్రమించలేదని స్పష్టంగా తెలియజేశారు. అయినా కూడా మలానీకి ఈ భూములు ఏవిధంగా కేటాయించారు? రెవెన్యూ సెక్రటరీగా వున్న రోశయ్యగారు ఈ కేటాయింపులు చేశారు. అతనికి అధికారాలు లేకపోయినా కేటాయింపులు చేశారు. గత ప్రభుత్వంలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చినపుడు, ఆరోజు ఎసిబి ఎంక్వైరీ, విజిలెన్స్ ఎంక్వైరీ వేశారు. ఆ నివేదికలు ప్రభుత్వం దగ్గర వున్నాయి. వాటిని కనీసం పరిశీలించకుండా, పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఈరోజు ఎం దుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది? రెవెన్యూ సెక్రటరీ కాంపెటెంటా కాదా అన్న విషయంపై మీ న్యాయ సలహాదారు అనుమానాలు లేవనెత్తినపుడు మీరెందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి క్లారిఫికేషన్ తీసుకోలేదు? 32 సంవత్సరాలుగా పెండింగులో వున్న విషయంపై హడావుడిగా నిర్ణయం తీసుకుని రెండు నెలల్లోనే ఎందుకు డిస్పోజ్ చేయవలసి వచ్చిందని అడుగుతున్నాను. ముందు ఈ భూముల్లో స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేయాలనుకున్నారు.

(అంతరాయం)

(ఈ దశలో రెవెన్యూ మంత్రి జోక్యం చేసుకుని మాట్లాడడానికి ప్రయత్నం చేశారు. అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ నాయని నర్సింహారెడ్డి తమకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. )

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్‌గారు ఒక్క నిముషం కూర్చోండి. ఇది క్వశ్చన్ అవర్, ఇప్పుడు సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే ఎలౌ చేస్తాను.

శ్రీ పి. కేశవ్ ః సార్, నేను ప్రశ్నల రూపంలోనే అడుగుతున్నాను, ఉపోద్ఘాతమేమీ చెప్పడం లేదు. విషయానికి సంబంధించి కనీసం ఇంట్రొడక్షన్ కూడా ఇవ్వకపోతే ఏమి అర్థమవుతుంది సార్? రెండు వందల ఎకరాలున్న ఈ కాందిశీకుల భూముల్లో స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఎపిఐఐసి మాకు ఈ భూమి సేకరించి పెట్టండని, అదే విధంగా దీని ప్రక్కన వున్న మరో రెండు వందల ఎకరాల ప్రైవేటు వ్యక్తుల భూములు కావాలని కోరుతూ ప్రభుత్వం దగ్గర డబ్బులు డిపాజిట్ చేయడం జరిగింది. ఆ రకంగా సేకరణ చేస్తున్నామని రైతులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. కాని ఎప్పుడైతే రియల్ ఎస్టేట్ పెద్దలు దీంట్లో దిగారో అప్పటి నుంచి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ నోటీసులను విత్‌డ్రా చేయించారు. ఎందుకు ఆ నోటీసులు విత్‌డ్రా చేశారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములు సార్ అవి . ఆ నోటీసులు ఎందుకు విత్‌డ్రా చేయవలసిన అవసరం వచ్చింది? కాంపెటెంట్

అథారిటీ అని ప్రభుత్వం అనుకుంటున్న సెక్రటరీ జవహరి గారు సీనియర్ మోస్ట్ ఆఫీసర్ . రెవెన్యూ సెక్రటరీ జవహరి గారి చేత రెండు సంవత్సరాలుగా ఈ కేసును విచారణ చేయించారు. ఈ మలానీ అనే వ్యక్తి పుట్టుపూర్వోత్తరాలు నాకు ఇంతవరకు తెలియడం లేదు, కేంద్రప్రభుత్వానికి వ్రాసినా అక్కడి నుంచి నాకు ఎటువంటి సమాచారం రాలేదని చెబుతూ, నిర్ణయం తీసుకోకుండా దాన్ని పెండింగులో పెడితే, ఈ ఒక్క సబ్జెక్ట్‌నుంచి ఆయనను తప్పించి , మొన్న రిటైర్ అయిన రోశయ్యగారికి ఈ సబ్జెక్టును కేటాయించారు. కేవలం రెండు, మూడు నెలల్లో రిటైర్ కాబోయే రోశయ్యగారికి ఈ సబ్జెక్టును కేటాయించారు.

MR. SPEAKER : Please, be specific. If you have a lot of information, please put it in the form of question. This is not the way to speak in the Question Hour.

శ్రీ పి . కేశవ్ ః మమ్ములను పదేపదే మీరు ఈవిధంగా డిస్టర్బ్ చేస్తే ఎలా సార్? మేము ప్రశ్నలు మాత్రమే అడుగుతున్నాం, వేరే విషయాలు ప్రస్తావించడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః కేశవ్‌గారూ, ఈ క్వశ్చన్ కు సంబంధించి ముందు బ్రీఫ్ చేస్తామంటే మీకు అవకాశం ఇచ్చాను. ఒకటి కాదు, పది ప్రశ్నలు అడగండి, కాని స్పెసిఫిక్‌గా అడగమని చెబుతున్నాను.

శ్రీ పి. కేశవ్ ః సార్, మూడు వేల కోట్ల రూపాయల విలువైన భూములకు సంబంధించిన వాస్తవాలను ప్రభుత్వం ముందు పెడుతుంటే, రెండు నిముషాలు ఓపిగ్గా వినమని కోరుతున్నాను వాళ్లను. రోశయ్యగారు రెండు నెలల్లో రిటైర్ అవుతున్నారనే విషయం తెలిసి కూడా ప్రభుత్వం ఆయనకు అధికారాన్ని కట్టబెట్టి, ఆయన చేత హడావుడిగా ఈ ఆర్డర్స్ ఇప్పించారు. కాందిశీకులకు నష్టపరిహారం చెల్లించడానికి నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి పలురకాల ప్రత్యామ్నాయాలున్నాయి. అక్కడ 40 ఎకరాలు పోగొట్టుకున్నాడనుకుంటే, అతనికి ఇక్కడ 50 లేదా 100 ఎకరాలు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంటే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చాలా క్లియర్‌గా చట్టంలో ఏమి పొందుపరచిందంటే, నష్టపోయిన వ్యక్తికి నగదు రూపంలో నష్టపరిహారాన్ని చెల్లించవచ్చు, లేదంటే ప్రభుత్వం బాండ్స్ రూపంలో ఇవ్వవచ్చు , ఇంకా లేదంటే ప్రభుత్వ కంపెనీలలో షేర్ల రూపంలో ఇవ్వవచ్చు . ఇంకా అవసరమైతే టోటల్ పూల్‌లో పబ్లిక్ ఆక్షన్ ద్వారా ల్యాండ్ ఇవ్వవచ్చు . ఇంకొక విషయమేమంటే పది వేల రూపాయలకు మించనటువంటి ఆస్తులను కట్టబెట్టాలని చెప్పింది. అయితే ఈరోజు ప్రభుత్వం ఒక్కొక్క ఎకర రూ. 10 కోట్ల విలువ ఉన్న భూములను కట్టబెట్టి, మాకేమి సంబంధం లేదని మమ్ములందరినీ నమ్మమంటే ఎలా నమ్ముతాం సార్?

**ఉ.10.10**

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, రెండు విషయాలు చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను, సమాధానం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం మలానీకి భూమి కేటాయించిందని మీరు భావిస్తున్నారా? 1954లో వచ్చిన కేంద్ర చట్టం ప్రకారం రోశయ్యగారు చీఫ్ సెటిల్‌మెంట్ కమిషనర్ హోదాలో ఇచ్చిన జడ్జిమెంటును రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని మీరు ఆపాదించదలుచుకుంటే, 2003 లో ఆనాడు సెటిల్‌మెంట్ కమిషనర్ హోదాలో సిసిఎల్ఏ ఇచ్చినటువంటి జడ్జిమెంటు ప్రకారం చంద్రబా నాయుడు కేటాయించారా? అని అడుగుతున్నాను, సమాధానం చెప్పండి. మీరు స్టే ఇచ్చామంటున్నారు . ఈ చట్టం క్రింద సంక్రమించిన అధికారాల మేరకు చీఫ్ సెటిల్‌మెంట్

కమిషనర్ స్టే ఇచ్చారా? లేక రెవెన్యూ మంత్రిగాని, లేదా ముఖ్యమంత్రిగాని స్టే ఇచ్చారా ? చెప్పాలని కోరుతున్నాను. 1954 చట్టం ప్రకారం 1980 తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో వున్న అధికారులు సెటిల్‌మెంటు కమిషనర్ హోదాలో నిర్ణయం తీసుకున్నారు. ఆనాడు సిసిఎల్‌ఏ నిర్ణయం తీసుకుని ఇచ్చిన జడ్జిమెంటును చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ హోదాలో రెవెన్యూ సెక్రటరీ స్టే చేశారు. దాని తర్వాత సుమోటోగా రివిజన్ టేకప్ చేసింది కూడా మీ ప్రభుత్వ హయాంలోనే, మీరు ఆ విషయాన్ని మరచిపోతున్నారు. మీరు వెనక్కి వెళ్లి ఒకసారి రికార్డు చూడండి. ఆ తర్వాత బెనిఫిట్ పొందవలసిన ప్రైవేట్ పార్టీస్, ఇండివిడ్యువల్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లు హైకోర్టుకెళ్లి ఒక డైరెక్షన్ తెచ్చుకున్నారు. ఆ డైరెక్షన్ మేరకు, 29 జూలై లోపల ఇది కంప్లీట్ చేయాలని, కాకపోతే కంటెప్ట్ క్రింద తీసుకుంటామని ఇచ్చినటువంటి ఆర్డర్స్‌ను బేస్ చేసుకుని, రోశయ్యగారికి సంక్రమించిన జుడీషియల్ పవర్స్‌ను ఎక్సర్‌సైజ్ చేయడం ద్వారా ఈ జడ్జిమెంటును ఇచ్చారు. అయితే సదరు జడ్జిమెంటును ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం లేదు. ఏదైతే మీరు ఆనాడు కమిషనర్ హోదాలో ఇచ్చిన జడ్జిమెంటు మీద అప్పీల్ చేసి చీఫ్ సెటిల్‌మెంటు ఆఫీసర్ దగ్గర స్టే తీసుకున్నారో అదే పనిని మీరు హర్షించి గొప్ప విషయమని చెబుతున్నారు. మరి ఈనాడు ప్రభుత్వం చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ ఇచ్చిన జడ్జిమెంటు మీద, రాష్ట్ర ప్రభుత్వంలో పని చేసే మరొక అధికారి దగ్గర అప్పిలేట్ అథారిటీ లేదు, హైకోర్టుకు మాత్రమే వుంది కాబట్టి, హైకోర్టుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం స్టే తీసుకుంటే దానికి మీరు మోటివ్స్ అట్రిబ్యూట్ చేస్తారా? మీరు చేసిన కార్యం ఘనకార్యమని చెబుతున్నారు. మీరు ఏమి స్టే తీసుకొచ్చారు ఈ కేసులో ? దీంట్లో మీరు ఏమి చెప్పదలుచుకున్నారు? మీరెలా దీన్ని రాష్ట్రప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆపాదిస్తారు? చెప్పాలని కోరుతున్నాను. అన్ని కోట్లు ఇన్ని కోట్లని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఎలా? ఈ ప్రాపర్టీస్‌కు సంబంధించి చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ హోదాలో రోశయ్యగారు ఇచ్చిన జడ్జిమెంటుతో ప్రభుత్వం సంతృప్తి చెందలేదు, ఆ వాదనలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం లేదు. మీరు చేసిన పనే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేసింది. మీరు చేసినటువంటి తప్పే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేసింది. ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు ఈ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని మీరు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించి సుమోటో ఎంక్వైరీ ఏ ప్రభుత్వ హయాంలో టేకప్ చేశారు? మీ ప్రభుత్వంలో నే కదా . ఈ అప్లికేషన్స్ ఈ ప్రభుత్వంలో వచ్చినటువంటివా? డిస్‌ప్లేస్డ్ పర్సన్స్ కాంపెన్జేషన్ యాక్ట్ క్రింద ఎప్పటి నుంచో వస్తున్న కేసు ఇది. ఈ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వచ్చిన కేసులు కాదు ఇవి. మీరు ఒకవేళ దీన్ని మాకు ఆపాదిస్తే, అంతకంటె ముందు మీరే ఇవ్వడానికి ప్రయత్నం చేశారని చెప్పవలసి వస్తుంది, తప్పకుండా అది మీకు అప్లికబుల్ అవుతుంది. అందుచేత హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తన వాదనలను సమర్థవంతంగా వినిపించి ఈ భూములను రక్షించుకోవడానికి ప్రయత్నం చేస్తాం . ఈ మేటర్ ప్రస్తుతం హైకోర్టులో స్టే చేయబడింది. ఇది కూడా రాష్ట్రప్రభుత్వ ప్రయత్నం వల్లే జరిగిందని మనవి చేస్తున్నాను. ఇది కోర్టులో ఉండగానే మీరు చర్చిస్తున్నారు, ఇది ఒక రకంగా సబ్‌జుడీస్ అవుతుంది. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ అవాస్తవాలను చెప్పడం, మోటివ్స్‌ను అట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తే మాత్రం ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయి కాబట్టి నేను జోక్యం చేసుకుని మాట్లాడవలసి వచ్చింది. దయచేసి ఈ విషయంపై హైకోర్టు తీర్పు వచ్చేంతవరకు ఆగండి, ఆ తర్వాత మీరు ఏవిధమైన చర్చ పెట్టినా మేము సిద్ధంగా వున్నాం . ఎవరి తప్పులేమిటో దాంట్లో తేలిపోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, నేను అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు కూడా మంత్రిగారి నుంచి సమాధానం రాలేదు.
ఉ.10.10

MR. SPEAKER: We will leave it here. Now, no more on this subject.

శ్రీ పి. కేశవ్ ః సార్, ఈ సభలో చాలాసార్లు సబ్‌జుడీష్ మేటర్స్‌ను చర్చించాం . ఏ రకంగా కూడా కోర్టులను ప్రభావితం చేసే విధంగా నేను మాట్లాడను. కేవలం భూములను పరిరక్షించే విధంగానే మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ ః దయచేసి వినండి, మీరు ఫస్ట్ టైము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. అయితే సప్లిమెంటరీ క్వశ్చన్ అడుగుతున్నపుడు మళ్లీ బ్యాక్ గ్రౌండ్‌కు వెళ్లకుండా స్పెసిఫిక్‌గా అడగమని చెబుతున్నాను.

శ్రీ పి. కేశవ్ ః సార్, నేను మంత్రిగారిని స్పెసిఫిక్‌గా కొన్ని ప్రశ్నలు అడిగాను. ఏ ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం రాలేదు. కేవలం ప్రత్యారోపణలు చేసి కూర్చున్నారు. ఆ ప్రత్యారోపణలకు సమాధానం ఇవ్వడానికి మీరు అవకాశం ఇస్తే తప్పకుండా చెబుతాం .

MR. SPEAKER: Please sit down. The Government has stated the legal status of it. Within that purview, you may put your supplementaries. Please, raise only specific questions.

శ్రీ పి. కేశవ్ ః కాందిశీకులకు భూములు కేటాయించే విషయానికి సంబంధించిన కేంద్ర చట్టం రద్దయిన నేపథ్యంలో సదరు అంశంపై అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి దఖలు పరచిన నేపథ్యంలో ..............

(అంతరాయం )

గతంలో సిసిఎల్ఏ ఇచ్చిన ఆర్డర్స్ విషయంపై విజిలెన్స్, ఎసిబి వాళ్లు రిపోర్టులు ఇచ్చారు. ఆ నివేదికలను కార్యదర్శిగాని, ప్రభుత్వం గాని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని అడిగితే మంత్రిగారి నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. 1980లో కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసినపుడు కాంపెటెంట్ అథారిటీ ఎవరనే విషయానికి సంబంధించి న్యాయ సలహాదారు ఆర్డర్స్ ఇచ్చారు, ఇతను కాంపెటెంట్ కాదని చెప్పారు. దాని మీద ఎందుకు మీరు కేంద్ర ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్ అడగలేదని ప్రశ్నించాను, దానికి కూడా సమాధానం రాలేదు. సిసిఎల్ఏ కు ఎటువంటి అధికారం లేదని 1980, మే 24 వ తేదీన కేంద్రం ఒక లేఖ వ్రాసింది. అది వాస్తవమా, కాదా? రాష్ట్రంలో ఉన్నటువంటి కాందిశీకుల ఆస్తులపై కేంద్రానికి సంబంధం లేకుండా మొత్తం అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కట్టబెట్టిన విషయం వాస్తవం కాదా? ఏపిఐఐసి ఎం దుకు నోటీసులు విత్‌డ్రా చేసింది? ఎందుకు ఆ భూములను సేకరించాలనుకుంది? ఏ నేపథ్యంలో నోటీసుల విత్‌డ్రా చేసుకుందో తెలియజేయవలసిన అవసరం వుంది. అతనికి నగదు రూపంలో నష్టపరిహారం చెల్లించే అవకాశం ఉండగా మూడు వేల కోట్ల రూపాయల విలువైన భూములను అతనికి ఎందుకు కట్టబెట్టాలనే ప్రయత్నం చేశారు? ఈరోజు ప్రభుత్వం ఈ భూములను పరిరక్షించాలనుకుంటే , తదుపరి ఎవరికి వాటిని కేటాయించాలనుకుంటున్నారు? ఎందుకంటే అసలు మలానీ ఇంతవరకు బతికి ఉన్నాడో లేదో తెలియదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, దీన్ని డిబేట్ క్రింద టేకప్ చేస్తే చాలా అవకతవకలు బయటకు వస్తాయి . ఏదో ఒక విధంగా దీన్ని ఎలౌ చేయమని కోరుతున్నాను. ఈ కాందిశీకుల భూములకు మీరు

నోటిఫికేషన్ ఇచ్చి సేకరించడానికి ప్రయత్నం చేశారు. ఇది ప్రైవేటు భూమని చిత్రీకరించడానికి ప్రయత్నం చేశారు. కాని ఈ ప్రభుత్వం వాటిని కాందిశీకుల భూమిగా గుర్తించింది. ఈ విషయంపై ప్రాథమికంగా మీకసలు మాట్లాడే హక్కే లేదు. తెలుగుదేశం పార్టీగా, తొమ్మిది సంవత్సరాలు పరిపాలన నడిపిన మీకు మాట్లాడే హక్కే లేదు. ఈ భూములను రక్షించుకోవడానికి చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ హోదాలో, కేంద్ర చట్ట పరిధిలో ఇచ్చిన జడ్జిమెంటు మీద స్టే తీసుకోవడంజరిగింది. మాదగ్గర వున్న పూర్తి సమాచారాన్ని కోర్టుల ముందు పెట్టి ఈ భూములను రక్షించుకోవడానికి ప్రయత్నం చేస్తాం . చీఫ్ సెటిల్‌మెంటు కమిషనర్ హోదాలో ఇచ్చిన దాని గురించి మీరు తప్పుడు మాటలు మాట్లాడారు, మేము తప్పుడు మాటలు మాట్లాడలేదు. ఆ అధికారి ఒక గొప్ప వ్యక్తని, సదరు అధికారి భార్యకు మీ పార్టీ తరపున అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే అదే అధికారి ఈనాడు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నందువల్ల అతను కంపు అయిపోయాడు మీకు. ఇది కరెక్ట్ పద్ధతి కాదు. అధ్యక్షా, ఈ విషయం గురించి చర్చించడానికి ఎలా చేయండి. ఇది సబ్‌జుడీష్ క్రింద వుంది. వివరాలు చెప్పడానికి కొన్ని ఇబ్బందులున్నాయి. మీరు ఏ పద్ధతిలో డిబేట్ ఎలా చేస్తారో చేయండి, అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

MR. SPEAKER: I will decide on the issue. They wanted discussion and the Government expressed its willingness for a discussion. I will examine it.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఏదైతే పుప్పాలగూడ కాందిశీకుల భూమి ఉందో అది 200 ఎకరాలుంది. రూ. 3వేల కోట్ల విలువ చేసే భూమి అది. దీనికి ఒక ప్రాధాన్యత వుంది. ఎందుకంటే ఇదే హౌస్‌లో నేను ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ విషయం డిస్కషన్‌కు వచ్చింది. ఏదైతే ఆరోజు అర్జున్‌రావుగారు సెటిల్‌మెంటు ఆఫీసర్‌గా ఇచ్చారో దానిపై ఇదే హౌస్‌లో చర్చ జరిగింది. నేను మొత్తం ఎగ్జామిన్ చేసిన తర్వాత అప్పిలేట్ అధికారం సెక్రటరీ దాన్ని స్టే చేయడం, ఎసిబి కి రెఫర్ చేయడం, ఈ వ్యవహారమంతా తప్పని ఎసిబి ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఎసిబి మరియు విజిలెన్స్ రిపోర్టులపై నిర్ణయం పెండింగులో ఉండగానే చాలా అనుమానాలకు తావిచ్చేవిధంగా ఈ ప్రభుత్వం ప్రవర్తించింది. రెవెన్యూ సెక్రటరీగా వున్న రోశయ్యకు ఆ సబ్జెక్టు లేదు, ఆ సబ్జెక్టు జవహరి గారి దగ్గర వుంది. ఆ సబ్జెక్టును మూడు నెలల క్రితమే రోశయ్యగారికి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ భూముల్లో ఎపిఐఐసి ఆర్థిక మండలి ఏర్పాటు చేయాలని చెప్పి భూసేకరణకు ప్రభుత్వాన్ని కోరడం, అదే విధంగా ఎవరైతే మధ్యవర్తులున్నారో ............

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు గారూ, మీకు సజెషన్ ఇస్తున్నాను. అటు ప్రభుత్వానికి, ఇటు మీకు ఈ అంశం చాలా ప్రధానమైనది. ఇప్పుడు 9.30 అయింది, క్వశ్చన్ అవర్‌లో వున్నాం . దీని మీద సుదీర్ఘంగా చర్చ చేయాలంటే నేను అనుమతించలేను. If you all agree, I will have a meeting and fix up a date for discussion on this subject.

ఉ.10.20

(అంతరాయం)

MR. SPEAKER: Now, I cannot allow for discussion on this subject. If you all agree, I will convene a meeting and fix up a date for discussion on this subject. దీనిపై చర్చ

కావాలని మీరు అడుగుతున్నారు. వారు అడుగుతున్నారు. కాబట్టి I will allow discussion on this subject. దీనిపైన చర్చకు అలొచేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుఃఅధ్యక్షా, ఈ సెషన్‌లో ఏ సబ్జక్టు చర్చకు రావడం లేదు. రేపు అలొ చేస్తానని చెప్పండి. నేను కూర్చుంటాను. నన్ను చెప్పమన్నారు. నాకు అన్నీ తెలుసు కాబట్టి కొన్ని ఆయన ఛాలెంజ్ చేశారు కాబట్టి వాస్తవాలు మీ ముందు పెడుతున్నాను. రేపు ఈ సబ్జక్టు రాదు. రేపు ఈ సబ్జక్టు వస్తుందంటే కూర్చుంటాను.

MR. SPEAKER: I am not going into the subject. ఈ ఇష్యూను ప్రశ్నోత్తరాల సమయంలో టేకప్ చేస్తారా? లేకుంటే సుదీర్ఘంగా రేపు చర్చ ద్వారా టేకప్ చేస్తారా? ఇంకా వివరంగా చర్చించాలంటే - we can have a discussion on this subject. I will discuss with all of you and fix up the date.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః నాకు అభ్యంతరం ఏమి లేదు. సెటిల్‌మెంట్ కమీషనర్ హోదాలో ఇచ్చిన జడ్జిమెంటు మీకు వర్తించదా? దీని విషయంలో నేను మీకు కట్టుబడి ఉన్నాను. ఈ ప్రభుత్వానికి మోటివ్స్ అట్రిబ్యూట్ చేసినప్పుడు సెటిల్‌మెంట్ కమీషనర్ హోదాలో ఇచ్చిన జడ్జిమెంటు మీకు వర్తించదా? చర్చకు అలొ చేయాలంటే సబ్‌జ్యుడిస్ అవుతుంది. కాదని మీరు భావిస్తే మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వంలో రెస్పాన్సిబుల్ పర్సన్‌గా దీనిని అయినంత వరకు ఉంచాలని ఎలాంటి చర్చకు పెట్టినా సిద్ధంగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ః ఎనీథింగ్ చంద్రబాబు గారూ, మీరు అడగండి.

(అంతరాయం)

డా.వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మిగిలిన ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి ఎప్పుడో ఒకసారి టైమ్ ఫిక్స్ చేయాలి కదా? దీనితోబాటు ఇది కూడా ఫిక్స్ చేయండి. మాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER: Since the Government came forward, this will be taken up for discussion.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఛీఫ్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఈ ఆర్డర్ ఇచ్చారు. దాని మీద చెప్పమని చెప్పారు. రెండు మూడు నెలల్లో రిటైర్ అయ్యే ఆఫీసర్‌కు ఇంత ముఖ్యమైన సబ్జక్టు ఎప్పుడూ ఇవ్వరు. అటువంటిది మీరు మూడు నెలల క్రితమే ఇచ్చారు. ఛాలెంజ్ చేశారు..........

(అంతరాయం)

MR. SPEAKER: All these can be taken up in the discussion. ప్రశ్నోత్తరాలలో దీనిపై చర్చిస్తాము, విడిగా చర్చ కావాలంటే ఎలా? వారు ప్రశ్నలు వేసిన తరువాత చర్చకు తీసుకుందామని ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. మీ అభిప్రాయాలన్నీ చర్చకు వచ్చినప్పుడు మీరు అడగండి. Since both the sides have agreed, it will come up for discussion tomorrow.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఒక పార్టీ పరంగా కొన్ని ఆరోపణలు చేశారు.

MR. SPEAKER: How can I allow part of the discussion now? How can it go on? ఈ రోజు కొంచెం, రేపు కొంచెం అంటే ఎలా? మినిస్టరుగారు అడిగారు, మీరు చెప్పారు. The Chief Minister has intervened and he has agreed for a discussion. దీనిపైన చర్చ జరుపుతామని అన్నారు. ఫర్‌దర్‌గా అంటే ఎలా? I leave it to you.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నా పేరు రిఫర్ చేశారు. పార్టీ మీద కొన్ని ఆరోపణలు చేశారు. రోశయ్యగారి భార్యకు టికెట్ ఇచ్చారని ఆరోపణలు చేశారు. టికెట్ ఇచ్చామనేది వాస్తవము. ఆమె పార్టీకి రాజీనామా చేసింది వాస్తవము. మీరు ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసింది వాస్తవము. మరల అదే పోస్టుకు మీరు తీసుకువచ్చింది వాస్తవము. ఆయన దగ్గర లేని సబ్జక్టును, వేరే వారి వద్ద ఉన్న సబ్జక్టును తీసుకువచ్చి ఆయనకు ఇచ్చారు. ఆర్థిక మండలి కోసం కొంత కాన్స్పిరసీ జరిగింది. (అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు నవ్వవచ్చు. ముఖ్యమంత్రిగారు అన్నిటికీ నవ్వవచ్చు. రు.3 వేల కోట్లు ఆదాయం దుర్వినియోగం చేస్తే మీకు నవ్వు వస్తుందంటే ఏమనాలి. నేను ఈ ఇష్యూ రెయిజ్ చేసినప్పుడు ఈ ముఖ్యమంత్రిగారికి సంబంధం లేకపోతే ఒకటి, రెండు ప్రశ్నలు అడుగుతున్నాను సమాధానం చెప్పమనండి. ఎపిఐఐసి .........

మిస్టర్ స్పీకర్ః రేపు చర్చించుదామని ఆల్‌రెడీ డిసైడ్ అయింది. ఈ ప్రశ్న ల్యాండ్సు ఇష్యూ వచ్చినప్పుడు- we will club it for discussion. Now, I will take up the next question. ......... క్వ.నెం . 5774

(INTERRUPTIONS)

Any how, it will come up for discussion and you can put forward your demands. చర్చలో మాట్లాడేటప్పుడు మీ డిమాండ్సు పెట్టండి.

(INTERRUPTIONS FROM T.D.L.P. BENCHES)

I have left the matter to him and he has agreed for it. Tomorrow, it will come up for discussion. ఈ ఇష్యూ చర్చకు వచ్చినప్పుడు మీ డిమాండ్సు పెట్టండి.

( తెలుగు దేశం సభ్యులు వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

ఈ ప్రశ్న క్వశ్చన్ అవర్‌లో వచ్చిన దానిని చర్చకు మార్చాము. ఎక్కువ మంది సభ్యులు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు మీ డిమాండ్సు పెట్టండి. ఇప్పుడు డిమాండ్సు పెట్టి రేపు చర్చ చేస్తారా? ఏమిటండీ? When I have already agreed for a discussion on the subject, how can you put forward your demands now?

(అంతరాయం)

క్వశ్చన్ అవర్‌లో ఉన్న దానిని డిస్కషన్ క్రింద మార్చడానికి ఒప్పుకున్నారు. దానిని రేపు షార్ట్ డిస్కషన్‌లో టేకప్ చేయండి. ఇప్పుడు డిమాండ్సు పెడతాము, రేపు చర్చ చేస్తామంటే ఎలా? అది సాంప్రదాయం కాదు. I have left the matter to him and he has agreed for taking up the discussion tomorrow. You can take up all these issues tomorrow in the discussion. Now, leave it here.

(అంతరాయం)

You meet me in my chambers; I will find a way out. Now, I will take up the next question.

ఉ.10.30

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

## ప్రాచీన వ్రాత ప్రతుల పరిరక్షణ

ప్రశ్న నెం. 29 (5774)

సర్వశ్రీ/శ్రీమతి నాదెండ్ల మనోహర్ (తెనాలి), వి. సునీతాలక్ష్మా రెడ్డి (నర్సాపూర్), డి. శ్రీధర్ బాబు (మంథని), ఆర్. సూర్యప్రకాశ రావు (రాజమండ్రి), ఎస్. శైలజ నాథ్(శింగనమల),జి. వీరశివారెడ్డి (కమలాపూర్)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని వివిధ గ్రంధాలయాలలో ఎన్నో పురాతన లిఖిత ప్రతులు, తాటి ఆకు లిఖిత ప్రతులు ఉన్నాయి,

ఆ. రాష్ట్రంలోని వివిధ సంస్థలు, వ్యక్తుల నుండి పురాతన, తాటి ఆకు లిఖిత ప్రతులను సేకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా,

ఇ. అట్టి పురాతన, తాటి ఆకు లిఖిత ప్రతులను పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి)**

అ. ఆంధ్ర ప్రభుత్వ పాశ్చాత్య లిఖిత ప్రతుల గ్రంధాలయం, పరిశోధనా సంస్థ, అధీనంలో సుమారు 24,000 మరియు రాజమండ్రిలోని శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంధాలయంలో 450 తాటి ఆకు లిఖిత ప్రతులు, కాగితపు లిఖిత ప్రతులు ఉన్నాయి. వీటికి అధనంగా 2,62,396 లిఖిత ప్రతులు, తాటి ఆకు లిఖిత ప్రతులు వివిధ వ్యక్తులు, సంస్థల వద్ద ఉన్నట్లు రాష్ట్ర వ్యాప్త సర్వే ద్వారా తెలియవచ్చింది.

ఆ. లేదండీ.

ఇ. లిఖిత ప్రతులను పరిరక్షించడానికి క్రింద పేర్కొన్న చర్యలు తీసుకోవడమవుతున్నది.

1. తాటి అకు లిఖిత ప్రతులను క్రమం తప్పకుండా శుభ్ర పరచడం, అయిలింగు చేయడం.
2. క్రమబద్ధ వ్యవధులలో కాగితపు లిఖిత ప్రతులకు పొగపెట్టడం.
3. సి.డిలు, మాగ్నో ఆప్టికల్ డిస్క్స్, (ఎం.ఒ.డిలు) పై లిఖిత ప్రతులను డిజిటీకరణ చేయడం.

(అంతరాయం)

(ప్రశ్న నెం.(5901)కు సంబంధించి మరిన్ని వివరాల కోసం తెలుగుదేశం పార్టీ సభ్యులు వత్తిడి చేయసాగారు. )

మిస్టర్ స్పీకర్: ఈ హౌస్‌లో గాని గతంలో గాని .....

(తిరిగి అంతరాయం)

మీరు దయచేసి వినండి. Please listen to me. Kindly listen to me. ఈ హౌస్‌లో చాలా సాంప్రదాయాలున్నాయి. ప్రశ్నోత్తరాల సమయంలో అప్పుడప్పుడూ కొన్ని ప్రశ్నలు చర్చగా మారాలంటే దానిని షార్ట్ డిస్కషన్ క్రింద మనం కన్వర్ట్ చేసుకోవాలి. ఈ ప్రశ్నకు కూడా షార్ట్ డిస్కషన్‌లో డిబేట్ జరగడానికి Government has come forward. All of you can take part in it. షార్ట్‌డిస్కషన్‌లో టేకప్ చేద్దామని చెప్పారు. చెప్పినతరువాత ఇంకేమిటంటి? మీరు ఎప్పుడు టేకప్ చేస్తారని అడిగారు. It will be taken up. ల్యాండ్స్ ఇష్యూలో టేకప్ చేస్తామని అంగీకరించారు. When the lands' issue comes up, it will also be taken up. దానిపైన ఇంకేమిటండి మీకు?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం )

MR. SPEAKER: I am sorry. It is 10.30 now. The last question is deemed to have been answered.

## చేనేత రంగాన్ని పటిష్ట పరచుట

ప్రశ్న నెం. **30(5990)**

Sri/Smt. Ch. Rajeshwar Rao (Siricilla), K. Balarama Krishna Murthy (Addanki), P.Ranganayakulu(Hindupur), D. Ramesh (Madanapalli), E. Dayakar Rao, G. Jayalakshmamma (Dharmavaram), A. Uma Madhava Reddy (Bhongir) and P. Keshav- Will the Minister for Labour and Employment, Handlooms and Textiles be pleased to state

(a) whether it is a fact that Handloom Weavers starvation deaths and suicides have considerabadly increased during the last two years in the State;
(b) whether it is also a fact that incidents are as high as 35 in Siricilla of Karimnagar District alone, the same is the situation with weavor community of Chirala of Prakasam District,
(c) whether the Government has provided any financial assistance to more than 500 families of those victimes who have committed suicides and subjected to starvation deaths all over the State; and
(d) the steps taken by the Government to strengthen handloom sector in order to prevent suicides, starvation deaths in future in the State?

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT(SRI G. VINOD):**

(a) No Sir.
(b) (c) & (d): The details of the answer are placed on the table of the House. (అనుబంధము - 1)

Mr. SPEAKER: Now Tea break for ten minutes.

(The House then adjourned for Tea at 10.32 AM)

(**The House Reassembled at 11.15 a.m. with Hon'ble Speaker in the Chair)**

MR. SPEAKER : The papers are deemed to have been laid down on the table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the amendment to the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Rules, 1969, issued in G.O.Ms.120, Agriculture and Cooperation (MKTG.II) Department, dated 5th May, 2006, as required under Section 33 (5) of the Andhra Pradesh ((Agricultural Produce and Livestock) Markets Rules, 1966.

## ప్రభుత్వ బిల్లు

## 2006, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR. SPEAKER : Now, I will request the Minister for Cooperation and Transport to move the Bill for the introduction

Sri Kanna Lakshminarayana : Sir, with you permission, I beg to move

" That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006."

Mr. SPEAKER : Motion moved.
Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సంతాప ప్రతిపాదనలు

**1.** ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారి మృతి పట్ల

Mr. SPEAKER : Now I will take up condolences.

This House places on record its deep sense of sorrow at the demise of Sri Nallapareddy Chandrasekhara Reddy, former Member of the Andhra Pradesh

Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Nallapareddy Chandrasekhara Reddy was born in 1926 at Kota Village, Nellore district. He represented as M.L.A. from Venkatagiri Assembly Constituency in Nellore District during 1983-85. He served as Sarpanch of Kota from 1949-1953. He was the President of State Village Employees Association during 1953-59, Vice Chairman, Zilla Parishad from 1959-1962 Chairman, Zilla Parishad, Nellore 1962-1970, Member, State Electricity Board during 1971-72, President of Kota Samithi during 1981-82, President Chamber of Panchayat Raj in 1984 and also served as President of State Housing Board in 1995. He strived for the development of his Constituency. He passed away on 27th March, 2006, He was 80 years.

**2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సి. నారాయణ గారి మృతి పట్ల**

This House places on record its deep sense of sorrow at the demise of Sri C.Narayana, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

C.Narayana, Freedom Fighter was born on 5th February, 1939 at Hyderabad. He represented as M.L.A., from Chennur Assembly Constituency, Adilabad District during 1978-83. He served as Chairman of the LIDCAP. He strived for the welfare of Dalits and development of his Constituency. He passed away on 8th April, 2006. He was 67 years.

**3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సర్దార్ గౌతులచ్చన్న గారి మృతి పట్ల**

This House places on record its deep sense of sorrow at the demise of Sri Sardar Gouthu Lachanna, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Eminent Freedom Fighter Sri Sardar Gouthu Lachanna was born at Sompeta Mandal, Srikakulam District on 16th August, 1909. He participated in Quit India Movement in 1942. He was a Member of Madras Assembly in 1948 and in 1952. He had also represented Sompeta Assembly Constituency, Srikakulam District during 1957-62, 1962-67, 1967-72 and 1978-83 in Andhra Pradesh Legislative Assembly and was elected to the Andhra Pradesh Legislative Council in 1972. He served as Minister for Labour, Social Welfare and Power in the Cabinet of late Sri Bejavada Gopal Reddy. He was also Leader of Opposition in the Assembly for some time. He rendered remarkable service for the upliftment of the downtrodden. He did lot of service for the development of his Constituency. He passed away on 19th April, 2006. He was 98 years.
ఉ.11.30

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుఃస్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకుని వచ్చేందుకు అనునిత్యం ఆయన పనిచేశారు. ఆయన చేస్తున్న యాక్టివిటీస్‌ను చూసిన తరువాత బ్రిటీష్ వాళ్లు ఆయన్ని ఏ విధంగా అయినా జైలులో పెట్టాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆయన ఎక్కడ ఉన్నారో కనుక్కోవడానికి ప్రతి ఇల్లు వెదకడం మొదలుపెట్టారు. అయితే ఆయన్ని ఏ విధంగా ప్రొటెక్టు చేసుకోవాలో ఆ విధంగా ప్రజలు లచ్చన్నగారిని ప్రొటెక్టు చేసుకున్నారు. అదే మాదిరిగా జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా 1932లో ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు 1912 మైళ్లు నడిచారు. ఆయన ఒక్కడే కాకుండా ఆయనతోపాటు 25 వేల మంది ప్రజలు కూడా ఆయన పాదయాత్రలో భాగం పంచుకున్నారంటే, ఆయన ఏ

విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకుని రాగలిగారు అనే దీనికి ఇదొక ఉదాహరణ. అదొక మహా ఘట్టం అని తెలియచేసుకుంటున్నాను. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో లచ్చన్నగారు పాల్గొని కొంత కాలం అజ్ఞాతవాసం గడిపారు. దాంతో లచ్చన్నగారు ఎక్కడ కనిపించినా కాల్చివేయమని బ్రిటీష్ వాళ్లు ఉత్తర్వులిచ్చారు. అందుకే అప్పటి నుండి ఆయన అభిమానులు సర్దార్ గౌతు లచ్చన్న అని పిలవడం మొదలుపెట్టారు. బ్రిటీష్ వాళ్లకు ఎప్పుడూ భయపడకుండా ధీటుగా ఎదురు నిలిచి పోరాడిన వ్యక్తి. అదే మాదిరిగా ఆయన జీవితాన్ని చూస్తే, ఆయన సిద్ధాంతలకు గాని, నిబద్ధతకు గాని మారుపేరు. నీతి నిజాయితీలతో ముందుకు వెళ్లిన వ్యక్తి. ఎక్కడా రాజీ పడలేదు. ఏదైన విషయం చెప్పదలచుకున్నప్పుడు కుండ బద్దలు కొట్టినట్లుగా చెప్పిన వ్యక్తి గౌతు లచ్చన్నగారు. 1951లో రైతుబంధు ఆచార్య ఎన్.జి. రంగాగారు కృషీకార్ అనే పార్టీ పెట్టినపుడు, ఆ పార్టీలో వీరు చేరారు. ఆ పార్టీ తరపున 1952లో సోంపేట నియోజకవర్గం నుండి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయనలో ఒక విలక్షణం ఉంది. ఆనాడు ఎన్.జి. రంగా కాంగ్రెస్ పార్టీలో చేరినపుడు, లచ్చన్నగారు చాలా స్పష్టంగా చెప్పారు -- నేను అపోజిషన్‌లో ఉంటే ప్రజలకు సేవ చేయగల్గుతాను, మీరు నాకు గురువు అయినప్పటికీ, మీ వెంట నేను రాను, నన్ను మన్నించండి -- అని నిర్మోహమాటంగా చెప్పిన వ్యక్తి లచ్చన్నగారు. ఆయన ఇంకొక మాట కూడా అన్నారు. అందరూ అధికార పార్టీలోకి పోతే, ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున ఎవరు పోరాడుతారు, కాబట్టి నన్ను వదలిపెట్టండి అని స్పష్టంగా చెప్పి, ప్రజల తరపున పోరాడిన వ్యక్తి ఆయన. మద్రాసు నుండి వీడిన తరువాత ఆంధ్ర రాష్ట్రంలో ప్రకాశం పంతులుగారి నాయకత్వంలో ఏర్పడిన తొలి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అయిదు మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పెద్ద మనుష్యుల కమిటీలో ఈయన కూడా ఒక సభ్యుడు. అదే విధంగా బెజవాడ గోపాలరెడ్డిగారి మంత్రి వర్గంలో విద్య, కార్మిక సంక్షేమ శాఖ మంత్రులుగా కూడా పనిచేశారు. అయిదుసారు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. నేను అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నికైనప్పుడు వారు కూడా ఈ సభలో ఉన్నారు. ఆ విధంగా వారి ఉపన్యాసాలు విన్నాను.

ఆయన చిన్నప్పటి నుండే మద్యపాన నిషేధ ఉద్యమానికి నాయకత్వం వహించారు. గీత కార్మికుల సంక్షేమం కొరకు నిరంతరం పోరాడిన వ్యక్తి. అదే విధంగా రైతు కూలీల ప్రయోజనాల గురించి ఆయన ఎప్పుడూ మాట్లాడుతుండేవారు. 1967లో కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం భూమి శిస్తు పెంచితే, దానికి వ్యతిరేకంగా ఆయన మంత్రిగా ఉండీ సుప్రీంకోర్టులో కేసు వేసి, దానిని రద్దు చేయించారు. ఆ విధంగా ఆయన ప్రజల కొరకు ముందుకు వెళ్లిన వ్యక్తి. టంగుటూరి ప్రకాశం పంతులు మరియు ఆచార్య ఎన్. జి. రంగాలకు శిష్యుడిగా, follower గా ఉండి నిరంతరం పనిచేశారు. ఆచార్య రంగాగారు లచ్చన్నగారిని ఉద్యమాల దీప్తి అని, రాజాజీగారు లచ్చన్న ఒక వ్యక్తి కాదు, వ్యవస్థ అని అభివర్ణించారు. అయినప్పటికీ, రాజాజీ ప్రభుత్వం రైతులపై పన్ను విధిస్తే, దానిని పూర్తిగా వ్యతిరేకించాడు. ఆ విధంగా అవసరమయితే గురువును కూడా వ్యతిరేకించిన వ్యక్తి లచ్చన్నగారు. బలహీన వర్గాల కోసం, వారిలో చైతన్యం తేవాలనే ఉద్దేశ్యంతో అనునిత్యం లచ్చన్నగారు పోరాడారు. అందుకే ఉత్తర కోస్తా జిల్లాలోని యువకులంతా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన స్ఫూర్తిని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వ్యక్తుల్లో ఈయన అరుదైన వ్యక్తి. అటువంటి వ్యక్తి చనిపోవడం నిజంగా మనందరికీ బాధే. ఆయన చనిపోయిన తరువాత ప్రభుత్వం సంస్మరణ సభ ఏర్పాటు చేసినపుడు, మేము మాట్లాడినా, ఆ రోజున రాజకీయం చేయదలచుకోలేదు. ఆయన తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి కాదు. ఆయన ఎప్పుడూ ఏ రాజకీయ పార్టీలోనూ లేడు. ఇండిపెండెంటుగా ఉన్నారు. అయితే అలాంటి వ్యక్తి చనిపోయినపుడు, ఎవరూ చెప్పక ముందే గవర్నమెంటే ఆయన్ని గుర్తుంచుకునే విధంగా చేయవలసిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీ

అధికారంలో ఉన్నప్పుడు, ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు చెన్నారెడ్డిగారు గాని, విజయభాస్కరరెడ్డిగారు గాని, వెంగళరావుగారు కాని చనిపోయినపుడు వారి జ్ఞాపకార్థం విగ్రహాలను పెట్టాము. హైదరాబాద్‌లో ఒక స్టేడియానికి విజయభాస్కర రెడ్డిగారి పేరు, అదే విధంగా కర్నూలులో ఒక బ్రహ్మాండమైన మెమోరియల్ కట్టాము. ఒక పార్కుకు వెంగళరావుగారి పేరు పెట్టాము. అదే విధంగా ట్యాంక్‌బండ్ కింద చెన్నారెడ్డిగారికి మెమోరియల్ కట్టించాము. అయితే నేను ఇక్కడ క్రిటిసైజ్ చేయడం లేదు కాని, గవర్నమెంట్, సెంటిమెంట్స్ గురించి కూడ ఆలోచించాలి. లచ్చన్నగారు చనిపోగానే మా లీడర్స్, మేము అంతా వంశధార ప్రాజెక్టుకు ఆయన పేరు పెడితే బాగుంటుందని చెప్పిన తరువాత కూడా, ప్రభుత్వం బొడ్డేపల్లి రాజగోపాల్ పేరు పెట్టారు. మనం ఒక్కొక్కసారి ఎవరెవరు ఎటువంటి త్యాగాలు చేశారో కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది..

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నేను రాజకీయం చేయకూడదని ఇన్నాళ్లు నుండి మాట్లాడలేదు. నేను ఇప్పుడు కూడా రాజకీయం చేయదలచుకోలేదు. అరవడంలో మీకు ఉన్న శ్రద్ధ మనుష్యుల్ని గౌరవించడంలో ఉంటే బాగుండేది. మేము ఇన్ని రోజులు ఎందుకు వేయిట్ చేశామంటే, ప్రభుత్వమే గుర్తు పెట్టుకుంటుందని. నేను ఆనాడు జరిగిన మీటింగ్‌లో కూడా ప్రభుత్వానికి చెప్పాను....లచ్చన్న గారి కుమారుడు శివాజీ ఉన్నారు, ఆయన్ని పిలిచి, లచ్చన్నగారిని గుర్తు పెట్టుకునే విషయమై డిస్కస్ చేయండని. కాని ఇప్పుడు ముఖ్యమంత్రిగారి మాటలు వింటుంటే ఎప్పుడో కట్టే బిల్డింగుకు ఆయన పేరు పెడతామని చెపుతున్నారు. ఎంత బాధ వేస్తుందో చెప్పండి. ఎంతో ఉన్నత విలువల కోసం పోరాటం చేసిన వ్యక్తిని గుర్తు పెట్టుకోవలసిన బాధ్యత అందరి మీద ఉంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఎప్పుడో కట్టే బిల్డింగుకు పేరు పెట్టడం కాకుండా, ఆయన స్మృత్యర్థం ప్రత్యేకంగా ఒక మెమోరియల్ బిల్డింగ్ కట్టాలి. రెండవది, హైదరాబాదు, విశాఖపట్టణంలో ఆయన విగ్రహాలు ప్రతిష్టించాలి. మూడవది, సోంపేటలో ఎక్కడయితే ఆయన అంత్యక్రియలు జరిగాయో, అక్కడ కూడా ఒక మెమోరియల్ కట్టాలని కోరుతున్నాను. ఇకపోతే, మీ చేతిలో పని --అసెంబ్లీలో ఆయన చిత్రపటాన్ని పెట్టాలని రిక్వెస్టు చేస్తున్నాను. అదే విధంగా ఆయన పేరు మీద పోస్టల్ స్టాంపు రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రజల సెంటిమెంట్స్‌ను కూడా మీరు ఆలోచించుకోవాలి. మేము ఇప్పటి వరకూ అడగలేదంటే, మీరే ఒక పద్ధతి ప్రకారం పోతారనే ఉద్దేశ్యంతో అడగలేదు. అయితే ఎన్ని రోజులైనా మీరు చేయకపోవడంతో, ఇప్పుడైనా చెప్పకపోతే మీరు చేయరనే ఆవేదనతో డిమాండ్ చేస్తున్నాము.

చివరగా, గౌతు లచ్చన్నగారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ విరమించుకుంటున్నాను.

డా.జి. విజయరామారావు : స్పీకర్ సార్, గౌతు లచ్చన్న గారు స్వాతంత్ర్యనంతరం ఆంధ్ర రాష్ట్రంలో , భారతదేశంలో స్వాతంత్ర్య పోరాట యోధుల్లో ప్రథమంగా కనిపించిన వ్యక్తి ఈ రోజు మనకు కనిపించకుండా పోయారు. దేశ స్వాతంత్ర్యం కొరకు చిత్తశుద్ధితో నిజాయితీతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అనేక మార్లు జైలుకు వెళ్లిన మహానాయకుడు. స్వాతంత్ర్యం ఏర్పడిన తరువాత ఏర్పాటైన అనేక ప్రభుత్వాల్లో ఆయన మంత్రిగా ఉండి, ప్రభుత్వాలు ప్రజల ఆశయాలకు, ప్రజల కోరికలకు అనుకూలంగా పనిచేయాలని డిమాండ్ చేస్తూ, ఆనాటి ప్రభుత్వాలను, పార్టీలను విడిచారు. తన గురువు అయిన ఆచార్య ఎన్.జి. రంగాగారు ఏర్పాటు

చేసిన రాజకీయ పార్టీలో వారు కొంత కాలం సాగి, ఆ తరువాత ఇండిపెండెంట్‌గా కొనసాగి, ఈ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి గౌతు లచ్చన్నగారు.

ఉ 11 . 40

గౌతు లచ్చన్నగారు సమైక్య రాష్ట్రం ఏర్పాటు జరుగుతున్న సందర్భంలో కోస్తా, రాయలసీమ, ఉత్తరాంధ్ర, తెలంగాణా ప్రాంత సామాజిక సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి . సమైక్య రాష్ట్రం ఏర్పాటువుతున్న సందర్భంగా పెద్దమనుషుల ఒప్పందం పైన సంతకం చేసిన వ్యక్తి వారు . పెద్ద మనుషుల ఒప్పందం తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించే విధంగా అనేక అంశాలను ఒప్పందంలో ఉండే విధంగా చేసిన వ్యక్తి . తెలంగాణా ప్రాంత ప్రయోజనాల కోసం పెద్ద మనుషుల ఒప్పందం అనధికారంగా చేసుకున్నదే . అది రాజ్యాంగ బద్ధమైన ఒప్పందం కాదు . దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించాల్సిన అవసరం ఉందని, 1969 మూవ్‌మెంట్ తరువాత , దీనికి చట్టబద్ధత కలిగించాలని ప్రెసెడెన్షియల్ ఆర్డరు రూపంగా పార్లమెంటులో పెద్ద మనుషుల ఒప్పందాన్ని పొందుపరచే స్ఫూర్తితో ఆనాటి ప్రధానమంత్రిని, ఇతర ప్రముఖులను పర్స్యూచేసి ప్రెసిడెన్షియల్ ఆర్డరు, తెలంగాణా ప్రాంత ప్రజల ప్రయోజనాలు కాపాడే విధంగా తీసుకుని రావడంలో చాలా ప్రముఖపాత్ర వహించిన తెలంగాణా ప్రాంత ప్రజలు ఎన్నడూ మర్చిపోలేని వ్యక్తి . పెద్దమనుషుల ఒప్పందంలో పొందుపరిచిన అనేక అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదు . వీటిని ఇంప్లిమెంట్ చేయడంలేదని 15, 20 సంవత్సరాలు సాక్షిగా చూచిన వ్యక్తి . ప్రత్యేకాంధ్ర ఉద్యమం , ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావాలని ఉద్యమాని కొనసాగించిన మహనీయుడు . నిజంగా వారి ఆత్మశాంతి కలగాలంటే, వారి సేవలను భావితరాల వారు గుర్తుపెట్టుకునేందుకు, ప్రభుత్వం పరంగా ఒక స్టేడియంకు వారి పేరున నామకరణం చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తున్నది . చంద్రబాబు నాయుడుగారు ఉత్తరాంధ్రలో నిర్మాణం అయిన ప్రాజెక్టులకు వారి పేరున నామకరణం చేయాలనీ, మన రాష్ట్రంలో వారిని గుర్తుంచుకునే విధంగా స్టాచ్యూలు నిర్మాణం చేయాలనీ ప్రతిపాదించారు . టి . ఆర్ . ఎస్ తరఫున వారి ఆత్మ శాంతి కలగాలంటే , వారి ఆశయాలకు అనుకూలంగా పెద్దమనుషుల ఒప్పందంపైన వారు సంతకం చేసిన వ్యక్తి . ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు పోరాటం చేసిన వ్యక్తి . ఒకవైపు ఈరోజు తెలంగాణా ఉద్యమం కొనసాగిస్తున్న తరుణంలో వారి ఆశయాలను మనం గుర్తు పెట్టుకుని , రాష్ట్ర శాసనసభ్యులం అందరం కట్టుబడి ఉన్నవాళ్లం అయితే తెలంగాణా తీర్మానం కొరకు ముందుకు రావలసిన అవసరం అక్కడ ఉన్న కాంగ్రెస్‌పార్టీకి, ఇటువైపు కూర్చున్న పక్షాలు తీర్మానం చేస్తేనే వారి ఆత్మకు శాంతి కలుగుతుంది . వారి ఆశయసిద్ధికి పాటుపడిన వాళ్లం అవుతాము . వారిని గౌరవించిన వాళ్లం అవుతాము . ఇప్పుడైనా అన్నిపక్షాల వారు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తూ, సర్దార్ గౌతు లచ్చన్నగారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి మా తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున వ్యక్తం చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, సర్దార్ గౌతు లచ్చన్నగారి జీవితం పూర్తిగా అధ్యయనం చేస్తే జీవితాంతం వారు చేసిన అనేక రకాల కార్యక్రమాలు అన్ని కూడా ఈ దేశాన్ని పరాయి వాళ్ల

పరిపాలించవద్దు, ఈ దేశం నుండి వెళ్లిపోతే , ఈ దేశప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, హక్కులు ఉంటుందని ఆలోచించి ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని, బ్రిటిష్ ఉద్యమం కోసం పోరాటంలో పాల్గొన్న మహావ్యక్తి . మహానుభావుడు పుచ్చలపల్లి సుందరయ్యగారితో సమకాలీన రాజకీయాలలో అనేకమార్లు ఈ దేశం కోసం , రాష్ట్రప్రజల కోసం అణగారుతున్న, రాజ్యాంగఫలాలకు దూరం అవుతున్న పేదప్రజల కోసం, పలుమార్లు ఆలోచన చేసి ఉద్యమాలు నడపడం కోసం ప్రయత్నం చేసిన వ్యక్తి . ప్రత్యేకంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగంలో పొందుపరచిన అన్ని రాయితీలు పేదలకు అందాలనీ, 50 శాతం జనాభాపైన ఉన్న అల్లాడుతున్న వెనుకబడిన వర్గాలకు నామమాత్రం బడ్జెట్ కేటాయింపుల వలన ఏ మాత్రం మేలు జరగడంలేదని గొంతెత్తి వాళ్లకు సహాయం కావాలని పోరాటం చేసినవాళ్లు . జ్యోతి బాపులే ఆదర్శాలను జీర్ణించుకుని అణగారిన వర్ణాల కోసం ప్రత్యేకంగా కల్లుగీత కార్మికుల శ్రేయస్సు కోసం వాళ్లకు ఉన్న బాధలు, గాధలు జీర్ణించుకుని స్వయాన చూచిన వ్యక్తిగా పనిచేసిన మహా నాయకుడు . ఈ రోజు ఉన్న పరిస్థితులలో తుదిశ్వాస విడిచేవరకు, తనకు శక్తి ఉండి పనిచేసి ఉద్యమాలు నడిపేంత వరకు పేదలకోసం అణగారిన వర్గాలకోసం, ఎంతోకొంత రాజ్యాంగ స్ఫూర్తితో రావలసిన రాయితీలు రావాలని చెప్పి , పోరాటం చేసి, ఉద్యమాన్ని నడిపించిన ఉద్యమ స్ఫూర్తి దాత అయిన వ్యక్తి గౌతు లచ్చన్న అని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఒక విషయం తమద్వారా ప్రభుత్వానికి తెలియజేయదలచుకుంది, వృత్తిదారులకు సంబంధించి ప్రధానంగా సేవాపరమైన వృత్తులు, క్షవరం చేసేవాడు, బట్టలు ఉతికేవాళ్లు, కుండలు చేసేవాళ్లు, కల్లుగీసే వాళ్లు, ఈ వృత్తిలో మగ్గి ముసలివాళ్లైన వాళ్లు, ఆధారం లేని వాళ్లకు గౌతు లచ్చన్న పేరున వృద్ధాప్య పెన్షను అనే ప్రత్యేకమైన స్కీము ఇవ్వడం వలన లచ్చన్నగారి ఆత్మ, అనేక రకాలుగా వారి పేరు సార్థకం అవుతుందని అని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఇప్పటికైనా స్వతంత్రం కోసం , దేశం కోసం, కొంతమంది అనుభవిస్తున్న రాజ్యాంగఫలాలు విషయంలో అనేక రకాలుగా ఆలోచించిన మహావ్యక్తులలో గౌతు లచ్చన్నగారు ఒకరుగా ఉన్నారు . వారు పేరు గుర్తుంచుకునే విధంగా నేను చెప్పిన వృత్తిదారు పెన్షన్లు విషయంలో, ఇతర ప్రాజెక్టుల విషయంలో నయినా గానీ , ఏ రకంగా నయినా సరే, అణగారిన వర్గాలకు సేవచేసేవారు చాలా తక్కువమంది . అటువంటి ఉద్యమం నడిపిన నాయకుని పేరును స్తుతించుకునే విధంగా ఈ సందర్భంగా తెలియజేస్తూ, వారి ఆత్మకు సిపి ఐ(ఎం ) పార్టీనుండి శాంతిని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను .

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, సర్దార్ గౌతు లచ్చన్నగారి మృతి మన రాష్ట్రానికి తీవ్రమైన లోటు అని సిపి ఐ పార్టీ భావిస్తున్నది . వారు ఒక వ్యక్తిగా కాకుండా, ఒక శక్తిగా, ఒక వ్యవస్థగా మన రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టడానికి వారు తమదైన శైలిలో అనేక ఉద్యమాలు, పోరాటాలకు తలమానికంగా నిలబడిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను . నైతిక విలువలు ఉన్నవ్యక్తి . నిక్కచ్చిగా వ్యవహరించే వ్యక్తి అని ఈ సందర్భంగా సభదృష్టికి తెస్తున్నాను . వారు స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్రలో పోరాటం చేయడమే కాకుండా ఉప్పు సత్యాగ్రహంతో పాటు అనేక సామాజిక న్యాయం జరిగే పోరాటాలలో పాత్రవహించారు . పుచ్చలపల్లి సుందరయ్యగారు, సిహెచ్ రాజేశ్వర రావుగారు సమకాలీన రాజకీయాలలో తాను ఉద్యమాలకు ఊపిరిపోసిన ఒక మహా నాయకుడు . వారు బడుగు, బలహీన వర్గాలకు వారు చేసిన పోరాటాలు, వారు సలిపిన ఉద్యమాలను పత్రికల ద్వారా, చూచి తెలుసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి . ప్రధానంగా రైతు నాయకుడుగా పేరు తెచ్చుకున్నారు . చేతివృత్తుల వారికి అన్యాయం జరిగినపుడు ప్రతి సందర్భంలోనూ తనదైన శైలిలో వారికి న్యాయం చేయడానికి అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన మహనీయుడు .

ఉ.11.50

ప్రధానంగా కల్లు గీత కార్మికులు దోపిడీకి గురవుతున్న సందర్భంలో, వారి రక్షణకు సంబంధించి చట్టాలు రావాలని పోరాటం చేసిన వ్యక్తి ఆయన. అనేక సంవత్సరాలు జెయిలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి ఆయన. వారు అధికార పార్టీలోనూ వున్నారు, ప్రతిపక్షంలోనూ వున్నారు. ఏది ఏమైనా ఆయన ప్రధానంగా ప్రజల పక్షం వహించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అనునిత్యమూ కృషి చేసారు. ఈ రాష్ట్రంలో ఆయన ఆ విధంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అనేక పోరాటాల ద్వారా ఆయన తన పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేసుకున్నారు. ఈనాడు వారు లేని లోటు ఎవరూ తీర్చలేనిది.

వారి పేరుతో ఒక స్టేడియంను ఏర్పాటు చేస్తామని మన ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కూడా వారిని మనం గౌరవించుకున్నట్లవుతుంది. వారు శాసన మండలి సభ్యులుగా చేసారు, మంత్రిగా పని చేసారు, ఎన్నో త్యాగాలు చేసారు. అటువంటి స్వాతంత్ర సమరయోధుడు, సమైక్య ఆంధ్రకు సంబంధించి పెద్ద మనుష్యుల ఒప్పందంలో సంతకాలు చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారు కాబట్టి, ఆయన పేరు చిరస్థాయిగా వుండేందుకు వీలుగా ఆయన ఫొటోను మన శాసన సభలో పెడితే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వారి మృతి పట్ల మా సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری۔ جناب سردار گوتو لچنا صاحب جو آندھرا پردیش قانون ساز اسمبلی کے اور قانون ساز کونسل کے رکن رہ چکے تھے۔ وہ ایوان کے ایک قدیم رکن رہ چکے ہیں۔ وہ مختلف سیاسی اور دیگر شعبوں میں بہت ہی سرگرم تھے ۔ وہ ایک اچھے لیڈر رہ چکے ہیں۔ وہ وزیر بھی رہ چکے ہیں۔ ہماری پارٹی مجلس اتحادالمسلمین کے صدر جناب سلطان صلاح الدین اویسی صاحب کے ساتھ بھی اس ایوان کے رکن رہ چکے ہیں۔ آندھرا پردیش کے عوام کیلئے کئی خدمات انجام دے چکے ہیں۔ جناب سردار گوتو لچنا صاحب کے موت پر میں اور ہماری پارٹی افسوس کرتی ہے اور ان کے افرادِ خاندان کے ساتھ ہمدردی کا اظہار کرتی ہے۔

---

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, సర్దార్ గౌతు లచ్చన్న గారు ఒక ప్రతిపక్ష నాయకునిగా, పోరాటాల స్ఫూర్తితో తన జీవిత కాలమంతా కూడా ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. వారు మొదటి నుంచీ అధికారం కోసం ప్రాకులాడని వ్యక్తి. అధికార పార్టీలో వుండే కంటే ప్రతిపక్షంలోనే వుండి పోరాటాలను ఎంచుకున్న వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారు. అనేకసార్లు అధికార పక్షానికి దగ్గరైనప్పటికీ, అందులో చేరడానికి అవకాశాలు వచ్చినప్పటికీ, ఏ

మాత్రమూ ఆలోచించకుండా ప్రజల పక్షాన వుండి, పోరాట మార్గాన్ని ఎంచుకున్న మహా వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారు.

నేను విద్యార్థిగా వున్నపుడు వారితో కలసి ప్రజా ఉద్యమాలలో పాల్గొనే అవకాశం లభించింది. 1983లో లోక్‌దల్, జనతా పార్టీ, భారతీయ జనతా పార్టీ ఒక ఫ్రంట్‌గా ఏర్పడి ఆనాడు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీతో అలయెన్స్ పెట్టుకోవాలనే విషయం చర్చకు వచ్చినపుడు హైదరాబాదులో వున్న సర్దార్ గౌతు లచ్చన్న గారు ఒక ఉత్తరం వ్రాసి, రాజమండ్రిలో రథయాత్రలో వున్న ఎన్.టి.రామారావు గారికి ఇవ్వమని నాకిచ్చి పంపడం జరిగింది. సర్, 31వ తేదీ లోపల మాతో అలయెన్స్ పెట్టుకునేందుకు గాను మీ అంగీకారాన్ని తెలియజేయాలని కోరుతూ ఆ లేఖను వారికి అందించడం జరిగింది. ఆ రకంగా నేను ఒక సాధారణ కార్యకర్తగా వున్నపుడు కూడా వారితో కలసి పని చేసిన అనుభవం వుంది.

మొదటి నుంచి వ్యక్తిగతమైన క్రమశిక్షణ కలిగిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలను వారు తమ జీవిత కాలమంతా కొనసాగించారు. చివరకు అనారోగ్యానికి గురైనా కూడా, ఎంత కష్టమొచ్చినా, ఇబ్బందులు వచ్చినా, లెక్క చెయ్యకుండా ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తి ఆయన. అనేక రాజకీయ నాయకులకు, సామాజిక కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి ఆయన. ఆయన ఒక వ్యక్తి కాదు, సామూహిక శక్తి. నీలం సంజీవరెడ్డి గారు, బాబుల్‌రెడ్డి గారు, పుచ్చలపల్లి సుందరయ్య గారు, జూపూడి యజ్ఞనారాయణ గారు, తెన్నేటి విశ్వనాథం గారు వంటి పెద్ద నాయకుల మధ్యన వుండి, అందరికీ ఒక పెద్దన్నలాగ వుండి ఉద్యమాలకు నాయకత్వం వహించిన వ్యక్తి. స్వాతంత్ర పోరాటంలో కాని, స్వాతంత్ర్యానంతరం కాని, ఈ రాష్ట్రంలో ప్రతపక్ష పార్టీల నాయకులలో సర్దార్ గౌతు లచ్చన్న గారు ప్రధమ స్థానంలో నిలుస్తారు. నిజంగా ఆయన చూపించిన నైతిక విలువలతో కూడిన రాజకీయాలు ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయంగా నిలవాలని కోరుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా భారతీయ జనతా పార్టీ తరపున ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న గారి మరణం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా వాసులుగా మేమందరమూ సర్దార్ గౌతు లచ్చన్న గారి జిల్లా వాసులం అని చెప్పుకోడానికి గర్వపడుతూ వుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించిన లచ్చన్న గారు దేశంలో నెలకొని వున్న పరిస్థితులకు ప్రభావితులు కాబడి, స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ వాదులతో అనేకమైన ఉద్యమాలను నడిపి, స్వాతంత్ర్యానంతరమూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేసారు.

ఆ తరువాత వారు అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి, ఇంతకు ముందర పెద్దలు అనేక మంది మాట్లాడినట్లుగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడం తన కర్తవ్యంగా, లక్ష్యంగా ఎంచుకుని, రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా బలహీన వర్గాలకు సంబంధించిన ప్రజలను చైతన్య పరుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారు.

అటువంటి మహనీయులైన సర్దార్ గౌతు లచ్చన్న గారిని గౌరవించడంలోనూ, వారిని చిరకాలమూ ఈ రాష్ట్ర ప్రజలు జ్ఞాపకం వుంచుకునే రీతిలో ఎటువంటి నిర్ణయం చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా వుందనడానికి ఒక మాట చెప్పినపుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు కూడా ఒక మాట చెప్పారు. దానిని ఇక్కడ క్లారిఫై చేయవలసిన అవసరం వుంది.

వంశధార ప్రాజక్ట్ గురించి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ గారితో, ఆనాడు పార్లమెంట్ సభ్యులుగా వున్న శ్రీ రాజగోపాలరావు గారు అనేక సందర్భాలలో రిప్రజంట్ చేయడం జరిగింది, ఆ తరువాత అది ఫలించడం జరిగింది. గతంలో అనేక సందర్భాలలో కాంగ్రెస్ వాదులందరూ శ్రీ రాజగోపాలరావు గారి పేరు పెట్టమని నాటి ముఖ్యమంత్రులను కోరడం జరిగింది, మా ప్రభుత్వం వచ్చే వరకూ కోరడం జరుగుతోంది. ఈ సభ ద్వారా ప్రజలకు చెప్పాలి కాబట్టి చెబుతున్నాను, సర్దార్ గౌతు లచ్చన్న గారి మరణానికి ముందుగానే శ్రీకాకుళంలో ఒక పెద్ద సభ జరిగింది. ఆ సమావేశంలో రాజగోపాలరావు గారి పేరు పెట్టమని ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది. నాకు బాగా గుర్తు, సర్దార్ గౌతు లచ్చన్న గారి మరణం అప్పటికి సంభవించ లేదు.

మా కోరికను మేము వెల్లడి చేయగా, దానిని గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించడం జరిగింది. సర్దార్ గౌతు లచ్చన్న గారు కేవలం ఒక్క శ్రీకాకుళం జిల్లాకు మాత్రమే పరిమితమైన నాయకులు కాదు. జాతీయ స్థాయిలో పేరు పొందిన వ్యక్తి.. మన రాష్ట్రంలో నీతి నిజాయతీలకు, నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు మారు పేరైన సర్దార్ గౌతు లచ్చన్న గారిని గౌరవించడానికి చేపట్టవలసిన ఏ కార్యక్రమాన్నైనా చేపట్టడంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని సభకు కాని, గౌరవ సభ్యులకు కాని తెలియజేయడం జరిగింది.
మ.12.00

ఏదైనా నిర్మాణం ఉన్నప్పుడు ఆయన పేరు పెడతామన్నారు. అయిపోయిన నిర్మాణానికి పేరు పెట్టడం కాదు. కట్టబోయే నిర్మాణానికి వారి పేరు పెట్టడం సమంజసం. వారి విగ్రహం సంవత్సరం లోపల పెట్టాలనే అభిప్రాయం కూడా ఉందని తెలుపుతున్నాను. అందుకుగాను కొందరు సభ్యులతో ఒక ఆలోచన చేసి తగిన విధంగా ముఖ్యమంత్రిగారికి సూచిద్దాము. సదరు విగ్రహం హైదరాబాదులోనా, విశాఖపట్టణంలోనా, శ్రీకాకుళంలో పెడదామా అనేది చూసి సముచిత రీతిలో గౌరవించాలని భావిస్తున్నాము. అటువంటి వాటిలో అందరికన్నా ప్రభుత్వం ముందుగా ఉంటుంది. వారి కుటుంబ సభ్యులకు నా తీవ్రమైన ప్రగాఢ సంతాపాని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. కళా వెంకట్రావు(ఉణుకూరు) : గౌ.న గౌతు లచ్చన్నగారి గురించి ఈనాడు మనం మాట్లాడుతున్నామంటే, మేమంతా హైస్కూల్లో ఉన్నప్పుడు వారి స్పీచస్ వినేవారము. వారు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. మిగతా సభ్యులందరూ చెప్పారు. అటువంటి వ్యక్తి చనిపోయిన తరువాత డిస్ప్యూట్‌కి పోరాదు. నేను రాజకీయాల్లోకి వచ్చి 23 సంవత్సరాలు అవుతోంది. మా జిల్లా అడిషన్స్‌లో , మా జిల్లాలో ఎప్పుడు కూడా మరొక వ్యక్తి పేరు మేము వినలేదు. చూడలేదు. లచ్చన్నగారు చనిపోయిన రోజు సాయంత్రం అక్కడ మేమంతా ఉన్నప్పుడు లచ్చన్నగారి పేరు మీద ఏది పెడితే బాగుంటుందని ఆలోచించాము. వంశధార ప్రాజెక్ట్‌కి సంబంధించి, అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు అనేక సందర్భాలలో అసెంబ్లీలో దానికి సంబంధించి పోట్లాడి దానికి ఫండ్స్ రిలీజు చేసిన వ్యక్తి వారు కాబట్టి ఆయన పేరు పెడితే

బాగుంటుందని చర్చకు రావడం జరిగింది. ఆ తరువాత మూడవ రోజు పేపర్లో చూశాము. రాజగోపాల్‌రావుగారి పేరు పెడుతున్నామని ఉంది. నెహ్రూగారికి ఒక రిప్రజంటేషన్ ఇచ్చామని వచ్చింది. అలా మూడు రోజుల తరువాత రావడం జిల్లాలో ఉన్న అనేక మందికి బాధ కలిగింది దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేసిన తరువాత బాధ పడ్డాము. దానిని సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. అలా అని ఫలానా వ్యక్తి అక్కరలేదు, కావాలని అక్కడ జిల్లాలో చర్చ రాలేదు. అది జరిగిన తరువాత ఈ విధంగా చేశారని ఈ సభ ద్వారా అందరికి తెలియచేయవలసిన ఆవశ్యకత ఉంది. గౌతు లచ్చన్నగారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి పేరున తోటపల్లి బ్యారేజ్‌ని ' లచ్చన్న బ్యారేజ్ 'గా మార్చాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను.

MR. SPEAKER: There is another condolence motion pertaining to Bharath Ratna Ustad Bismillah Khan.

Dr.Y.S. RAJASEKHARA REDDY: This House ...

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్ ) : తోటపల్లి బ్యారేజ్‌కి వారి పేరు పెడతామని చెప్పమనండి.

MR. SPEAKER: The Revenue Minister has assured that Committee would be constituted

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: తోటపల్లి బ్యారేజ్‌కి ' లచ్చన్న 'గారి పేరు పెట్టమని ఆ రోజు రిక్వెస్ట్ చేసి ఉంటే తప్పకుండా చేసేవారము. ఇప్పుడూ అభ్యంతరం లేదు. ఆ బ్యారేజ్‌కి గౌతు లచ్చన్నగారి పేట్టడానికి ప్రభుత్వం ఒప్పుకుంది.

"Sir, I beg to move that this House places on record its deep sense of sorrow at the demise of Shenoy Wizard Bharath Ratna Ustad Bismillalh Khan and conveys its deep sense of sympathy and condolences to the members of the bereaved family."

MR. SPEAKER: Motion moved.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: భారత రత్న ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ వారణాసిలో ఈ రోజు పరమపదించారు. దీనిపట్ల మా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ఆయన చాలా నిగర్వి. మానవతావాది. ఆయన మ్యూజిక్ ద్వారా మెలోడియస్ ట్యూన్స్ ద్వారా మొత్తం ప్రపంచాన్ని ఆకట్టుకున్నారు. షహనాయి ద్వారా ప్రపంచ సంగీత విద్వాంసులుగా పేర్కొనబడ్డారు. He was a legendary personality and towering personality.దాదాపు 90 సంవత్సరాలున్నప్పుడు వారు అంటే ఈ మధ్య కాలంలోనే నాలుగు మాసాల క్రితం హైదరాబాదుకు వచ్చినప్పుడు I had the good fortune to attend along with him a function. వారిని చూసిన వెంటనే గౌరవ భావం స్వతహాగానే కలుగుతుంది. Service to people is to service to God. అనే విషయాన్ని వారు చాలా గట్టిగా నమ్మేవారు. అటువంటి గొప్ప కళాకారుడిని భారతదేశం ఈ రోజు పోగొట్టుకుంది. దేశానికి ఒక తీరని నష్టం. వారి మృతిపట్ల సభ, ప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ వారి ఆత్మ శాంతికి భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, మన భారతదేశ సంస్కృతీ, సాంప్రదాయాల్లో భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న బిస్మిల్లాఖాన్‌గారు లౌకికవాద ప్రతీకగా నిలిచారు. ఆయన సరస్వతీ దేవిని ఆరాధించేవారు. ఆయన బీహార్‌లో ఒక కుగ్రామంలో మార్చ్ 21, 1916లో జన్మించారు. చనిపోయేనాటికి వారి వయస్సు 91 సంవత్సరాలు. ఈ షహనాయిని మనం ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుంటే ఈనాడు వారు మన భారతదేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం మీద మంచి పేరు తెచ్చుకున్నారు. మన దేశ ముద్దుబిడ్డ అయినందుకు మనందరం గర్వపడాలి. వారు ఒక నిర్ణయం తీసుకొని తుదిశ్వాస వదిలేవరకు వారణాసిలో ఉండాలని అనుకున్నారు. వారు జీవితం మొత్తం వారణాసిలో గడిపారు. 2001లో భారత రత్న బిరుదును అందుకున్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మవిభూషణ్ లాంటి ప్రిస్టేజియస్ అవార్డ్స్ వారికి ఇవ్వడం జరిగింది. బనారస్‌లో, శాంతి నికేతన్‌లో గౌరవ డాక్టరేట్ వారికి ఇవ్వడం జరిగింది. ప్రపంచం మొత్తం ఆయన తన వాయిద్యాన్ని వినిపించి ప్రశంసలందుకున్నారు. వారిని నేను చూశాను. వారు నిగర్వి. గొప్ప మానవతావాది. రిక్షా పైనే వెళ్లడానికి ఎక్కువగా మక్కువ చూపేవారు. దానినిబట్టి చూస్తే ఎంత సింపుల్‌గా ఉన్నారనేది మనం అర్ధంచేసుకోవాలని తెలియచేస్తున్నాను.

మ. 12.10

ఆయన హైదరాబాద్‌లో ఒక కార్యక్రమానికి హాజరవడానికి వచ్చినప్పుడు నేను ఆయనతో కొంత సమయం గడిపాను. ఆయన చాలా అతి సాదా సీదాగా, దేశభక్తితో ముందుకు వెళ్లే వ్యక్తి. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యం కొంత దెబ్బతిన్నది. వారణాసిలోని హెరిటేజ్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన మరణం చాలా బాధకరమైన విషయమని తెలియజేస్తున్నాను. ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోవడం జరిగింది. ఆయన మరణం అటు సంగీత ప్రపంచంతోబాటు యావత్ ప్రపంచానికి తీరని లోటు అని తెలియజేస్తున్నాను. ప్రపంచం యావత్తూ భౌతికంగా ఆయన్ని కోల్పోయినప్పటికి, ఆయన 'షహనాయి నాదం' ప్రజల్లో కలకాలం ఉంటుంది. దేశ భక్తి కోసం అనునిత్యం పాటుపడిన వ్యకి ఆయన. ఆయన లేనిలోటు తీర్చలేనటువంటిది. నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమంటే, ఆయన జ్ఞాపకార్థం, మనకు ఉన్న ఎన్నో మ్యూజిక్ కాలేజీల్లో ఒక దానికి ఆయన పేరు పెట్టడం, ఒక మెమోరియల్ పెట్టగల్గితే ఆయన స్ఫూర్తి, దేశభక్తిని మనం ప్రమోట్ చేసినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను. ఈ విషయమై కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, శోకార్తులైన ఆయన కుటుంబానికి నా ప్రఘాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

MR SPEAKER : While putting forward this unanimous resolution, I would request the Members to observe a two minute silence as a mark of respect for the departed souls.

(The entire House then stood up and observed a two minute silence as mark of respect for the departed souls)

(Bell)
The Members then resumed their seats

# లఘుచర్చ

## రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలు-సహాయ పునరావాస చర్యల గురించి (కొనసాగింపు)

(అంతరాయం)

శ్రీ జలగం వెంకట్రావు (సత్తుపల్లి) :- అధ్యక్ష, వరదలో మా ఖమ్మం జిల్లా చాలా నష్టపోయింది. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- ఇంకా చాలా మంది మాట్లాడతామని అంటున్నారు. కానీ ...let the Minister first explain the things.

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, ఇటీవల రాష్ట్రంలో తుఫాను, భారీ వర్షాలు సంభవించిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున జవాబు చెప్పే ముందు, ఈ వర్షాల బారిన పడి 131 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వారి మృతికి నా తరపున, ప్రభుత్వం తరపున సంతాపం తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా లక్షలాది కుటుంబాలు అనేక ప్రాంతాల్లో ఆస్థిని కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు నా తరపున సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఆస్థులు కోల్పోయిన వారు, నిరంతరం సాగుతున్న వారి జీవనం అస్థవ్యస్థం కావడం వల్ల, దానిని యధాస్థితికి తీసుకురావడానికి అన్ని విధాలా ప్రభుత్వం సహాయం అందించి సహకరిస్తోంది. వీరిని ఆదుకొంటుందని మనవి చేస్తున్నాను. ఈ చర్చలో సభ్యులు శ్రీ చంద్రబాబునాయుడు గారు, వసంతకుమార్ గారు, గోవిందనాయక్‌గారు, వీరభద్రం గారు, వెంకటరెడ్డి గారు, కె. రాములు గారు, టి.రాజారావు గారు, విశ్వరూప్‌గారు, అచ్చన్నాయుడు గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, జగ్గిరెడ్డి గారు వివిధ పార్టీలకు సంబంధించిన వారు రాష్ట్రంలో ఏర్పడ్డ పరిస్థితులపై చర్చించారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వీరు అనేక సూచనలు, వారు గుర్తించిన అనేక విషయాలు చెప్పారు. వాటన్నింటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొంటుంది. వారు అనేక సూచనలు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ లో ఒక భిన్నమైన పరిస్థతి నెలకొని ఉంది. రాష్ట్రంలో మంచి నదులు ఉన్నాయి. కానీ ఈ నదులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బంగాళాఖాతంలో కలవడం వల్ల, ఇది చివర ప్రాంతం కావడం, రాష్ట్రంలో పడిన వర్షాల వల్ల కలిగే నష్టమే కాకుండా, ఎగువ ప్రాంతాలలో పడిన వర్షం నీరు వల్ల కూడా అనేక మంది ప్రజలు ఆస్థులు పడి నష్టపోవడం జరుగుతోంది. మన రాష్ట్రానికి పెద్ద సముద్ర తీరం ఉంది. ఇది దేశంలో రెండవ పెద్ద సముద్ర తీరంగా ఉంది. గడచిన 50 సంవత్సరాల్లో 42 పర్యాయాలు తుఫానులకు రాష్ట్రం గురికావడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున తుఫానులకు గురయ్యే ప్రాంతం మరెక్కడా లేదు. ఆంధ్ర ప్రదేశ్ తరచూ తుఫానులకు గురికావడం దురదృష్టకరం. గంటకు 62 కి.మీ. వేగం దాటితే అది తఫాను అవుతుంది. 120 నుండి 216 కి.మీ వేగంతో ఉంటే సివియర్ సైక్లోన్ అని, గంటకు 217 కి.మీ. వేగం దాటి తే దానిని సూపర్ సైక్లోన్‌గా భావించడం జరుగుతోంది. గడచిన 50 సంవత్సరాల్లో వచ్చిన తుఫానుల వల్ల ప్రజలు అనేక

ఇబ్బందులు పడ్డారు. అపారమైన ఆస్థి నష్టం జరిగింది. 25 పర్యాయాలు తీవ్రమైన తుఫానులు మన రాష్ట్రంలో సంభవించాయని తెలియజేస్తున్నాను.

సహజంగా వచ్చిన విపత్తులు వాటి వల్ల కలిగిన నష్టం నుండి ప్రజలను ఆదుకోడానికి, వరద పరిస్థితుల నుండి సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలు వల్ల పూర్తిగా ప్రజలకు కాంపెన్సేట్ అవుతుంది అని నేను భావించడం లేదు. అనేక సందర్భాల్లో దేశంలో, ఇతర రాష్ట్రాల్లో, ప్రపంచంలో వచ్చిన సందర్భాలు చూశాము. పైన వేసిన అంచనాలు కొంత వరకు ఉంటాయి. జరిగిన నష్టాలు దాని ప్రభావము లెక్కించలేనన్ని రెట్లు ఉంటాయని చెపుతున్నాను. వివిధ ప్రాంతాలలో ఉన్న అబ్జర్వేషన్ ఇదని తెలియజేస్తున్నాను. లాతూరులో ఏర్పడ్డ భూకంపం వల్ల ఇప్పటి అక్కడ ఉన్న కుటుంబాల్లో చిరునవ్వు కనిపించడం లేదు. తుఫాను వల్ల నష్టపోయిన వారికి ఒక ఇల్లు కట్టి ఇస్తాము, నష్టపరిహారం ఇస్తాము, కానీ ఆ కుటుంబ సభ్యులు కోల్పోవడం, ఆ విషాదం ఆ కుటుంబం పైన ఆ కుటుంబానికి సంబంధించిన బందుమిత్రుల హృదయాల్లో చిరకాలం ఉంటుంది. ఇటువంటి నష్టాన్ని పూర్తిగా సమకూర్చడానికి ఏ ప్రభుత్వానికి సాధ్యపడలేదని చెప్పే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేయాల్సిన కార్యక్రమాలు కొన్ని పెట్టుకొంది. రెండవ తేదీన ఒక రకమైన ఇండికేషన్ వచ్చినప్పుడు రాష్ట్రప్రభుంత్వం అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి మొట్ట మొదట ప్రయత్నం చేసింది. ముఖ్యమంత్రి గారు మద్రాస్ నుండి 3వ తేదీన చైతన్యపరిచే కార్యక్రమంలో జిల్లా కలక్టర్స్‌ని ఆదేశించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో సి.ఎస్. ఆధ్వర్యంలో ఒక కమిటిని ఏర్పాటు చేసి, వీటికి సంబంధించిన బాధ్యతలను ఎవరివి వారికి అప్పగించడం జరిగింది. ప్రజలను చైతన్యవంతులను చేయడం, రెస్క్యూ ఆపరేషన్స్, రిలీఫ్ ఆపరేషన్స్ చేయడం, వీటి తరువాత రెస్టోరేషన్, దాని తరువాత పర్మనెంట్ నేచర్‌పని చేసే నిమిత్తం నిధుల అవకాశాన్ని బట్టి ప్రభుత్వం చేస్తుంది. ఇది ఈ ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వం ఉన్నా ఆ ప్రాధాన్యతలను పెట్టుకొని చేయాల్సిన అవసరం ఉంటుంది. ఈనాడు ఆ కార్యక్రమాలను చేయడానికి ఈ ప్రభుత్వం సమాయత్తం అయింది. అన్ని స్థాయిల్లోను ఎప్పటికప్పుడు ఏర్పడినటువంటి పరిస్థితులకు తగ్గట్లుగా చేసుకొంటూ వచ్చాము. రెండవ తేదీన వరద హెచ్చరికలు వచ్చాయి. మూడవ తేదీన తుఫాను హెచ్చరికలు వచ్చాయి. వీటికి సంబంధించి అన్ని జిల్లాల్లో వెంటనే కంట్రోల్ రూమ్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. చీఫ్ సెక్రెటరీ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకోడానికి ఒక మానిటరింగ్ కమిటిని ఏర్పాటు చేశాము. జిల్లా మండల స్థాయి వరకు అధికారులను నియమించే కార్యక్రమం చేశాము. క్రైసెస్ మేనేజ్‌మెంట్ కోసం ప్రధాన కార్యదర్శి గారి అధ్యక్షతన క్రైసెస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ని ఏర్పాటు చేసుకొన్నాము. మూడవ తేదీన ముఖ్యమంత్రి గారు చెన్నై నుండి ఆదేశాలు ఇచ్చారు. నేను కూడా కలక్టర్స్‌తో మాట్లాడాను. ప్రజలను చైతన్యపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన చర్యల్లో, ఎక్కడా లోపాలు జరగలేదని ఈ సందర్భంగా సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ. 12.20

ఈనాడు కమ్యూనికేషన్ వ్యవస్థ వచ్చింది. కాబట్టి మనందరికీ వెంటనే సమాచారం ఇచ్చే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్ మీడియా ఉంది. ఎలక్ట్రానిక్ మీడియా ఉండటం మూలంగా ప్రజలకు సమాచారాన్ని వెంటనే అది అందజేయగలుగుతోంది. గతంలో కంటే సత్వరంగా కొంతమేరకు అయినా ప్రభుత్వ పరంగా, ప్రైయివేటు పరంగా ఈ ఫెసిలిటీ మనకు అందుబాటులోకి వచ్చింది. ఎప్పటికప్పుడు టెలిఫోన్ ద్వారాను , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారానూ ప్రజలకు సమాచారం అందించగలిగే సదుపాయం నేడు మనకు వచ్చింది. ఈ సందర్భంలో నేను ట్రైయినులో ఉండి కూడా ప్రజలందరికీ సమాచారం ఇవ్వడం

జరిగింది. అక్కడి వారిని ఈ విషయాలపై ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాలకు మెసేజ్ ఇచ్చే కార్యక్రమం చేయగలిగామని మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా నేను చెప్పవచ్చేదేమంటే ప్రజలను వెంటనే చైతన్యవంతం చేయగలిగామని. ప్రతిక్ష సభ్యులు చెబుతున్న విధంగా ప్రజలను చైతన్య పరచడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందనేమాట నిజం కాదని, వారి ఆరోపణలో నిజం లేదని నేను ఈ సందర్భంగా మరొకసారి మనవి చేస్తున్నాను.

ఒకసారి మనం ఆలోచన చేస్తే , ఈ సందర్భంలో మృతుల సంఖ్యను తీసుకుంటే గడచిన కాలంలో వచ్చినటువంటి తుఫానుల సందర్భంలో మృతుల లెక్క ఈ విధంగా ఉంది. 1995 వ సంవత్సరంలో వచ్చిన తుఫాను, వరదల సందర్భంలో 229 మంది చనిపోయారు. 1996 వ సంవత్సరంలో 1,745 మంది మృతి చెందారు. 1998 వ సంవత్సరంలో 276 మంది చనిపోయారు. 2000 సంవత్సరంలో 207 మంది , 2003 సంవత్సరంలో 163 మంది చనిపోయారు. నేడు వచ్చిన ఇంత పెద్ద ఎత్తు వరదలలో కేవలం 131 మంది మాత్రమే మృతి చెందడం జరిగింది. ఆ విధంగా మేము , మా యంత్రాంగం ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించి మృతుల సంఖ్య ను తగ్గించడం జరిగిందని, ఆ సంఖ్యను పరిమితం చేయగలిగామని ఈ సందర్భంగా తమకు తెలియజేస్తున్నాను.

ఇది ఎలా జరిగిందో తమరు ఒకసారి ఆలోచన చేయాలి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోతే, హెచ్చరికలు చేయకపోతే , ప్రజలను అప్రమత్తం చేయకపోతే, ప్రజలలో ప్రాణ నష్టం కలుగకుండా ఉండేదా? మా యంత్రాంగం పనిచేయకపోతే ఈ విధంగా జరిగేదా అని ఈ సందర్భంగా నేను వారిని ప్రశ్నిస్తున్నాను . దీనిని సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అందుచేత నేను తెలియజేసేది మా ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను హెచ్చరించడంలో, ఇతర ప్రాంతాలకు తరలించడంలో, వివిధ శాఖల అధికారులూ సవ్యంగా పని చేయడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను. దానివలన వీలైనంత మేరకు ప్రాణ నష్టాన్ని తగ్గించామని , భూ నష్టాన్ని తగ్గించామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అన్ని నష్టాలను నిరోధించ గలిగామని కూడా మనవి చేస్తున్నాను.

కొందరు సభ్యులు మాట్లాడినప్పుడు, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు కూడా తెలిపారు. వారు అక్కడకు మంత్రులు వెళ్లలేదు. ముఖ్యమంత్రి గారు స్పందించలేదు. వివిధ ప్రాంతాల మంత్రులు ఉండి కూడా ఎవరూ ఏమీ పట్టించుకోలేదు అన్నారు. అది వాస్తవం కాదు. 4 వ తేదీన మంత్రులు సంబంధిత జిల్లాలకు చేరుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది. నేను కూడా శ్రీకాకుళం జిల్లాకు చేరుకోవడం జరిగింది. నిజానికి నాకు కూడా రెవిన్యూ మినిష్టరుగా , డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మంత్రి గా నేను హెడ్ క్వార్టర్‌లోనే ఉండి మానిటర్ చేయవలసిన అవసరం ఉంది. అయినప్పటికీ ముఖ్యమంత్రి గారు శ్రీకాకుళం జిల్లా కార్నర్ జిల్లా అక్కడకు వెళ్లవలసిన అవసరం ఉందని, అర్బన్ ప్రాంతాలు దెబ్బతిన్నాయన్న ఉద్దేశ్యంతో అక్కడకు వెళ్లవలసిందిగా చెప్పడంతో నేను అక్కడకు వెళ్లడం జరిగింది. విజయ రామారావు గారు విజయనగరం జిల్లాకు, సత్యనారాయణ గారు వెస్టు గోదావరి జిల్లాకు వెళ్లడం జరిగింది. ఈ విధంగా ముఖ్య మంత్రి గారి ఆదేశాల మేరకు నేను అక్కడకు వెళ్లడం జరిగింది. బాధ్యతలు నిర్వర్తించడంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా స్టేట్ హెడ్ క్వార్టర్ నుంచి నేను మానిటర్

చేస్తాను నీవు శ్రీకాకుళం వెళ్లమంటే , నీవు అక్కడ కార్యక్రమాలు నిర్వహించ వలసిందిగా ఆదేశాలు ఇస్తే నేను అక్కడకు వెళ్లడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను.

నేను ట్రెయిన్‌లో ఉన్నా అన్ని ప్రాంతాలకూ టెలిఫోన్ ద్వారానూ, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మాట్లాడటం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుచేత మేము అన్ని విధాలుగా నష్టాలు ఎక్కువ జరుగకుండా నివారించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం 4 జిల్లాలలోనూ పర్యటించారని మీరు అన్నారు. హైదరాబాదు నుంచి హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి గారు తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం 3 జిల్లాలలో సమీక్షా సమావేశాలు నిర్వహించి , సాయంత్రానికి విజయనగరం వచ్చి అక్కడ స్టే చేసి, మళ్లీ హైదరాబాదు వచ్చారు. తర్వాత అమలాపురం వెళ్లి వచ్చారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చంద్రబాబు నాయుడు వచ్చారు వెళ్లారని పత్రికలలో రాశారు .

ప్రతిపక్ష నాయకుల నుండి కొన్ని విమర్శలు వచ్చాయి. ఆ విమర్శలలో ప్రధాన మంత్రి వచ్చారు వెళ్లారు. సోనియా గాంధీ వచ్చారు వెళ్లారు. ముఖ్యమంత్రి గారు వచ్చారు వెళ్లారు. మంత్రులు వచ్చారు వెళ్లారు అని ఈ విధంగా అనడం ఏమిటండీ? ఎవరైనా వచ్చి వెళ్లిపోకపోతే ఎవరింట్లో ఉంటారని అడుగుతున్నాను? మీరు చెప్పండి ప్రధాన మంత్రిని ఎవరింట్లో ఉంచుతారు? ముఖ్యమంత్రిని ఎవరింట్లో ఉంచుతారు? ఇలాంటి సందర్భంలో ఎవరింట్లో ఎవరు , ఎలా ఉంచుతారు? ఇలాంటి సందర్భాలలో రాష్ట్ర పరిపాలన అంతా ఎవరు చేస్తారు? దేశ పరిపాలన ఎవరు చేస్తారు? రాష్ట్ర వ్యాప్తంగా ఈ విపత్తులు ఉంటే ప్రజలకు కావలసిన అవసరాలను మనం సమకూర్చుకోగలుగుతామా? ఏదైనా విమర్శలు చేస్తే దానికి ఒక అర్థం ఉండాలి. బాధ్యతాయుతంగా మాట్లాడమని మనవి చేస్తున్నాను.

5 వ తేదీ విశాఖపట్నం కోడిపుంజు వలస, అరకులోయల అధికారులతో సమీక్ష చేశారు. ఏరియల్ సర్వే చేశారు. దట్టమైన అడవి ప్రాంతానికి అదే రోజు వెళ్లడం జరిగింది. 6వ తేదీన ముఖ్య మంత్రి గారు తూర్పు గోదావరి, ఖమ్మం జిల్లాలలో ఏరియల్ సర్వే చేసి, అక్కడ సమీక్ష నిర్వహించారు. 4 , 7 తేదీల మధ్య ఇతర జిల్లాలకు ముఖ్యంగా శ్రీకాకుళం, తూర్పు గోదావరి, ఖమ్మం జిల్లాలలో పర్యటించి కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది. వారికి అవసరమైన క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. 7 వ తేదీన ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి లేఖ రాశారు. టెలిఫోన్‌లో మాట్లాడారు. ఆర్మీని, నేవీని అప్రమత్తం చేసి జాతీయ విపత్తుగా దీనిని ప్రకటించాలని డిమాండు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే 9వ తేదీన సోనియా గాంధీ, కేంద్ర హోం మంత్రి, అలాగే వారితో సహా మంత్రి వర్గంలో కొందరు కేంద్ర మంత్రులను , ముఖ్యమంత్రి గారు తీసుకుని వివిధ ప్రాంతాలలో పర్యటించారని ఆయా ప్రాంతాలను చూపించడం జరిగిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అసలు హోం మినిష్టరు రావడానికి ఎవరు అని వారంటున్నారు. 9 సంవత్సరాలు మీరూ ముఖ్యమంత్రిగా చేశారు ( ప్రధాన ప్రతిపక్షం నుంచి అంతరాయం )............మీరు మాట్లాడినప్పుడు మేము 6 – 7 గంటలు మాట్లాడినా మేమందరం వింటున్నాము. మీరు ఇప్పుడు వినండి. క్లారిఫికేషన్స్ ఆ

తర్వాత అడగండి. ఏమి ప్రయోజనం ఉంటుంది అంటున్నారు? జరిగినటువంటి విపత్తుల గురించి మీకు తెలుసు. దయచేసి మేము చెప్పేది వినాలని కోరుతున్నాను. దేశంలో ఎక్కడైనా ఇలాంటి విపత్తులు జరిగితే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాంప్రదాయం, నిబంధనలు ఏమిటో మీకు తెలుసు. మాజీ ముఖ్యమంత్రిగా మీకు తెలియనివి ఏమీ కాదు. మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు అనేక విపత్తులు వచ్చాయి. హోం మినిష్టరు, కేంద్ర మంత్రుల పర్యటనల వల్ల ఏమి ప్రయోజనం అని ఇప్పుడు వారు అడిగారు? మీరు ఆ విషయమై ఒకసారి క్లారిఫై చేయండి. వెళ్లి ఫ్లోర్ లీడర్సును అడగండి. ఇలాంటి జాతీయ విపత్తు ప్రకటించినప్పుడు, దేశ స్థాయి యూనియన్ గవర్నమెంట్‌లో కేంద్ర నుంచి , కేంద్ర స్థాయి మంత్రుల సబ్ కమిటీ ఒకటి ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వాస్తవాలు మాట్లాడితే ఫర్వాలేదు. ఇదే హౌస్‌లో మాట్లాడటం జరిగింది. ప్రొసీడింగ్స్ జరిగాయి. ప్రొసీడింగ్స్ రికార్డు పార్ట్ ఆఫ్ ది రికార్డు ఉంటుంది. నేను హౌస్‌లో మాట్లాడాను. బయట మాట్లాడలేదు. అన్నీ రికార్డులున్నాయి. నాకు కూడా తెలుసు. హోం మినిష్టరు నేచురల్ కెలామిటీస్ దానికి ఛైర్మన్ ఆల్ ఇండియా లెవెల్‌లో నని తెలుసు. నేను కూడా అప్పుడు అద్వానీగారు హోం మంత్రిగా ఉన్నప్పుడు వారిని హెల్ప్ చేయమని అడిగాను. ఆయన వచ్చినందుకు మేము తప్పుపట్టడం లేదు. సోనియా గాంధీ గారు వచ్చిన దానికి కూడా అబ్జెక్ట్ చేయడం లేదు. పార్టీ అధ్యక్షుడు వచ్చారు. ప్రధానిమంత్రి వచ్చారు. వ్యవసాయానికి ఎక్కువ ఇబ్బందులు వచ్చాయి. అగ్రికల్చర్ మినిష్టర్ వస్తే వ్యవసాయానికి న్యాయం జరుగుతుందని, ప్రధాన మంత్రి వస్తే డబ్బులు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని. అన్ని డిపార్టుమెంట్సు కోఆర్డినేట్ చేస్తారని అన్నాము. హోం మినిష్టరు, అదే విధంగా అగ్రికల్చర్ మినిష్టర్ వస్తే బాగుంటుందని డిమాండు చేశాము. అంతే తప్ప ఫ్యాక్ట్సును వక్రీకరించి మాట్లాడటం కరెక్టు కాదు. ఫ్యాక్ట్స్ మాట్లాడటం గురించి నేను చెప్పాను.

మేము అంతా బ్రహ్మాండంగా పని చేశామని మీరు అంటున్నారు. నిజానికి మీరు రిపోర్టులో ప్రధాన మంత్రి గారికి ఎంత లాస్ జరిగిందని రాసిచ్చారు? అదే విధంగా అసెంబ్లీలో లాస్ ఎంత అని రాసిచ్చారు? సెంట్రల్‌లో ఎంత లాస్ అని పెట్టారు? ఇవన్నీ కూడా మీరు కరెక్టుగా అస్సెస్‌మెంట్ చేసుకోండి. మంత్రులు ఇద్దరు, ముగ్గురు వెళ్లాము అన్నారు. మీరు రెవెన్యూ మినిష్టరు. కాబట్టి కనీసం 5 లేక 6 జిల్లాలు వెళ్లి తిరగలేని పరిస్థితి వస్తే , మళ్లీ మీరు దానిని సమర్థించుకుంటున్నారు. ఒకసారి ఆలోచన చేస్తే , నిజానికి మీరు స్పష్టంగా ఫెయిల్ అయ్యారు. ఈ విధంగా చేయడం కరెక్టుకాదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇప్పుడైనా చంద్రబాబు నాయుడు హోం మినిష్టరు పర్యటన చేయడం సమంజసమని శాసన సభలో అంగీకరించారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హోం మినిష్టరు డిజాస్టరును అంచనా వేయడంలో , నిధులు శాంక్షను చేయడంలో , క్యాబినెట్ సబ్ కమిటీకి అధ్యక్షత వహించేటువంటి ఒక వ్యక్తి . కాబట్టి వారు పర్యటించడం మంచిది అన్నారు. అది సరైన సమయంలో జరిగింది. అప్రిషియేట్ చేస్తున్నారు. దానికి సంతోషం . కనుక మాకు అందులో అభ్యంతరం లేదు.

మ.12.30

సోనియా గాంధీ పర్యటించడం తప్పు అని మీరు ఇక్కడ కాకపోయిన బయట అని ఉంటారు, పత్రికల్లో నేను చూశాను, పర్యటించడం తప్పు అని అలా ఎలాగంటారని నేను మనవిచేస్తున్నాను. ఈ దేశంలో

ఉండేటటువంటి ప్రధానమైన రాజకీయ పార్టీకి ఆమె అధ్యక్షురాలు. యుపిఏ గవర్నమెంటుకి ఆమె అధ్యక్షత వహిస్తున్నారు . ఈ దేశం కోసం సర్వస్వం ధారపోసినటువంటి కుటుంబం . జాతి యావన్మంది మా కుటుంబం అని భావించే ఉన్నతస్థాయి కుటుంబాన్ని, ఆమెను ఇక్కడ పర్యటించవద్దని చెప్పడం ఇది ప్రజలను అవమానించడం ప్రజలు మిమ్మల్ని తప్పుపడతారని మీకు మనవిచేస్తున్నాను. ఈ దేశం కోసం సర్వస్వం వదులుకున్నటువంటి ఈ జాతి మొత్తం మా కుటుంబం అని భావించేటటువంటి వ్యక్తి , ఆపదలో ఉన్న కుటుంబాల్ని పరామర్శించడానికి వచ్చినప్పుడు, వారి కన్నీరును తుడవడానికి వచ్చినప్పుడు మీరు తప్పు అనే మాట చాలా బాధాకరం . మీరు ఉపసంహరించుకోవాలి, మీరు ఉపసంహరించుకోకపోయినా మాకు ఏమి తప్పులేదు. ప్రజలు మాత్రం ఇది గమనిస్తూంటారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆమె ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరితే ఆమె కోరుకోలేదు. దేశ ప్రజలందరు అధికారం చేపట్టమని కోరితే కోరుకోలేదు.ఈ జాతీ వీరి అబివృద్ధి, క్షేమం మా బాధ్యత అనేట టువంటి వ్యక్తిగా ఆమె ముద్రపడిన వ్యక్తిని , మీరు, ఈ ఆపదలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆమె కలవకూడదు అనే మాట చాలా అభ్యంతరకరం అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా మీరు ఆ విధంగా అని అలాగు అని అనలేదు అంటే సంతోషం . అన్నట్టు అయితే అది ప్రజలు క్షమించరని ఈ విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అలాగే మీరు అన్నారు, వ్యవసాయ మంత్రి పర్యటించలేదు, తరువాత ఫైనాన్సు మంత్రి పర్యటించలేదు. మీరు చూశారు మొన్న వచ్చిన వరదలు అన్నీ ఒక్క అంధ్రప్రదేశ్‌కే కాదు ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, గుజరాత్, ఇన్ని ప్రాంతాలలో ఒకేసారి వరదలు వస్తే ఈ మేనేజ్‌మెంటులో ఉన్న మంత్రులు ఒక్కొకరు కొన్ని ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. ప్రధాన మంత్రిగారు 11వ తేదీన రావడం జరిగింది. ప్రధానమంత్రిగారు వచ్చినా ఇట్లా వచ్చారు అట్లా వెళ్లారని విమర్శ చేశారు. మన రాష్ట్రంలో ఎవరు మాత్రం ఎప్పుడు పర్యటించినా ఉండిపోయారు, ఎప్పుడైనా చెప్పండి ఉండిపోతే అంటున్నాను. ప్రధాన మంత్రి డీల్లీలో ఉంటారు. ఇలా వ్యగ్యంగా మాట్లాడం తప్పు. ప్రధాన మంత్రి కష్టాల్లో ఉన్నటువంటి ప్రజలను ఆదుకోడానికి అవకాశాలు ఉన్న ప్రభుత్వ ప్రతినిధులుగా వచ్చినప్పుడు వారిని ప్రసన్నం చేసుకోడానికి, ఇక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను వారికి నచ్చ చెప్పే ప్రయత్నం . ప్రతిపక్షం అయినా ఈ రాష్ట్ర శ్రేయోభిలాషులు ఎవరైనా చేయాలి తప్ప ఇట్లా వ్యంగ్యంగా మాట్లాడడం, వారిని అవమానపర్చడం జరిగితే తద్వారా ప్రజలకు అన్యాయం చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రయత్నాలు గండి కొట్టడం తప్పు మంచిది కాదు ఇది విరమించుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రధాన మంత్రిగారు వచ్చినప్పుడు ఏరియల్ సర్వేలో 1,2 జిల్లాలు చూడడం జరిగింది. రాష్ట్రంలో జరిగిన పరిస్థితులు అంతా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వం నుంచి కావలసినటువంటి సహకారం గురించి స్పష్టంగా వారికి చెప్పడం జరిగింది. వివిధ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు వచ్చి కలిశారు. తరువాత ప్రధాన మంత్రిగారు వారు ప్రకటించిన రిలీఫ్ విషయం కూడా పత్రికల్లో చూశారు చెప్పనవసరం లేదు. మొన్న వచ్చిన వరదల్లో సుమారు నష్టపోయిన జిల్లాలు 16 వుంటే మండలాలు 467 వరకు నష్టపోయాయి. 6509 గ్రామాలు దెబ్బతిన్నాయి.2,76,899 కుటుంబాలు దెబ్బతిన్నారు. పునరావాస కేంద్రాలు 539 ఏర్పాటు చేశాము. 7,41,794 మందిని తరలించాము. గాయపడినటువంటి వారు61 మంది ఉన్నారు. పూర్తిగా శిథిలమైనటువంటి గృహాలు అప్ప టికి 46 తరువాత రిపోర్టు అవుతున్నాయి వరద రిసీడ్ అయిన తరువాత పూర్తిగా మునిగి నష్టపోయినటువంటి మట్టి ఇళ్లు వస్తాయి.తరువాత సంఖ్య పెరుగుతుంది కనుక దానికి తగ్గట్టుగా తగిన విధంగా సహాయం కోరే ప్రయత్నం జరుగుతుంది. పాక్షికంగా శిధిలమైన టువంటి ఇళ్లు 95,711 వరకు ఉన్నాయి. ఒక వైపు అగష్టు 8వ తేదీన 10 హెలీకాప్టర్లు తీసుకురావడం జరిగింది. పడవలు తీసుకురావడం జరిగింది. ఇంత సమాయుక్తం చేస్తే హెలీకాప్టర్లకు డీజిల్ లేదని సింపుల్‌గా అన్నారు. ఖమ్మం

ప్రాంతంలో కాకపోతే అమాలపురం ప్రాంతంలో అక్కడ డీజిల్ కొట్టడానికి అందుబాటులో వుండదు, పెట్రోల్ కాని ఫ్యూయల్ కాని వేరే ప్రాంతాల నుంచి తెస్తూవుండాలి. అవసరానికి పెట్రోల్ తెస్తే అది కూడా విమర్శించారు. తప్పకుండా దానికి కూడా ఏర్పాట్లు చేసినారు. సమర్ధవంతంగా 10 హెలీకాప్టర్లు ఉపయోగించుకొనే కార్యక్రమం జరిగింది. ఇన్నీ గ్రామాలు గోదావరి అలాగే ఖమ్మం, అదిలాబాదు, ప్రాంతాలు మునిగిపోతే అంతమంది అవసరమైన ఫుడ్ సప్లయి చేయడానికి రోడ్డు లేదు, అవకాశం లేకపోతే ఈ 10 హెలీకాప్టర్లు ఉపయోగించడం ద్వారా22,29,875 మందికి ఆహార పొట్లాలు చేరవేసే ప్రయత్నం చేశాము.23,92,465 నీళ్ల ప్యాకెట్స్, 7,01,583 పాల ప్యాకెట్సు, 35,15,271 కెజిలు బియ్యం 20 కెజిలు చొప్పున ఇచ్చాము. దాని తరువాత రివైజ్ చేసి బియ్యం ఇతర కుటుంబాలకు ఇప్పటివరకు ఇవ్వడం జరుగుతుంది, ఇంకా జరుగుతుంది, కొన్ని ప్రాంతాలలో వారి ఇన్‌కమ్ లిమిట్ అనేది పూర్వం ఉండేది. ముఖ్యమంత్రిగారు ఈ పరిస్థితి చూసి సర్వస్వం కోల్పోయిన కొద్దిగా అప్పర్ లిమిట్ ఉన్న కుటుంబాలకు కూడా ఇవ్వండి నిబంధనలు సరళీకృతం చేసి వారి ఆదాయంతో సంబంధం లేకుండా ఇవ్వాలనుకున్నప్పుడు ఆ కార్యక్రమం కూడా జరుగుతావుంది. దీనికి ఆ సంఖ్య యాడ్ అవుతుంది , దీనిని అప్‌డేట్ చేయవలసిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. 6,37,204 లీటర్ల కిరోసిన్ ఆందించాము. అలాగే 3,18,65 వేల రూపాయలు పూర్తిగా పాడైపోయినటువంటి ఇళ్లకు కూడా ఇప్పటి వరకు అందించడం జరుగుతుంది. పూర్వం 1500 రూపాయలు ఉండేది ఇప్పుడు 2 వేల రూపాయలు చేసినాము. 750, 800 రూపాయలు ఉన్న టువంటింది 1200 రూపాయలు చేసినాము. ఈ సవరించిన అధిక మొత్తాన్ని అందించే ప్రయత్నం అధికారులు చేస్తున్నారు. అందరికి ఇది వర్తిస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కిరోసిన్ లేదు అన్నారు. కిరోసిన్ ఈ రాష్ట్రానికి అవసరమైన మేరకు రాలేదు అంటే అందులో మీ బాధ్యత ఎక్కువ వుందని నేను మనవిచేస్తున్నాను. దీపం కనక్షన్ ఇచ్చినప్పుడు మీరు రాజకీయ ప్రయోజనాలు ఎక్కువ చేసినందువల్ల కేంద్ర ప్రభుత్వం ఆ నాడు కిరోసిన్ అవసరం లేదని తగ్గించివేశారు. ఆ నాడు సాధించుకోలేకపోయారు. మళ్లీ కేంద్ర ప్రభుత్వంతో ఫైట్ చేసి కిరోసిన్ ఇన్‌క్రీజ్ చేసుకొని మనం తెచ్చుకోగల్గుతున్నాము. ఏ ప్రాంతాలలో కూడా కిరోసిన్ నిర్ణయం మేరకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో వుంది ఇది చెప్పవలసిన బాధ్యత నా మీద వుంది, తప్పనిసరిగా ఇది అందిస్తున్నామని మనవిచేస్తున్నాను. దుస్తులు, వంటపాత్రలు, ఇప్పటివరకు 167 లక్షల 82 వేల రూపాయలు ఇప్పటివరకు అందించడం జరిగింది.అదనపు వైద్య ఖర్చుల కోసం డబ్బు కేటాయించడం,386 డాక్టర్సు బృందాలను, 9,600 మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 4,400 మొబైల్ క్యాంపులు ఉన్నాయి అలాగునే 80 లక్షల రూపాయలు సిఆర్ ఎఫ్ నుంచి వారికి అందుబాటులో పెట్టినాము. అదే కాక ఎవైల్‌బుల్ బడ్జెటు పెట్టినాము. అన్ని జిల్లాలో అవసరమైన నిధులు విడుదల చేయడం జరిగింది. అన్ని విధాల సక్సెస్‌ఫుల్‌గా వైద్య బృందాలు పనిచేశాయి . అసలు వరదలు రాకపోయినా నేను ఒక విషయం చెబుతున్నాను. అసలు రాష్ట్రంలో రోగులే లేరా, వరదలు రాకపోతే మనకు జబ్బులే రావా? ఇది నిరంతరం సాగేది. మన తాలుక ఆరోగ్య పరిస్థితులు, మన పరిస్థితులు ఉండనే ఉన్నాయి. దానికి అదనంగా వచ్చినటువంటి పరిస్థితి ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చేయవలసినటువంటి అన్ని చర్యలు ఎఫెక్టివ్‌గా చేసిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.
మ12.40

మీరు పరిపాలన చేసిన రోజుగాని, అంతకుముందు పరిపాలన రోజుల్లోగాని ప్రజల అవసరాలకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేయలేకపోయాము. అరకొర నిధుల సమస్య, అవసరమైనన్ని హాస్పటల్స్ లేకపోవటం, డాక్టర్స్ బృందం పెద్దయెత్తున లేకపోవటంవంటి సమస్యలు మనకే కాదు, దేశం అంతటా ఉన్నాయి. దీనిని రాజ

కీయంచేసి వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని చెప్పే మాటలు వాస్తవం కాదు. ఇంకా ఈ సహాయక చర్యలు కంటిన్యూ అవుతాయి. ఎక్కడా వీటిని ఆపుచేయలేదు. అవసరమైన దెబ్బతిన్న ప్రాంతాలలో బీదప్రజానీకానికి, ఆర్తులైనవారికి సహాయం అందచేసే కార్యక్రమం డిపార్ట్‌మెంట్‌పరంగా చేస్తాము. దీనిని కొనసాగిస్తాము. డబ్బుకు సంబంధించి ఒక మాట చెప్పారు. టి.ఆర్.27 అనేది ఒకటి పెట్టాము. నిధులు విడుదలచేయలేదనే మాట మాట్లాడుతున్నారు. ఎప్పుడైనా ఇటువంటి సందర్భాలలో కలెక్టర్లకు ఇచ్చే ఆదేశాలు ఏమంటే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో సంబంధం లేకుండా, స్టేట్ హెడ్‌క్వార్టర్స్‌నుండి ఎటువంటి ఆదేశాలు అవసరం లేకుండా కలెక్టర్లే నేరుగా టి.ఆర్.27 నుండి నేరుగా అవసరమైన నిధులు విత్‌డ్రా చేసుకోవటానికి అవకాశం ఉన్నది. ఆనాడు ఆ కొద్ది రోజుల్లో వైద్య అవసరాలకు, ఇతరత్రా అవసరాలకు రాష్ట్రప్రభుత్వ ఆదేశాలు లేకుండా సుమారు రూ.28,07,29,321 టి.ఆర్.27 నుండి విత్‌డ్రా చేశారని మనవిచేస్తున్నాను. జిల్లాలవారీగా చూస్తే విజయనగరం జిల్లాలో రూ.3,73,30,600, విశాఖపట్నంలో రూ.2,19,80,000, శ్రీకాకుళంలో రూ.4,27,00,000, తూర్పుగోదావరిలో రూ.3,15,00,000, పశ్చిమగోదావరిలో రూ.1,06,75,000, గుంటూరులో రూ2,40,000, ఖమ్మంలో రూ.7,05,00,000, కరీంనగర్‌లో రూ.2,51,83,000, కృష్ణా జిల్లాలో రూ.52,000, ఆదిలాబాద్‌లో రూ.3,80,31,722, వరంగల్‌లో రూ.9,85,099 టి.ఆర్.27నుండి డ్రాచేశారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, నిధులు లేవు, ఎవరూ పట్టించుకోలేదు, మంత్రిగారు పట్టించుకోలేదు ఊరకనే మాటలు చెబుతున్నారని అన్నారు. ఒక విపత్తు జరిగినప్పుడు అత్యవసరమైన చర్యలు రాష్ట్రప్రభుత్వం తీసుకుంది కాబట్టే తదుపరి ఆదేశాల అవసరంలేకుండా, రాష్ట్ర హెడ్‌క్వార్టర్స్‌నుండి ఎటువంటి నిర్ణయాలు అవసరంలేకుండా కలెక్టర్లు వారికి వారుగా తక్షణ అవసరాలకు నిధులను డ్రాచేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అనేక ప్రాంతాల్లో డబ్బులు లేవు, ఏమి ఇచ్చారు చెప్పండని మీరు అంటున్నారు. అది కరెక్ట్ కాదు. ఒక్కసారి మీరు పరిపాలన చేసిన రోజుల్లోని పరిస్థితులు కూడా చూసుకోండి. ఒక విపత్తు వచ్చినప్పుడు తక్షణ అవసరాల కోసం నిధులు ఉంటాయి. ముందు టెంపరరీగా, తరువాత పర్మనెంట్‌గా రెస్టోర్ చేస్తాము. ఆ పనులు సజావుగా సాగుతున్నాయి. ఊరకనే మీరు రాజకీయం చేసి ఈ ప్రభుత్వం ఏదో వైఫల్యం చెందిందని చెప్పటానికి తాపత్రయపడుతున్నారు తప్ప మరొకటి కాదు. రెండు సంవత్సరాల క్రిందట మీరు అధికారంలో ఉన్నారు. ఆనాడు ఏమి చేశారో మీరు ఒక్కసారి ఆలోచించుకోండి. మీ యొక్క 9 సంవత్సరాల పరిపాలనను చూడండి. వరదలు వచ్చినప్పుడు, విపత్తులు వచ్చినప్పుడు మీరు అధికారంలో ఉన్నప్పటికంటే ఈనాడు కేంద్రప్రభుత్వం సమర్థవంతంగా స్పందించింది. రాష్ట్రప్రభుత్వం వారిని సమర్థవంతంగా ఒప్పించగలిగిందని మనవిచేస్తున్నాను. రాష్ట్రానికి హోంమంత్రిగారు వచ్చినప్పుడు వారు ఒక ప్రకటన చేశారు. కెలామిటి రిలీఫ్‌ఫండ్‌నుండి మనకు రావలసిన రూ.200 కోట్లు అడ్వాన్స్‌గా మనకు రిలీజ్ చేస్తామన్నారు. దానిని వీరు తప్పుగా అర్థంచేసుకున్నారు. మనకు వచ్చే డబ్బే కదా అంటున్నారు. ఎప్పుడు నవంబర్‌లో ఇచ్చే రెండవ విడత నిధులను మనకు ప్రమాదం ఉన్నది కనుక ముందే ఉపయోగించుకోవటానికి, పనులు కొనసాగించుకోవటానికి రూ.200 కోట్లను ముందే ఇస్తున్నామన్న మాట వారు చెప్పటం జరిగింది. ఇందుకు వారిని అభినందించాలి.

ప్రధానమంత్రిగారు నేషనల్ కెలామిటి కంటింజెన్సీ ఫండ్‌నుండి రూ.200 కోట్లు ప్రకటించారు. తక్షణ అవసరాలకు రాష్ట్రప్రభుత్వం ఇబ్బందిపడకుండా ఉండటానికై ఆ పనిచేశారు. సాంప్రదాయం ప్రకారం ఇటువంటి విపత్తులు జరిగినప్పుడు కేంద్రప్రభుత్వ అధికార బృందాలు పర్యటించి నష్టాలను అంచనావేసి మనం ఇచ్చిన మెమొరాండంపై వారు స్పందిస్తారు. వారి రికమండేషన్స్ కేబినెట్ సబ్‌కమిటీకి అందచేస్తారు. ఇంటర్ మినిస్టీరియల్ కమిటి ద్వారా వచ్చే సహాయానికి కొంత సమయంపడుతుంది కనుక రూ.200 కోట్లు

ఎన్.సి.సి.ఎఫ్.నుండి ఇవ్వటం జరిగింది. దానిని కూడా మీరు అభినందించలేకపోయారు. మీరు దేనిని అభినం దిస్తారు? మీరు ఇంతకంటే ఎక్కువ తెచ్చిన సందర్భం ఏదైనా ఉన్నదా? రాష్ట్రం ఇంతకంటే ఎక్కువగా దెబ్బతిన్న, నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. మరణించిన పౌరుల సంఖ్య తీసుకుంటే ఏమేరకు వైఫల్యం ఉన్నదో తెలుస్తుం ది. పోనీ ఆ నష్టాన్ని మీరు లెక్క వేసుకున్నా ఇంత పెద్దయెత్తున సహాయం రాలేదు. ప్రధానమంత్రిగారు ప్రకటిం చిన రూ.200 కోట్లు తాత్కాలిక సహాయం మాత్రమే, ఇది ఫైనల్ కాదని మనవిచేస్తున్నాను. తక్షణ సహాయం రూ.200 కోట్లు అందించినప్పటికీ మీరు దానికి అభినందించలేదు. సి.ఆర్.ఎఫ్. నుండి రూ.200 కోట్లు ఇచ్చిన ప్పటికీ మీరు దానికి అభినందించలేదు. అభినందించకపోవటం అభ్యంతరకరమని, ఇది మంచి పద్ధతి కాదని తెలియచేస్తున్నాను. రాష్ట్రం ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవటానికి ముందుకు వచ్చిన కేంద్రప్రభుత్వాన్ని అభినందించకపోవటం విచారకరం. కేంద్రప్రభుత్వ సహాయక బృందం, మన అధికా రులు అందరూ సమీక్షించిన తరువాత వారికి కావలసిన ఫార్మాట్‌లో ఈ రాష్ట్రంనుండి మన అభిప్రాయాలను, మనకు జరిగిన నష్టాన్ని నివేదించాము. అగ్రికల్చర్ మరియు హార్టీకల్చర్‌క్రింద అర్ధించిన ఆర్థిక సహాయం రూ.42.52 కోట్లు, యానిమల్ హజ్బెండ్రీక్రింద రూ.67 కోట్లు, ఫిషరీస్ క్రింద రూ.20.3 కోట్లు, పి.ఆర్ (ఆర్.డబ్ల్యు.ఎస్) క్రింద రూ.23.8 కోట్లు, పి.ఆర్. (ఆర్ అండ్ బి) క్రింద రూ.20.3 కోట్లు, ఎ.పి.ట్రాన్స్‌కో క్రింద రూ.121 కోట్లు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ క్రింద రూ.13.2 కోట్లు, మైనర్ ఇరిగేషన్ క్రింద రూ.131.2 కోట్లు, మీడియమ్ ఇరిగేషన్‌క్రింద రూ.41.48 కోట్లు, మేజర్ ఇరిగేషన్‌క్రింద రూ.62.66 కోట్లు అర్ధించటం జరిగింది. గోదావరి కరకట్టల విషయం అత్యంత ప్రధానమైన అంశ ం. ఇది పెద్దయెతున చేపట్టాలనేది ముఖ్యమంత్రిగారి నిర్ణయం. కేంద్ర హోంమంత్రిగారిముందు, ప్రధానమంత్రిగారిముందు, నిన్న వచ్చిన కేంద్ర సహాయ అధికారుల బృందంముందు కూడా ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు ప్రొజెక్ట్ చేశారు. ఇంకా ఎన్నో చర్యలు చేపట్టినప్పటికీ, తాత్కాలికమైన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధానమైన నదుల తాలూకూ కరకట్టలను సరిచేయనట్లయితే మరొక రోజు వరద వచ్చినా, ఇమ్మీడి యెట్‌గా వరద వచ్చినా మనం చేయగలిగింది ఏమీలేదు. ప్రధానమంత్రిగారికి, కేంద్ర హోంమంత్రిగారికి ఈ విషయం చెప్పినప్పుడు ఈ రాష్ట్రంలో ఇటువంటి లాంగ్‌టర్మ్ స్ట్రాటజీస్ ఉండటమే కరెక్ట్, దీనిని సమర్థిస్తాము, ఇటువంటి వాటికి సహాయంచేయటానికి ఉండే అవకాశాలను పరిశీలిస్తామని వారు అన్నారు. మీరు ఒకటి, రెండు సంవత్సరాలు కాదు, సుమారుగా 10 సంవత్సరాలు పరిపాలన చేశారు. వరదలు వచ్చినప్పుడు అనేక సందర్భాలలో నష్టపోయిన పరిస్థితులను కూడా చూశారు. 1986లో వచ్చిన పరిస్థితులను కూడా చూశా రు. మీ కాలంలో ఈ కరకట్టలను బలోపేతం చేయటానికి ఎందుకు నిధులు ఇన్‌వెస్ట్ చేయలేకపోయారు? ఎంతో డబ్బు కూడా మీకు ఎవైలబుల్‌గా వచ్చింది. అనేక సందర్భాలలో మీరు ప్రజలపై పన్నులు వేశారు. విపరీ తంగా రాష్ట్రప్రభుత్వ ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేశారు. ఏ సందర్భంలోనూ శాశ్వత కార్యక్రమా లపై డబ్బు ఖర్చుపెట్టలేదు. ఈనాడు ఈ ఆలోచనకు వెయ్యి కోట్లు ఇవ్వమని రాష్ట్రప్రభుత్వం గట్టిగా వాదన చేసిందని మనవిచేస్తున్నాను. చిన్నచిన్న సహాయాలు చేసినప్పటికీ ఈ ప్రాంతాన్ని పర్మనెంట్‌గా సురక్షిత ప్రాంతంగా చేయాలనే స్ట్రాటజీతోనే ఈ వెయ్యి కోట్లు అడగటం జరిగింది. మనం అన్నివిధాల వారిని ఒప్పించే ప్ర యత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా 4 లక్షల ఐ.ఎ.వై. ఇళ్ల కోసం రూ.1,031 కోట్లు, స్కూల్ ఎడ్యుకేషన్ కోసం రూ.13.90 కోట్లు, సోషల్ వెల్ఫేర్ కోసం రూ.4.17 కోట్లు, మెడికల్ అండ్ హెల్త్ కోసం రూ.5 కోట్లు కేంద్రబృందాన్ని అర్ధిం చటం జరిగింది. అగ్రికల్చర్ లేబర్‌కు ఉపాధి కల్పన కోసం రూ.80.20 కోట్లు, రూరల్ ఆర్టిజాన్స్ కొరకు రూ.77.1 కోట్లు, రిలీఫ్ ఎవాక్యుయేన్ ఆపరేషన్స్ కాస్ట్ అనగా హెలికాప్టర్స్ మరియు బోట్స్ కోసం రూ.46.14

కోట్లు, మొత్తం కలిపి రూ.3,616 కోట్లు వారిని అభ్యర్థించటం జరిగింది. జి.ఓ.లకు సంబంధించి కొన్ని పార్టీలవారు తగ్గించామని అడిగారు. అది కరెక్ట్ కాదు. పూర్వం ఉన్నదాంట్లో బట్టలు, యుటెన్సిల్స్‌కు రూ.375 ఒక్కొక్కదానికి ఉండేది. దానిని రూ.500లకు పెంచి అందించే కార్యక్రమం జరిగింది.

మ.12.50

అందుచేత ఈ ప్రభుత్వానికి బాధితులకు సంబంధించిన కాంపెన్సేషన్ కాని మిగతారిలీఫ్ వ్యవహారాలు కాని తగ్గించి ఇచ్చే పరిస్థితి లేదని మనవిచేస్తున్నాను. వీటిని అవసరమైతే ఇంకా ఎక్కువ పెంచే పరిస్థితి చేస్తామే తప్ప తగ్గించలేదని మనవిచేస్తున్నాను. గత శాసనసభలో సి.ఆర్.ఎఫ్ నార్మ్స్ క్రింద ఇచ్చే పరిహారాన్ని ఇంక్రీస్ చెయ్యాలని అనేక ప్రాంతాల ప్రతినిధుల నుండి, రైతాంగం నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు 20 శాతం లాస్ట్ ఇయరే ఇంక్రీస్ చెయ్యడం జరిగింది. వాటిని మనమే ఇప్పుడు ఇచ్చే కార్యక్రమంలో అమలు చెయ్యడం జరిగింది. ఫుల్లీ డ్యామేజ్డ్‌కి గతంలో 1500 ఉంటే ఇప్పుడు 2000 చెయ్యడం జరిగింది. అలాగే పార్ట్‌లీ డ్యామేజ్డ్‌కి 750 నుండి 1200కి మరియు 500 యుటెన్సిల్స్‌కి 500 బట్టలకు కలిపి మొత్తం 2200 అందుతాయి. అదేవిధంగా2000అందే ఫుల్లీ డ్యామేజ్డ్ వ్యక్తులకు 500 యుటెన్సిల్స్ ప్లస్ 500 బట్టలకు కలిపి మొత్తం 3000 వరకు ఈ ప్రభుత్వం వచ్చినతరువాత ఇంక్రీజ్ చేసిన విషయాన్ని మనవి చేస్తున్నాను. మీరు ఒక విషయం చెప్పారు. దానిని సావధానంగా వినాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ వరకే పరిమితం చేసిన సంఘటనలున్నాయని చెప్పారు. పూర్తిగా మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. రెండు సంవత్సరాలలో చాలా నిర్ణయాలు మేము చేశాము. మొన్న ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇందిరమ్మ పేరుతో ఒక పథకాన్ని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఇది మీ ప్రాంతంలో కూడా అమలుజరుగుతుంది. ఈ పథకాన్ని మీ ప్రభుత్వంలో లాగా వివక్షతతో కాకుండా అర్హులైన వారికి అందించాలనుకున్నప్పుడు దానిలో ఎంత చిత్తశుద్ధి ఉందో రుజువు చేసే ఒక పథకం ఇది. గడచిన యాభై సంవత్సరాలుగా ఈ దేశంలో బీద ప్రజల కోసం అనాటి కేంద్రప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన పథకాలు మాకు చెందడం లేదని మావరకు రావడం లేదని, మాకు కులబలం లేదని ,గొంతులు లేవని మాకు కండబలం లేదని మాకు కత్తి బలం లేదని, నిరాశనిస్పృహలతో కొట్టుకుపోతున్న అనేక కుటుంబాలు మాకు కనబడుతున్నాయి. అలాంటి నిరాశనిస్పృహలలో ఉన్న వారి కోసం ఈ వ్యవస్థలోమాకు ఎలాంటి మేలు జరగలేదని నిరుత్సాహంగా బ్రతకలేక బాధపడుతున్న వారిని, అలాంటి నిజంగా అర్హులైన వారినే ఈ ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారులుగా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రకటించిన సహాయం అందకోవడానికి దరఖాస్తు కూడా చేయనవసరం లేదు. కులం యొక్క నమోదు కూడా చేయనక్కరలేదు. వారి తాలుకు రాజకీయశక్తి ఏదో కూడా మాకు చెప్పనక్కరలేదు. అతనికి అర్హత ఉంటే అధికారులు అతనిని గుర్తించి అతనికి సహాయం అందించేగొప్ప పథకం. దేశంలో ఇట్లాంటి పథకం ఎక్కడా లేదు. లబ్ధిదారులను వెతుక్కుంటూ యంత్రాంగమే వెళ్లే ఇట్లాంటి పథకం ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ ఈదేశంలోనే లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మీరన్నారు రాష్ట్రప్రభుత్వం ఈ వరద సహాయక కార్యక్రమాల్లో కొంతవరకూ మేలు చేసే ప్రయత్నం చేస్తున్నారని. ఈ ప్రభుత్వానికి అట్లాంటి సమస్య లేదు. ఇలాంటి పెద్ద పథకం అమలుచేసినప్పుడే పేద ప్రజలను ఆదుకొనే ఆశయాల కోసం నిరాశనిస్పృహలతో బ్రతుకుతున్నపేదల కోసం ఈ పథకం అండగా ఉంటుంది. మీకు కండబలం లేదని, నోటి బలం లేదని కత్తి బలం లేదని బాధపడే అలాంటి వారికి అండగా పనిచేయడానికి రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మీరు అపవాదు చేసే ముందు దీనిగురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. గతంలో మీరు కూడా ఇచ్చారు.ఇళ్లు ఇచ్చారు. పెన్షన్స్ ఇచ్చారు. గట్టిగా మాట్లాడే వారికి కండలు బలిసిన వారికి మాత్రమే అలాంటి పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమాలు చేశారు. ఎవరికి పూర్తిగా నాలుగు ఓట్లు

వేయించేసామర్థ్యం, సాముగరిడీలు చేయగలగిన సామర్థ్యం ఉన్నవారికి ఇచ్చారు తప్ప వాటిని పేదవారికి, ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేద వారికి, ప్రభుత్వంపై ఆశగా చూస్తూ ఎవరు కన్నీరు కారుస్తున్నారో అలాంటి వారికి ఏమైనా చేశారా అని మనవిచేస్తున్నాను. మీరు ఇళ్లు ఇచ్చారు. ఈ ఇళ్లు కొనడానికి కూడా డబ్బు ఇచ్చారు. ఇళ్ల కోసం లబ్ధిదారులను గుర్తించడానికి మీరు దరఖాస్తులు కూడా పిలిచారు.

ఈ దరఖాస్తులను కూడా మీరు రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించారు తప్ప దరఖాస్తులలో ఉన్న అర్హతలను ఏనాడైనా గుర్తించి సహాయం చేశారా అని అడుగుతున్నాను. మీరు ఇచ్చేటప్పుడు ఏ పార్టీ జండా జెండా మోసారనేది చూశారు. ఏ చొక్కా వేసుకున్నారని చూశారు పచ్చ చొక్కాల కోసం చేశారు తప్ప నిజమైన పేదలకోసం ఏమైనా చేశారా అని అడుగుతున్నాను.అయితే ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇట్లాంటి పద్ధతులలో ఎక్కడైనా ఇచ్చారో మచ్చుకి ఒకటి చూపించండని అడుగుతున్నాను. నిష్పక్షపాతంగా కార్యక్రమాలు అమలుచేయడంలో ఈ ప్రభుత్వానికి మీరు ఒక మాట అనడానికికూడా అవకాశం లేదని మనవిచేస్తున్నాను. మీకు ఆ నైతిక అర్హత లేదని తెలియజేస్తున్నాను. ఇట్లాంటి సందర్భాలలో ఆపదలో ఉన్న వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మేము ఇచ్చిన ఆదేశాలు అమలుచేస్తున్నప్పుడు ఈ విధంగా అధికార యంత్రాంగాన్ని తప్పు పట్టడం కరెక్ట్ కాదని మనవిచేస్తున్నాను. దయచేసి దీనిని మానుకోవాలని కోరుతున్నాను. అలాగే ఇతర సభ్యులు మాట్లాడుతున్నప్పుడు కాంగ్రెస్ వారు చెప్పిన పనులనే చేస్తున్నారు కాని తెలుగుదేశం వారు చెప్పిన పనులను చెయ్యడం లేదని అన్నారు. అలాంటి వివక్షతలు గత ప్రభుత్వంలో తప్ప ఈ ప్రభుత్వంలో లేవని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు నేను రిప్రజెంట్ చేస్తున్న జిల్లాలో డోల అనే గ్రామం ఉంది. ఈ డోల గ్రామం బంగాళాఖాతానికి వంశధార నదికి ఒక క్రియాశీలక ప్లేస్‌లో ఎస్టాబ్లిష్ అయి ఉంది. రెండు వేల జనాభా కలిగిన ఆ గ్రామంలో గడచిన పది సంవత్సరాలలో వరద వచ్చిన ప్రతిసారి, బిక్కుబిక్కు మంటూ బతికిన ప్రజానీకానికి ఆనాటి పాలకులకు నేను ఎన్నిసార్లు మొత్తుకున్నా నా నియోజకవర్గంలోని అధికారులు ఆ గ్రామానికి సహాయం చెయ్యడానికి ప్రతిపాదనలు పెట్టినా వాటిని తీసేయించిన సందర్భాలు ఉన్నాయి. కేవలం డోల గ్రామానికి అంత అన్యాయం చేసారని చెప్పడానికి కారణం ఆ గ్రామం యావన్మంది కూడా కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌లీడర్ మరియు మాజీశాసనసభ్యులు ఆ గ్రామాన్ని సమర్థించడమే. ఆ విధంగా పది సంవత్సరాలు ఆ గ్రామ ప్రజలు నరకయాతన పడుతూ బిక్కుబిక్కుమంటూ బ్రతికారు. ఇలాంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇరిగేషన్ శాఖ మంత్రితో వెంటనే కోటి రూపాయలు కేటాయించి ఒక ప్రొటెక్షన్ వాల్‌ను నిర్మించడం జరిగింది. అందువల్ల ఇప్పుడు ఆ గ్రామ ప్రజలు ఇంత వరదలు వచ్చినా చెక్కుచెదరకుండా ధైర్యంగా ఉండగలిగారు. ఈ వరదల వల్ల ఆగ్రామానికి ఒక నయాపైసా సహాయం కూడా అందించకుండా దానిని నిలువరించగలిగాము కాబట్టి ఆ గ్రామం ఈ గవర్నమెంట్ పట్ల ఎంతో కృతజ్ఞతాభావంతో ఉంది. ఇది స్వయంగా నా ఎక్స్‌పీరియన్స్. మీరుఎక్కడైనా అలాంటి వివక్ష చూపించారని నాకు చెప్పండి. మీరు అటువంటి వివక్ష చూపిన సంఘటనలు ఏవైనా ఉంటే తెలియజెయ్యండి. మీ హయాంలో పనులన్నీ ఎవరు ఏ చొక్కా వేశారు, ఎవరు ఏపార్టీ జెండా మోస్తున్నారు అలాంటి వాటిని చూసి పనులు చేశారు తప్పితే అటువంటి వివక్ష ఈ ప్రభుత్వం చూపించలేదని తెలియజేస్తున్నాను. ఆ విధంగా వివక్ష చూపినందువల్లే కాంగ్రెస్‌పార్టీ ప్రజలలో చిరకాలం నిలుస్తుంది. మీరు అటువంటి వివక్ష చూపించారు కనుకనే మీ పార్టీ అధికారానికి దూరం అయ్యింది. ఈ విషయాన్ని మరొకసారి మీకు చెబుతున్నాను. ప్రజలకు సంబంధించిన విషయాలలో కాంగ్రెస్ పార్టీయా లేక తెలుగుదేశం పార్టీయా అన్నది ఎన్నడూఈ ప్రభుత్వం చూడలేదని మనవిచేస్తున్నాను. కండబలం, నోటిబలం ఇలాంటి వివక్షలన్నీ గతంలో మీరు చూపించారు. మీ అభిప్రాయాలను పత్రికలను అడ్డం పెట్టుకొని వాటి ద్వారా ప్రజలపై రుద్ది

తద్వారా ప్రజాభిప్రాయాలను మార్చేస్తామన్నది మానుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను. అది సాధ్యం కాదని, ఏవో అవాస్తవాలు చెప్పినప్పుడు ప్రజలు ఏదో రెండు, మూడు సార్లు గమనిస్తారు తప్ప అనేక సార్లు మీరు ప్రజల అభిప్రాయాలను మలిచేటట్లుగా వారిని ఇంజెక్ట్ చేసేటట్లుగా చేయడం అనేది, ప్రజల అభిప్రాయాలను మార్చగలమనుకోవడం సాధ్యం కాదని అది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని గుర్తుచేస్తున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చినతరువాత అమలుచేస్తున్న పథకాలు బీదలకు అందుతున్నాయని వారు ఈ ప్రభుత్వం పట్ల ఆనందంతో వుంటే మీరు పత్రికల ద్వారాఅవాస్తవాలు రాయిస్తూ ప్రజలలో ఈ పార్టీ పట్ల ఉన్న అభిమానాన్ని తొలగించలేరని మనవి చేస్తున్నాను. గతంలో మీ ప్రభుత్వంలో బీదలకు అందవలసిన బియ్యాన్ని మోసుకెళ్లిన కార్యక్రమాలు చేశారు. అవి ప్రజలు, ప్రజాసంఘాలు , మీడియా వారు కూడా కళ్లారా చూశారు. ఈ ప్రభుత్వం గత ఏప్రిల్ తరువాత అమలుచేస్తున్న గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని రాష్ట్రంలోని పదమూడు జిల్లాలలో అమలుచేయడం జరుగుతున్నది. ఆ పథకానికి సంబంధించి ప్రజలకు సరఫరా చేస్తున్న బియ్యం గురించి ఎవరైనా, ఎక్కడైనా తింటున్నారని, లేకపోతే అమ్ముకుంటున్నారని ఆరోపణలు పత్రికలలో గాని ప్రజాసంఘాలలో గాని లేక ప్రతిపక్షాల ద్వారా గాని ఎక్కడైనా ఒక సంఘటన జరిగినట్లు చూపించమనండి. ఇంతకుమునుపు ఎంతో సమర్థవంతమైన పాలనఅందించామనిమీరు చెప్పారు. మీకు మీరు సమర్థవంతమైన పాలన అందించామని చెప్పుకుంటున్నారు. ఒకసారి ఆలోచించుకోండి. ఆనాడు మీ ప్రభుత్వంలో లారీలలో జెండాలు కట్టుకొని ప్రజలకు అందవలసిన బియ్యాన్ని కూడా మోసుకుపోతే అది సమర్థవంతమైన పాలనా అని నేను అడుగుతున్నాను.

మ.1.00

మీ యాటిట్యూడ్‌లో మార్పు రావాలని ఆశిస్తున్నాను. మీరు సమర్థవంతమైన పాలన ఇవ్వనందునే నాటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పట్టణ ప్రాంతాల ఎన్నికలలో గాని , తర్వాత రూరల్ ఎలక్షన్స్‌లో జరిగిన ఎన్నికలలో గాని ప్రజలు మాకు స్పష్టమైన తీర్పునిచ్చారు. ఆ తీర్పును కూడా మాకు మెజారిటి వచ్చింది, మాకు మెజారిటీ వచ్చిందని సంకలు గుద్దుకుంటున్నారు మీరు. ఎక్కడ వచ్చిందో చెప్పాలని కోరుతున్నాను. దీని వల్ల నష్టపోయేది మీరే. బలంగా వున్నామని చెబుతున్నారు, ఎక్కడున్నారో చెప్పండి. మీరు ఇదే స్థితిలో వుంటారో, లేక దిగజారి పోతారో మీరు ఆలోచన చేసుకోవాలి. మీ స్ట్రేటజీ మారాలి, మీ యాటిట్యూడ్ మారాలి. అది మారనంతవరకు మిమ్ములను ఎవ్వరూ రక్షించలేరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంగా పత్రికలను ప్రభుత్వం తరపున హృదయపూర్వకంగా వేడుకుంటున్నాను. నాకు ఒక స్వాతంత్ర్య సమరయోధుడు చెప్పారు, చాలా బాధ పడుతూ చెప్పారాయన. దయచేసి మీరెవ్వరూ అపార్థం చేసుకోకండి, మీకుగా మీరు ఆపాదించుకోకండి . ఆయన ఏమి చెప్పారంటే – ఈరాష్ట్రంలో కొన్ని పత్రికల యాజమాన్యాలు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని, ఆ లక్ష్య సాధనలో ప్రజలను నడిపించే దురాచారం ఈ రాష్ట్రంలో వచ్చింది, చాలా కష్టం , పత్రికలన్నవి ఒక పాలన పట్ల, ఒక సమాజంలో, ఒక వ్యవస్థలో వున్న లోపాలను ఎత్తిచూపే ప్రయత్నం చేయాలి, ప్రజల తరపున నిలబడాలి గాని ఆవిధంగా జరగడం లేదు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ఒక లక్ష్యం కోసం ప్రజలను వారి లక్ష్యం వైపు నడిపించే ప్రక్రియ జరుగుతోంది, ఇది చాలా ప్రమాదకర మైన పరిస్థితి అని ఆ స్వాతంత్ర్య సమరయోధుడు ఎంతో ఆవేదన చెందారు. నాకు కూడా అది నిజమేననిపించింది . ఒక సందర్భంలో ఒక యాజమాన్యానికి మంచి కనిపించింది, ఇంకొక సందర్భంలో చెడ్డగా కనిపిస్తోంది. ఈ పరిస్థితి ఎందుకు? దీన్ని ఎవరు రక్షిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఒకప్పు డు మద్యపాన నిషేధం గురించి ఒక యాజమాన్యం వ్రాసింది, మద్యపాన నిషేధం చాలా అవసరమని, పేదల బతుకులు కూలిపోతున్నాయని ఆనాడు

కాం(గెస్ (పభుత్వం వున్నపుడు (వాసింది. ఆ (పభుత్వాన్ని పడగొట్టిన తర్వాత , ఆ తర్వాత వచ్చిన (పభుత్వం మద్యాన్ని (పవేశపెడితే అదే ప(తికా యాజమాన్యం –సరైన సమయంలో సముచిత నిర్ణయమని (వాసింది .

(అంతరాయం )

ఒక స్పష్టమైన తమ లక్ష్యం కోసం (పజలను మభ్యపెట్టే (ప(కియ ఈ రాష్ట్రంలో కొనసాగుతోంది. ప(తికా యాజమాన్యాలను కోరుతున్నాను, దయచేసి ఇంతటి అ(పతిష్ట తేకండి, సమర్థ (పభుత్వాలను నిందించే విధంగా చేయకుండని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్ర (పభుత్వం ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకుంది. ఏ (పజలైతే మాకు అధికారం ఇచ్చారో, ఆ (పజల (పయోజనాల కోసం, వారి అవసరాలను తీర్చడం కోసం మా సర్వశక్తులొడ్డి (పయత్నం చేస్తాం . ఇది మా ధర్మంగా భావిస్తున్నాం, ఆ లక్ష్యం కోసమే చిత్తశుద్ధితో ఈ (పభుత్వం పని చేస్తుందని మనవి చేస్తున్నాను.

చాలా విషయాలు నేను చెప్పవలసివుంది. భూపంపిణీని వాళ్లు అపహాస్యం చేశారు. (పక్కన వున్న తమిళనాడు (పభుత్వం ఈరోజు భూపంపిణీ కార్య(కమం చేపట్టింది. చాలా సక్సెస్‌ఫుల్‌గా చేశారు. భూమికి సంబంధించి చర్చ కూడా వస్తోంది, అప్పుడు అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చు . భూపంపిణీ గురించి మేము సరైన నిర్ణయాలు తీసుకున్నామా, మీరు తీసుకున్నారో ఒకసారి ఆలోచించండి. పెద్ద ఎత్తున పట్టణాలలో బీదల కోసం అందమైన భవనాలను ఈనాడు కట్టిస్తున్నాం . మీరు పది సంవత్సరాల కాలంలో ఇలాంటి (పయత్నం చేశారా? ఆలోచించమని కోరుతున్నాను. ఈరోజు విశాఖపట్నంలో ఎయిర్‌పోర్టు (పక్క నుంచి వెళితే పెద్ద భవనాలు కనిపిస్తాయి. ఎవరి బిల్డింగులవి అనడిగితే, బీదల కోసం ఈ (పభుత్వం కట్టిన భవనాలు అవి. ఏ పట్టణం తీసుకున్నా సరే, శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా దగ్గర కట్టిన బిల్డింగులను తీసుకుంటే, రాజశేఖర్ రెడ్డి (పభుత్వం వచ్చిన తర్వాత బీదల కోసం ఆ (పాంతం ఎంపిక చేసి భవనాలు కట్టాం . ఈ విధంగా చేస్తున్న మేము పేదలకు వ్యతిరేకమా? పేదలకు మీరు వ్యతిరేకమా, మేము వ్యతిరేకమా? 3.20 లక్షల ఎకరాల భూమిని పంచాం . మేము ఈ భూమిని ఆకాశం నుంచి తీసుకరాలేదే? ఈ రాష్ట్రంలో అందుబాటులో వున్న భూమిని పది సంవత్సరాల నుంచి పంచకుండా పేదలను మీరు హింసిస్తే, ఈ (పభుత్వం వచ్చిన తర్వాత రాజశేఖర్ రెడ్డిగారి నిర్ణయం వల్ల భూపంపిణీ చేయడం జరిగింది. మేము పేదలకు వ్యతిరేకమా? మీరు ఎలా చెప్పగలుగుతున్నారు? మీరేదో ప(తికల వాళ్లతో మాట్లాడి (వాయిస్తే (పజలు దాన్ని నమ్ముతారా? (పయోజనం పొందిన వాళ్లు మళ్లీ ఈ (పభుత్వాన్ని వదలిపెడతారా? మీ ఆరోపణలకు మేము భయపడిపోవడం లేదు . (పజా సంక్షేమమే మా అంతిమ ధ్యేయం . వారి (పయోజనాల కోసం సర్వశక్తులొడ్డి పని చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సిపిఎం సభ్యులు ఒక విషయాన్ని లేవనెత్తారు. మా స్టాండ్ చాలా క్లియర్‌గా వుంది. లోతట్టు (పాంతాలలో ఇళ్లు కట్టే కార్య(కమం చేయమని ముఖ్యమం(తిగారు చెప్పడంలో ఉద్దేశ్యం అక్కడ (పాజెక్టులు కట్టడానికేనని అంటున్నారు. యస్, మేము ఆ (పాజెక్టును కడుతాం, కట్టితీరుతాం . ఈ రాష్ట్రంలో ఉండే లక్షలాది రైతాంగం కన్నీరు తుడవడం కోసం (పాజెక్టులు కట్టడమే మా విధానమని చెప్పాం . ఆ విషయం శాసనసభలో చెప్పాం, వెలుపల చెప్పాం, కేం(దానికి కూడా చెప్పాం . (పతిపక్షాలు అడిగినపుడు కూడా చెప్పాం . దాంట్లో వెనక్కి పోయే (పశ్నే లేదు. ఏవైనా చిన్నచిన్న ఇబ్బందులొస్తే పరిశీలించి చర్యలు తీసుకోవడానికి ఈ (పభుత్వం (పయత్నం చేస్తుంది. ఈ విషయంలో ఎవరు సలహాలు ఇచ్చినా వాటిని ఈ (పభుత్వం ఆహ్వానిస్తుంది, స్వీకరిస్తుంది . (పాజెక్టులను కట్టే మా (పయత్నాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. అడ్డుకున్నా సర్వశక్తులొడ్డి (పాజెక్టులు కట్టే (పయత్నం చేస్తాం, రైతాంగం అవసరాలు తీర్చడానికి (పభుత్వం కృషి చేస్తుంది. ఇళ్లు కట్టే కార్య(కమంలో గాని, వరదలు వచ్చిన సందర్భంలో గాని ఒక్క ఖమ్మం కు సంబంధించిన విషయమే

గాకుండా దీనికి సంబంధించి ఒక సరైన పద్ధతిలో ప్రభుత్వ ఆలోచన సాగుతోందని మనవి చేస్తున్నాను. లోతట్టు ప్రాంతాలలో ఇళ్లు కట్టి వారిని కష్టాలకు గురి చేస్తామా? సునామి వచ్చినపుడు మత్స్యకారుల కోసం యూనిట్ కాస్ట్ రూ. 40 వేలు శాంక్షన్ చేస్తే , ఆనాడు లోతట్టు ప్రాంతాలలో కట్టడానికి మేము అంగీకరించలేదు. చాలా మంది శాసనసభ్యులు అక్కడ స్థలం లేకపోతే, లోతట్టు ప్రాంతంలో కట్టాలని కోరితే భూమి సేకరించడానికి మాత్రమే అవకాశం ఇచ్చామే తప్ప అంగీకరించలేదు. అటు గోదావరి ప్రాంతం అయినా ఇతర ప్రాంతాలైనా, సముద్రం ఒడ్డు అయినా పర్మనెంటుగా వారికి నష్టం కలిగించే చర్యలు ప్రభుత్వం తీసుకోకూడదనే విశాల దృక్పథంతో నిర్ణయం తీసుకున్నాం . రెండో విషయం ఏమంటే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వివాదం లేదు. మాస్టాండ్ చాలా క్లియర్‌గా వుంది. ఆ ప్రాజెక్టును కట్టితీరుతాం . దానికి సంబంధించి మీరు లేవనెత్తిన చిన్నచిన్న అంశాలను టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఎప్పటికపుడు పరిశీలన చేస్తారు, దానికి అనుగుణంగా ప్రభుత్వం స్పందిస్తుందని మనవి చేస్తున్నాను.

అలాగే సహాయం గురించి అడిగారు. జాతీయ విపత్తుగా దీన్ని ప్రకటించాలని మీరు కోరారు. మేము కూడా కోరాం . రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినపుడు దీన్ని జాతీయ విపత్తు క్రింద ప్రకటించి ఆదుకోవాలని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని పరిశీలిస్తోంది. ఇప్పుడు దానికి ప్రత్యేకంగా ఒక తీర్మానం అవసరం లేదు. ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికే కేంద్రానికి విజ్ఞప్తి చేశారు, ప్రధానమంత్రిగారికి కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. మృతుల కుటుంబాలకు రూ. 3 లక్షల పరిహారం ఇవ్వాలనే సూచన చేశారు. ఇప్పటికే అర్హత వున్న వారికి ఆపద్బంధు పథకం క్రింద రూ. 50 వేలు ఇచ్చే ఏర్పాటు చేశాం . అర్హత లేని వారికి సిఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఇచ్చే ఏర్పాటు చేశాం . కేంద్రం ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద లక్ష రూపాయలు ప్రకటించడం జరిగింది. ప్రతి కుటుంబానికి రూ. 1.50 లక్షలు ఇప్పటికి ప్రభుత్వం ప్రకటించి సహాయం క్రింద అందిస్తోందని మనవి చేస్తున్నాను. ఇళ్లు కోల్పోయిన వారిని దృష్టిలో ఉంచుకుని నాలుగు లక్షల ఇళ్లకు సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం . ఐఏవై నార్మ్స్ ప్రకారం అందరికీ ఇళ్లు కట్టించాలనే విశాల భావంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. మేము తీసుకున్న ఈ నిర్ణయాలను మీరంతా సమర్థించాలని, దీనికి సహకరించాలని, పని చేసే ప్రభుత్వ యంత్రాంగాన్ని నీరు కార్చొద్దని మనవి చేస్తున్నాను. నిన్నటి వరకు పని చేసిన ఉద్యోగులు సమర్థులు, మీరు పోయి మేము వచ్చిన తర్వాత కూడా పని చేస్తున్న ఆ ఉద్యోగే పనికి మాలిన వారన్నట్లుగా మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఉద్యోగుల మీద ప్రజలను ఉసిగొల్పే ఒక ప్రక్రియను మీరు గత పది సంవత్సరాల నుంచి అవలంబించారు. దాని వల్ల ఉద్యోగులందరూ ప్రజలకు శత్రువులనే భావనను మీరు ఎస్టాబ్లిష్ చేశారు. అది తప్పని మనవి చేస్తున్నాను. చాలా మంది అధికారులను నేను అడిగాను. ఏమయ్యా, ప్రధాన ప్రతిపక్షం వాళ్లు ఆవిధంగా అంటున్నారు, మీరేమంటారంటే, వారు చెప్పారు – అయ్యా, ఏమి చెప్పమంటారు, ఆ తొమ్మిది సంవత్సరాలలో మేము పని చేసే అవసరం లేకుండా పోయింది . కాకి లెక్కలతో కాగితాలు ఇస్తే సరిపోతుంది, ఆ మేరకే మమ్ములను ఆ ప్రభుత్వం ఉపయోగించుకుందని, నిజమైన పని ఈనాడు జరుగుతోందని అన్నారు. ఇన్ని లక్షల ఇళ్లు, కార్యక్రమాలు చేపట్టారు, ఎలా సాధ్యమవుతుందని ఈ శాసనసభలో మీరంతా అన్నారు . ఈనాడు ఏవిధంగా మేము చెప్పినవన్నీ సాధ్యమవుతున్నాయో దయచేసి ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. పని చేయించుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి ఒక స్ట్రేటజీ వుంది. ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే . వారిని భాగస్వాములను చేసి, నమ్మకంతో వారిని ముందుకు నడిపించే అలవాటు కాంగ్రెస్ పార్టీకి వుంది. అందుచేతే ఇంత పెద్ద ప్రాజెక్టులు, పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం అమలు చేస్తోందని మనవి చేస్తున్నాను.

మీ చుట్టూ గిరిగీసుకొని అప్పుడున్న అధికారులు బాగా పని చేశారు, ఇప్పుడు పని చేయడం లేదని అంటున్నారు. ఇప్పుడున్న యంత్రాంగం సక్సెస్‌ఫుల్‌గా పని చేస్తుంది. ఈ యంత్రాంగానికి గట్టిగా సపోర్టు చేస్తాము. ఎక్కడైన ఒక వ్యక్తి తన బాధ్యతలు నిర్వర్తించే విషయంలో తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకుంటాము. దానిలో ఈ ప్రభుత్వం వెనుకంజ వేయదు. అటువంటి వాటిని ప్రతిపక్షం వారు కాని, పాలక పక్షం వారు కాని ఇతర పక్షాల వారుకాని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, వాటిని అణిచివేసి, నిరోధించే కార్యక్రమం చేస్తుంది. ఇతరత్రా డిమాండ్సున్నాయి. ఆపదలు వచ్చే అవకాశం కలిగిన రాష్ట్రంగా దీనికి కొన్ని ఆలోచనలు చేయాలని మేము ఆలోచన చేస్తున్నాము. ఇటువంటి విపత్తులు వచ్చినప్పుడు తక్షణం యంత్రాంగానికి అవసరమైన వాటిని ఆ ప్రాంతంలో రెస్టోర్ చేయడానికి అవసరమైన ఎక్విప్‌మెంట్ పెట్టడానికి ఒక ప్రాజెక్ట్ తయారుచేశాము. కేంద్ర ప్రభుత్వంతో కాని, వరల్డ్ బ్యాంకు సపోర్టు కాని తీసుకొని విపత్తు వచ్చిన సమయంలో ఈ ఎక్విప్‌మెంట్ ఉంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇటువంటి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ముందుకు సాగుతుంది. రైతాంగానికి ఇప్పటికే 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందుబాటులో పెట్టారు. షార్ట్ డ్యూరేషన్‌కు అవసరమైన విత్తనాలను రైతులు తీసుకువెళ్లారు. ఆ కార్యక్రమం సాగుతుంది. అన్ని డిపార్టుమెంట్సు వారు అని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. నేషనల్ కెలామిటీ క్రింద ప్రకటించమని కోరినా, వారి నిర్ణయం తరువాత వచ్చినా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సహకారాన్ని తీసుకున్న తరువాత పర్మినెంట్ రెస్టోరేషన్ కోసం ఫ్యూచర్‌లో నిరోధించడానికి చేసే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. రాజారావుగారు మట్టి కూలిపోవడం వల్ల కొన్ని కుటుంబాలు క్రింద ఉన్నాయి. అలాంటి వారిని గుర్తించనందువల్ల, పోస్టుమార్టమ్ చేయనందువల్ల ప్రధానమంత్రి ఇచ్చిన రిలీఫ్ అందలేదని, దానిని ఇస్తారా, లేదా? అని అడిగారు. వారిని తప్పనిసరిగా గుర్తించమని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఇటువంటి వారికి ప్రయోజనకరంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. విశాఖపట్టణం, విజయనగరం ప్రాంతాలలో కొలాప్స్ వల్ల వచ్చిన వారి స్థలం ఐడెంటిఫై చేసి ఇళ్లు నిర్మించే కార్యక్రమం త్వరితగతిన ఒక ప్యాకేజిని ఏర్పాటు చేశాము. ఇసుకమేటలు వేసిన ప్రాంతాలలో జాతీయ ఉపాధి హామీ పథకం గురించి 13 జిల్లాల్లో ఈ పథకాన్ని ఇండివిడ్యువల్సుకు వర్తించే కార్యక్రమం జరుగుతుంది. ఎన్నో రకాల స్కీమ్స్‌ను అడాప్ట్ చేసి వాటిని ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేస్తాము. ఇంకా ఇద్దరు, ముగ్గురు మంత్రులున్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో , ఇరిగేషన్ మంత్రిగారు, వ్యవసాయ శాఖామంత్రిగారు ఇంకా కొన్ని వివరాలు చెబుతారు. నేను ఇంకా క్లారిఫికేషన్సు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ చర్చకు సమాధానం ఇవ్వడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, రెవిన్యూ మినిస్టరుగారు ప్రజలకు ఉన్న ఇబ్బందులను, ప్రభుత్వం తీసుకున్న, తీసుకుంటున్న, తీసుకోబోతున్న చర్యల గురించి చాలా స్పష్టంగా చెప్పారు. వ్యవసాయం గురించి ఒకటి, రెండు విషయాలు యాడ్ చేయదలచుకున్నాను. ఇప్పటికే 65,700 క్వింటాల్సు విత్తనాన్ని ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పంట పెట్టుకోవడానికి కావలసిన విత్తనాలను ఉంచడం జరిగింది. ఇప్పటికే రైతులు చాలా చోట్ల ఆ విత్తనం తీసుకొని నర్సరీలు వేసుకోవడం, విత్తే ప్రయత్నం చేశారు. వరికి విత్తనాలు

సబ్సిడీతో ఇవ్వడం చాలా అరుదు. ఈ సంవత్సరం వరదలు వచ్చినప్పుడు వరికి 50 శాతం సబ్సిడీతో ఈ ప్రభుత్వం ఇస్తుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

గతంలో అటువంటి విపత్తు వచ్చినప్పుడు గత ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఇచ్చి వదలివేసేది. ఇన్‌పుట్ సబ్సిడీ నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకునేది. మొదటిసారిగా రైతాంగానికి 50 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వడం, నీటిలో మునిగిపోయి పంట కోల్పోయిన ప్రతి ఎకరానికి ఇన్‌పుట్ సబ్సిడీ రెండూ రైతాంగానికి ఇవ్వడం రాష్ట్ర చరిత్రలోనే మా ప్రభుత్వం మొదటిసారిగా ఇస్తుంది. పాడీ 50 శాతం సబ్సిడీతో ఒక హెక్టారుకు రు.600 ఖరీదు అయితే రు.300 సబ్సిడీ ఇస్తున్నాము. ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రు.1875లు మొత్తం వెరసి ఒక హెక్టారుకు రు.2175 ఇస్తున్నాము. సన్‌ఫ్లవర్‌కు రు.525 సబ్సిడీ, రు.1575 ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం రు.2100 ఇస్తున్నాము. లెట్ మి నాట్ గో ఇన్ టు ఆల్ దోజ్ డీటెయిల్స్. గతంలో ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ కంటే 25 శాతం అదనంగా ఈరాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం ఇస్తుంది. మేము ఇన్‌పుట్ సబ్సిడీ కూడా పెంచాము. ఇప్పటికే శ్రీకాకుళం, వెస్ట్ గోదావరి మిగిలిన అనేక జిల్లాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ, సీడ్ అందుబాటులో ఉంచాము. గౌరవ సభ్యులు కొంతమంది ఫ్రీగా విత్తనాలు ఇవ్వమని, కొంతమంది 90 శాతం సబ్సిడీతో ఇవ్వమని డిమాండ్ చేశారు. కొంతమంది యూరియా ఫ్రీగా ఇవ్వమని అన్నారు. మీరు అడిగిన మాదిరిగా అయితే విత్తనాలు రు.600, యూరియా రు.500 మొత్తం కలిపి రు.1100 మాత్రమే అవుతుంది. దానికంటే అదనంగా రు.2150 ఇస్తున్నాము. వారు డిమాండ్ చేసిన దాని కంటే రు.1000 అదనంగా ఇస్తున్నామనేది గమనించాలి. 10వ తేదీ స్పెషల్ ఎస్ఎల్‌బిసి సమావేశం ఏర్పాటు చేసి రైతులందరికీ రుణాలు ఇవ్వాలి. రీ షెడ్యూల్ చేయాలి. వాళ్లకు ఆ లిమిట్సు కూడా ఎన్‌హాన్స్ చేయాలి. ఈ రుణాల రీసెటిల్‌మెంట్ జరగాలి. క్రాప్‌లోన్స్ , షార్ట్‌టర్మ్ లోన్సును లాంగ్‌టర్మ్ లోన్సుగా కన్‌వర్ట్ చేయాలనే విషయాలు స్పెషల్ ఎస్ఎల్‌బిసిలో 10వ తేదిన నిర్ణయించాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు నిర్ణయించడమే కాకుండా , వారిని ఒప్పించి ప్రతి జిల్లా కలెక్టరుకు ఆదేశాలు జారీ చేసి 20వ తేది లోపల ప్రతి జిల్లాలో ఒక స్పెషల్‌డిసిసి మీటింగ్ పెట్టాలని నిర్ణయించింది.

మ. 1.20

డిస్ట్రిక్ట్ లెవెల్‌లో బ్యాంకర్స్ మీటింగ్ పెట్టి ఇవన్నీ కూడా అమలుపరచాలని అన్ని జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేకమైన సమావేశాలు పెట్టారు. రైతులందరికీ అప్పులిచ్చే విషయంలో, రీషెడ్యూల్ చేసే విషయంలో అది అమలవుతుందని ఈ సందర్భంగా గౌరవసభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. ఫర్ ది ఫస్ట్ టైం ఆర్.బి.ఐ గైడ్‌లైన్స్ ఉన్నాయి. సర్వం కోల్పోయినటువంటి వారికి కన్జంప్షన్ లోన్ వెయ్యి రూపాయలు ఏ విధమైన పూచీ లేకుండా ఇవ్వడానికి అవకాశం ఉంది. అటువంటి కన్జంప్షన్ లోన్ ఏ ఒక్క చోట ఈ రాష్ట్రంలో ఇచ్చిన దాఖలాలు లేవు. అవసరమున్న ప్రతి ఒక్కరికీ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో బ్యాంక్స్ ఇచ్చే దిశలో ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అది అమలుపరుస్తున్నామని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అదే విధంగా వడ్డీ మాఫి గురించి అడుగుతున్నారు. యాక్చువల్‌గా ఈ వరదలు రాకుండా ఉన్నట్లయితే, గౌరవముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లవలసిన అవసరం ఉంది. ప్రత్యేక ప్యాకేజ్ వచ్చే అవకాశం ఉంది. వరదలవల్ల ఆలస్యం అయ్యింది. ఆత్మహత్యలు చేసుకున్న రైతులు ఎవరైతే ఉన్నారో, ఏ ఏ జిల్లాలో వీరు ఉన్నారో, ఆ జిల్లాలను గుర్తించి, వారికి వడ్డీ మాఫి చేస్తామనే నిర్ణయం తీసుకున్నాము. ఆ ప్యాకేజ్ వస్తుందని

గౌరవసభ్యులు గుర్తుంచుకోవాలి. మరో ముఖ్యమైన విషయం. బాగా ఆలస్యం అయ్యింది. మళ్లీ రబీకి ఇబ్బంది కాకుండా, చలి వస్తే దిగుబడి కూడా తగ్గిపోతుంది కాబట్టి షార్ట్ డ్యూరేషన్ వెరైటీస్ అనేటువంటివి గోదావరి ఏరియాలో లేకుండా పోతే నిజామాబాద్ నుండి వరి విత్తనాలు తీసుకెళ్లి రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఇదే కాకుండా, గౌరవసభ్యులకు ఒక సంతోషకరమైన విషయాన్ని చెబుతున్నాను. మన దగ్గర స్వర్ణ అనే వెరైటీ ఉంది. That is the most popular variety in the entire country. దానికి నాలుగైదు రోజులు నీళ్లలో మునిగిపోయినా తట్టుకునే స్వభావం ఉంది. ఈరోజు పది, పదిహేను రోజులు నీళ్లల్లో మునిగిపోతే వరి పాడవుతుంది. దానినుండి తట్టుకునే శక్తి ఉన్నటువంటిది, ఫిలిప్పైన్స్‌లో ఉన్నటువంటి ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్స్‌టిట్యూట్ ..... మొన్ననే ఆస్ట్రేలియాలో మీటింగ్ జరిగినప్పుడు ఒక కొత్త వెరైటీ విత్తనాలను తీసుకొచ్చారు. ఈరోజు సాయంత్రం గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా రిలీజ్ చేయిస్తున్నాము. ఆ వంగడాన్ని ముంపుకు గురైన ప్రాంతాలలో వేసినట్లయితే పది, పదిహేను రోజులు నీటిలో మునిగినా నష్టం లేకుండా యథాప్రకారం ఈల్డ్ వస్తుంది. అధ్యక్షా! ఈరోజు దాదాపు 5 లక్షల ఎకరాలు మునిగిపోయింది. ప్రతి ఎకరంలో కూడా మళ్లీ పంట వేయించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఇప్పటికే ఎక్కడైతే నీళ్లు అంతా రిసీడ్ అయ్యాయో అక్కడ మళ్లీ పంటలు పెట్టుకునే ప్రయత్నంలో రైతులున్నారు. వాళ్లకు కావలసిన ఇన్‌పుట్ సబ్సిడీ, విత్తనాలు, ఎరువులు అదే విధంగా అప్పులు ఇప్పించే ప్రయత్నాలు చేస్తున్నాము. ఆ అయిదు లక్షల ఎకరాలలో ఏ ఒక్క ఎకరంలో కూడా బీడు లేకుండా పూర్తిగా మళ్లీ వాళ్లు పంట వేసుకునే ఏర్పాటును ఈ ప్రభుత్వం చేస్తుందనే హామీని ఈ సభ ద్వారా రైతాంగానికి మనవిచేస్తున్నాను. ఏదేమైనా ఈ విషయాన్ని రాజకీయం చేయడం దురదృష్టకరం. నేను మీ అనుమతితో మళ్లీ రేపో ఎల్లుండో ఒక స్టేట్‌మెంట్ చెయ్యదలచుకున్నాను. అప్పుడు పూర్తి వివరాలు చెబుతాను. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ప్రత్యేకమైన విషయాన్ని గుర్తుచేశారు. కరకట్టలు గురించి ప్రధాన ప్రతిపక్షనాయకులు గంటన్నర మాట్లాడితే మీరు దాని గురించి ప్రస్తావన తీసుకురాలేదని. మళ్లీ దానికి అదే ప్రతిపక్షనాయకులు లేచి వివరణ ఇచ్చారు. మీరు రికార్డ్ చూడండి. ఇముందే నేను హెచ్చరిక ఇచ్చాను, పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పాను, ఇసుక బస్తాలు పెట్టమని చెప్పాను అని అంటున్నారు. 9 సంవత్సరాలు వారు అధికారంలో ఉండి ఇసుక బస్తాలు పెట్టలేదు అని అంటున్నారే వారి బుద్ధులన్నీ కూడా ఇంకుడు గుంతల బుద్ధులేనా? వారి బుద్ధులన్నీ ఇసుక బస్తాల బుద్ధులేనా? 9 సంవత్సరాలు అధికారంలో ఉండి 54 వేల కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నుండి అప్పుతీసుకున్నారు. ముష్టి 350 కోట్ల రూపాయలు పెట్టి కరకట్టలు ఎందుకు బాగుచెయ్యలేకపోయారని అడుగుతున్నాను? దానికి వారు సమాధానం చెప్పకుండా ఇసుక బస్తాలు వెయ్యలేదని అంటున్నారు. 350 కోట్ల రూపాయలతో కరకట్టలు రిపేర్ చెయ్యదలచుకున్నాము. 6వ తేదీ ఆస్ట్రేలియాకు వెళ్లేముందు నేను ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఆరోజు భారీ వర్షాలతో రెండు లక్షల ఎకరాలు నీళ్లలో మునిగిపోయింది, ఒక కోటి ఎకరానికి వర్షం వల్ల ఉపయోగం కలిగింది. దీని వల్ల లాభమా నష్టమా అని పత్రికా విలేఖరులు అడిగినప్పుడు ఒక కోటి ఎకరానికి లాభం జరిగిందని చెప్పాను. రెండు లక్షల ఎకరాలు నీటిలో మునిగి ఉంది, ఇంతకంటే వర్షం ఎక్కువ రాకుండా ఉంటే, నీళ్లు రెండు, మూడు రోజులలో వెళ్లిపోతే ఆ నష్టం ఎక్కువగా ఉండకపోవచ్చు, అది ఎంతవరకు రివైవ్ అవుతుందో రెండు, మూడు రోజులలో రిపోర్ట్ వస్తుంది అని అన్నాము. వీళ్లు కరకట్టలు సరిగ్గా చెయ్యలేనటువంటి ఆ పాపపుణ్యమే ఆ కరకట్టలు తెగిపోవడం, రైతుల యొక్క జీవితాలను గుల్ల చేసిన పరిస్థితి వచ్చింది అంటే ఆ పాపం వారిదే, ఆ పాపం పట్టి పీడిస్తుందనే విషయాన్ని వారుగుర్తుచేసుకోవాలి. ఏదేమైనా the most responsible Government ఇది. ఈరోజు మనందరికీ సమాన బాధ్యతలున్నాయి. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా కూడా వారిని ఆదుకోడానికి ఈ ప్రభుత్వం తయారుగా ఉంది. దీని ద్వారా కూడా ఇంకా బుద్ధి రాలేదు వాళ్లకి. ఒకసారి మొట్టికాయ వేస్తే, గొప్పి కడితే మనిషికి బుద్ధి రావాలి. ఇవతల పళ్లు ఊడాయి, మొత్తం పళ్లన్నీ

ఊడినా ఇంకా బుద్ధి రాలేదు. దీని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సరైనది కాదు. ముంపుకు గురైన ప్రజలను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం తయారుగా ఉంది. రైతలందరూ ధైర్యంగా ఉండాలని, ఎవరూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని కోరుతున్నాను. వీళ్లు రాజకీయ లబ్ధి కోసం రైతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. రాజశ ఖరరెడ్డి గారి ప్రభుత్వం మీద రైతులకు నమ్మకం ఉంది. రైతులందరూ ధైర్యంగా ఉంటారని ప్రతి ఎకరంలో కూడా పంట పండించేందుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొకసారి గుర్తుచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మ.1.30

మిస్టర్ స్పీకర్: చంద్ర బాబు నాయుడుగారూ, ఒక్క నిమిషం మీరు కూర్చోండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

జనార్థనరెడ్డిగారూ, దయచేసి కూర్చోండి. అగ్రికల్చర్ మినిస్టర్‌గారు

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: మీరు కూర్చోండి. దయచేసి కూర్చోండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి మీరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: మేము మాట్లాడాలంటే మీరు కూర్చోవాలి. మీరు రచ్చపెట్టడానికే అసెంబ్లీకి వస్తున్నారు. మైక్ దొరికితే మాట్లాడరు మీరు.

మిస్టర్ స్పీకర్: వ్యవసాయ శాఖమంత్రిగారు రిప్లై ఇస్తారు, మీరు కూర్చోండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: స్పీకర్ సర్, ఇది చాలా ఇంపార్టెంట్ డిబేట్ అధ్యక్షా. రాష్ట్రంలో గత ఇరవై సంవత్సరాలుగా అనగా 1986 తరువాత చాలా పెద్దఎత్తున రాష్ట్రం మొత్తం మీద అటు కృష్ణా, ఇటు గోదావరి నదుల వరదల మూలంగా చాలా ప్రాంతాలు ముంపుకు గురైన తరువాత ప్రజానీకానికి అనేక రకాలైన బాధలు, ఇబ్బందులు, సమస్యలు వచ్చిన సందర్భంలో శాసనసభలో చర్చించి వాటికి ఏదైనా పరిష్కార మార్గాలను కనుగొనడానికి జరుగుతున్న చర్చ ఇది. మేము ప్రతిపక్షంలో ఉన్నాము. మాకు ఉన్న అనుభవంతో మా దృష్టికి వచ్చిన విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశాం . తప్పనిసరిగా విమర్శించే హక్కు మాకు ప్రతిపక్షంగా ఉంది కనుక విమర్శించాము. జవాబు వారు చెప్పుకోవచ్చు. కాదు ఈ విధంగా మంచి పనిచేశామని చెప్పుకోండి. మంత్రిగారు ఒక వైపు తుపాను వస్తుందని తెలిసి, వచ్చిన తరువాత కూడా విదేశాలకు అనగా ఆస్ట్రేలియాకు వెళ్లి వచ్చారు. ఇప్పుడు సభలో కూర్చొని మాట్లాడుతున్నారు. ఇక్కడ బ్రహ్మాండంగా ఏర్పాట్లు జరిగాయని, బ్రహ్మాండంగా చేశామని, అసలు మీకు బుద్ధి లేదు, అసలు ముష్టి మూడు వందల కోట్లు అంటున్నారు. వీరికి ఎన్ని వందల కోట్లు అయినా ముష్టి లెక్కన కన్పిస్తున్నాయి. ముష్టి మూడు వందల కోట్లు. మీరు అసలు బుద్ధి లేకుండా పనిచేస్తున్నారు అని మాట్లాడినప్పుడు మీరు

మందలించాలి అధ్యక్షా. You must protect not only our interests. మా ఇంటరెస్ట్, మమ్మల్ని కాదు. సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత. ఎంత పెద్ద వ్యక్తి అయినా సరే మందలించవలసిన బాధ్యత మీకు ఉంది. మేము అది గుర్తు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఈ సభలో ఉంది. అందులో సభా నాయకుడిగా ముఖ్యమంత్రిగారైనా వారిని మందలించాలి. అది వదిలిపెట్టేసి మంత్రిగా తన బాధ్యతలను సరిగా నిర్వహించజాలనటువంటి వ్యక్తి, ఆస్ట్రేలియాలో పండుకొన్నటువంటి వ్యక్తి, ఈవేళ ఇంత జరుగుతూ ఉంటే, ఇక్కడ కూర్చొని, మేమేదైనా సజెషన్స్ ఇస్తే మీరు తీసుకోండి. లేదంటే మీరు disagree అవుతారు. ఎవరైనా అలా చేస్తారు. లేదా మీరు బ్రహ్మాండంగా చేసి ఉంటే చెప్పుకోడానికి మీరు అవకాశం ఇస్తూనే ఉన్నారు. అది వదలిపెట్టి ఎదురు దాడి చేయడం ఏమిటండీ? వారు ప్రతిపక్ష నాయకునిగా ఊరురూ వెళ్లి వచ్చారు. వారికున్న అనుభవం వారు చెబుతున్నారు. మాకు ఉన్న అనుభవం మేము చెబుతున్నాం . ప్రసార సాధనాలు కానివ్వండి, పత్రికలు కానివ్వండి, ఎవరైనా కానివ్వండి. మీరు పత్రికలు చదవరు. ప్రసార సాధనాలనైతే అవి మావి కావని విమర్శిస్తున్నారు. ప్రతిపక్షాలనైతే మాకు బుద్ధి లేదని మాట్లాడుతున్నారు. ఇంక ఎవరు చెప్పాలండి వీరికి. ఎవరు చెబితే మీరు జవాబు చెబుతారు. ఈ విధంగా మాట్లాడడం చాలా పొరపాటు. ఆయన అపాలజీ చెప్పాలి. ఆయనకు సంస్కారం ఉన్నట్లయితే ఆ మాటను వెనక్కి తీసుకోవాలి. ఈ విధంగా కించపరిచే విధంగా మాట్లాడిన దానికి ఆయన ఖచ్చితంగా క్షమాపణ చెప్పాలి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, నేను ఒకటి కోరుతున్నాను. వీరు చాలా బుద్ధిమంతులుగా మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి. దయచేసి మీరు కూర్చోండి. నేను వారిని అడుగుతాను.

(టిడిపి సభ్యులు సర్వశ్రీ దయాకరరావు, పి.కేశవ్, గంటా శ్రీనివాసరావు, డా.జనార్ధనరెడ్డి, సాయన్న తదితరులు పోడియంవైపు దూసుకవచ్చారు.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ః I will set the issue in order. మీరు మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. మీరు మీ సీట్లలో కూర్చొంటేనే కదా ఇష్యూ సెటిలవుతుంది. First go back to your seats. మీరు మొదట మీ సీట్లకు వెళ్లాలి. జనార్ధనరెడ్డిగారూ, బలరామ్‌గారూ మీరు దయచేసి కూర్చోండి. చంద్రబాబు నాయుడుగారూ మీరు మాట్లాడండి.

మ. 1.40

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చాలా బాధాకరమైన విషయం . తమరు హౌస్‌లో లేరు. మీరు పేనల్ స్పీకర్‌గా నియమించిన వారు హౌస్‌ను ఏవిధంగా కండక్ట్ చేయాలో కొంచెం మీరు చెప్పాలి అధ్యక్షా. నేను ఎంతో ఆవేదనతో వాస్తవాలను చెబుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ . మొన్ననే కంప్లీట్ చేయాలని మిమ్ములను కోరాము. అది ఈరోజు కంప్లీట్ చేస్తామని హామీ యిచ్చారు. ఈ హౌస్‌లో ఎంత బాధ్యతారహితంగా వున్నారో మీరే ఆలోచించండి అధ్యక్షా. వరదలు వస్తూ వుంటే ఒక మంత్రి ' ఈ వరదల వల్ల నష్టం లేదు. వ్యవసాయానికి లాభమే ' అని చెప్పి ఆస్ట్రేలియాకు వెళ్లారు. అదే మంత్రి గారు యిక్కడికి వచ్చి

ప్రతిపక్షాన్ని పట్టుకొని ' బుద్ధి లేదు' అని మాట్లాడితే , దానికి ముఖ్యమంత్రి పకపకా నవ్వుతే ఎంత హ్యుమిలియేషన్? ఇప్పుడు కూడా చూడండి అధ్యక్షా, మేము యిక్కడ, ఈ శాసనసభలో వారు ఎంత హ్యుమిలియేట్ చేసినా, ఎంత ఎగతాళి చేసినా ప్రజల కోసం పడుతున్నాము.

( కాంగ్రెస్ పార్టీ నుండి ' ఆహా, ఓహో ' అంటూ వ్యంగ్యోక్తులు ')

నాకు ఏమీ బాధ లేదు. వరదలు వస్తే వారు ఆస్ట్రేలియా వెళ్లారు. ముఖ్యమంత్రిగారు గెస్ట్ హౌస్‌కే పరిమితమవుతారు. మండల్ హెడ్‌క్వార్టర్స్‌కే పరిమితం అవుతారు. మేము ఎనిమిది రోజులు పడవల మీద, రోడ్ల మీద, ట్రాక్టర్ల మీద, కాలి నడకన తిరిగాము. ఇంటింటికి వెళ్లి పరామర్శించి వచ్చాము. వారి బాధలను గురించి మీకు చెబుదామంటే మీరు పేపర్లలో వస్తే చదవరు. ఎవరు చెప్పాలి వీరి ఈతి బాధలు? మేము చెబుతూ వుంటే మాపై ఎదురు దాడి చేసి మా నోళ్లు మూయిస్తారు. ' మీకు బుద్ధి లేదు. మీకు అదయింది, యిదయింది. అయినా మీకు బుద్ధి రాలేదు' అంటూ మాట్లాడతారు. మీరు ఏమన్నా మేము పడి వుండాలి. మేము ప్రజా సమస్యలను ప్రస్థావించగా మీరు ఎదురు దాడి చేస్తే మేము గమ్మున వుండాలి. మా స్థానంలో మీరు వుంటే మీరెలా ఫీల్ అవుతారో మీరే ఆలోచించండి. మేము ప్రజల కోసం యింకా ఎక్కువ తిట్లు పడమన్నా పడతాము. మేము గమ్మున వుంటే రెచ్చిపోయి తిట్టి, మేము ఒక మాట మాట్లాడితే హౌస్ ఎడ్జర్న్ చేసుకొని వెళ్లిపోతారు. ఇప్పుడు మధ్యాహ్నం 1. 40 అయింది. ఎప్పుడు ఎడ్జర్న్ చేసిపోతారో తెలియదు. కొన్ని ప్రజా సమస్యల విషయంలో మేము పట్టుపట్టి అయినా రెయిజ్ చేయాలి. అందులో కొన్నయినా గవర్నమెంట్ కన్సిడర్ చేస్తుంది. తమరు మానవతా దృక్పధంతో ఆలోచించండి. ఆ విధంగా కాకుండా 'ఏదో మందబలం వుంది కాబట్టి ఎగతాళి చేస్తాము, దౌర్జన్యం చేస్తాము. మీరు ఏమీ చేయలేరు' అనే ఆలోచన చేయవద్దని ఈ సభ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక ముఖ్యమంత్రిగా వుండే వ్యక్తి , బాధ్యత కలిగిన వ్యక్తి వారి మంత్రి ఆస్ట్రేలియా పోతే , వేరే వారు వచ్చేవరకు ఆయనను పుల్ అప్ చేయడమో, ఆయనను ఆరోజే రిమూవ్ చేయడమో చేసి వుండవలసింది. ఇది బాధ్యతా రాహిత్యం . అదే మంత్రి యిక్కడ ఎదురు దాడి చేయడం చాలా బాధాకరం . ముఖ్యమంత్రిగారూ, యిది ప్రజాస్వామ్యం . ఇది నియంత పాలన కాదు. మేము చాలా మందిని చూశాము. ఈ విధంగా చేస్తే హౌస్‌కు హుందాగా వుండదు. మీ మంత్రులను మీరు కంట్రోల్ చేయండి. ఈ సబ్జెక్ట్ ఈ రోజు క్లోజ్ చేద్దాము. ఈ విధంగా మా మీద ఎదురు దాడి చేసినంతమాత్రాన మీకు రాజకీయ ప్రయోజనం చేకూరుతుంది అనుకోవడం పొరబాటు. ఆ విధంగా రాజకీయ ప్రయోజనం చేకూరదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవలసిందిగా ముఖ్యమంత్రిని, మంత్రులను కోరుతున్నాను. అధ్యక్షా, సభా సాంప్రదాయాలను కాపాడవలసింది మీరు. ఇక్కడ మంత్రులు కానీయండి, ముఖ్యమంత్రి కానీయండి, అపోజిషన్ లీడర్ కానీయండి ఎవరు నోరు జారినా, సభా సాంప్రదాయాలను తమరు కాపాడాలి. తమరు కంట్రోల్ చేయాలి. ఆ విధంగా కంట్రోల్ చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, నాకు అర్థం కావడం లేదు. నేనేదో ఆస్ట్రేలియాకు పోయి మహాపాపం చేసినట్లు వీరు మాట్లాడుతున్నారు. దీనికి సంబంధించి నేను ఒక స్టేట్‌మెంట్ కూడా యిస్తాను అధ్యక్షా. నేను అక్కడకు ఎందువల్ల వెళ్లిందీ, ముఖ్యమంత్రిగారు నన్ను ఎందుకు పంపించిందీ అన్ని విషయాలు చాలా క్లియర్‌గా చెబుతాను. నాకు యిబ్బంది లేదు.

( టిడిపి సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, దీనికి సంబంధించి రేపో, ఎల్లుండో స్టేట్‌మెంట్ కూడా చేస్తాను. అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. గవర్నమెంట్‌లో ఒక్క ముఖ్యమంత్రి మాత్రమే హీరో, మిగిలిన వారు జీరోలు అనే కాలం 2004 కి ముందే పోయింది.

( మంత్రిగారితో అపాలజీ చెప్పించవలసిందిగా టిడిపి సభ్యులు పట్టుపట్టసాగారు )

ఇది కాంగ్రెస్ ప్రభుత్వం . ఇది రాజశేఖర రెడ్డి ప్రభుత్వం . ముఖ్యమంత్రి నుండి గ్రామ స్థాయిలో వున్న వార్డ్ మెంబర్ వరకు , గ్రామ స్థాయి రిప్రజెంటేటివ్స్ వరకు వారి వారి స్థాయిలో బ్రహ్మాండమైన బాధ్యత కలిగిన ప్రభుత్వం యిది.

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి: ఛీఫ్ సెక్రటరీ మొదలుకొని విలేజ్ సెక్రటరీ వరకు ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తిస్తూ పని చేసే ప్రభుత్వం యిది. ప్రతి ఒక్కరితో పని చేయించే ప్రభుత్వం యిది.

( టిడిపి సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక విషయం గుర్తు చేస్తున్నాను. సింగనమల అనే గ్రామానికి ఆనాడు వున్న ముఖ్యమంత్రి వెళ్లి ఆ హైస్కూల్ రిజల్ట్ గురించి అడిగారు. హెడ్‌మాస్టర్ గారు 23 శాతం రిజల్ట్స్ వచ్చినట్లుగా చెప్పారు. ' ఏమయ్యా బుద్ధి వుందా? మేము మీకు జీతాలు యిస్తున్నది ఎందుకు? రిజల్ట్స్ 23 శాతం మాత్రమేనా' అని అడిగారు. ' సర్ మాకు లెక్కల టీచర్ లేరు. ఫెయిల్ అయిన వారంతా లెక్కల సబ్జెక్ట్ లోనే ఫెయిల్ అయినారు' అని హెడ్ మాస్టర్ చెబితే ఆ నాటి ముఖ్యమంత్రి – పేరు చెబితే ఉలికిపడతారు కాబట్టి చెప్పను – 1998 లో వున్న ముఖ్మమంత్రి హెడ్ మాస్టర్‌ను కోపంగా తిట్టి సస్పెండ్ చేశారు. అతను చేసిన పాపమల్లా ' మాకు లెక్కల అయ్యవారు లేరు' అని చెప్పడం . అందుకు అతడిని సస్పెండ్ చేశారు. వీరు చేసిన ఫెయిల్యూర్స్‌కు విలేజ్ సెక్రటరీనో , ఒక అంగన్‌వాడీ వర్కర్‌నో బాధ్యులను చేసి వారిని సస్పెండ్ చేసేవారు ఆ విధంగా చేసే ప్రభుత్వం మాది కాదు, కాదు, కాదు . ఇది పట్టుదలతో పనిచేసే రాజశేఖర రెడ్డి మార్క్ ప్రభుత్వం . అధ్యక్షా, నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: వరదలు వచ్చినప్పుడు మీరు అక్కడికి పోయినారు. ఎట్లా పోయినారు? మీరు తెలుగుదేశం జండాలు పట్టుకొని పోయారు.

( కంటిన్యుయస్ యింటరప్షన్స్ )

మైకులు పెట్టుకొని వెళ్లారు. ప్రజలను రెచ్చగొట్టారు. ఎంఎల్‌ఏల మీద తిరుగుబాటు చేయండి అని అన్నారు. అధికారులు మీద తిరుగుబాటు చేయండని అన్నారు. అందువల్ల యిబ్బందుల్లో వున్న ప్రజల కష్టాలు తీరతాయా సర్ ?

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, ముగించండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: వారు రాజకీయ లబ్ది కోసం చేశారు. ఈరోజు నేనన్నదల్లా ' ఈ ప్రభుత్వం చేస్తున్నది మీకు కనబడడం లేదు. మీకు పచ్చ కామెర్లు వున్నాయి. మీ కళ్లు యిసుకబారి, మసకబారి పోయాయి. వారు దాదాపు 20, 30 గ్రామాలు తిరిగారు.

( ఇంటరప్షన్స్ )

తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏలు కూడా నా చేతిలో వున్నారు. తెలుగుదేశం జడ్‌పిటిసి సభ్యులు, సర్పంచ్‌లు వున్నారు. ప్రజలు యిబ్బందుల్లో వున్నప్పుడు రాజశేఖర రెడ్డి ప్రభుత్వం సరియైన సమయంలో సహాయం చేస్తూ వుందన్న విషయం వారు అర్థం చేసుకుంటున్నారు. మేము ఒకటే హామీ యిస్తున్నాము. ఇబ్బందుల్లో వున్న ప్రజలకు ఈ ప్రభుత్వం అన్ని విధాలా అందుబాటులో వుంటుంది.

( ఇంటరప్షన్స్ )

నేను ఏమి తప్పు అన్నాను? నేను అన్నదల్లా మూడు ఎలక్షన్స్‌లో మిమ్ములను ఓడించారు. ఇంకా మీలో మార్పు రాలేదు. దీనికి మీరు ఎందుకు బాధ పడతారు?

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి: ప్రజలు యిబ్బందులు పడుతూ వుంటే,మీరు తెలుగుదేశం జండాలు పట్టుకొని, రెండు వేళ్లు చూపించి .....

( ఇంటరప్షన్స్)

విజయోత్సాహం చూపుతున్నారా? ప్రజలు చచ్చిపోతూ వుంటే, పార్టీ ప్రచారాలు చేస్తారా?

MR. SPEAKER: During the course of your speech, you have used certain remarks which are highly objectionable.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: నాకు ఎటువంటి వుద్దేశాలు లేవు. ప్రజాస్వామ్యం మీద, ఈ సభ మీద పూర్తి గౌరవం వున్న వాడిని. నేను మాట్లాడిన పదాలు ఎవరికైనా నొప్పి కలిగించి వుంటే , అది నా వుద్దేశం కానే కాదనే విషయం స్పష్టం చేస్తున్నాను.

MR. SPEAKER: Please go back to your seats.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు )

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వర్షాకాల సమావేశం మొదటి రోజే ఈ చర్చ కావాలని కోరితే , ఆరోజు రకరకాల మాటలు చెప్పారు. పోనీ వర్కింగ్ లంచ్ పెట్టినా పూర్తి అవుతుందా అంటే పూర్తి కాలేదు. వరదలకు సంబంధించి అనేక తప్పిదాలు జరిగాయి. తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం కొంత పని చేసి ఆదుకున్నా, యింకా ఆదుకోవలసింది చాలా వుంది అని చెప్పాము.

మ.1.50

మా పార్టీ వైపు నుండి కూడా మేము సలహా ఇచ్చాము. కాని సార్ బాధాకరమైంది ఏమిటంటే, దంచింది కొంచెం, బుక్కింది ఎక్కువ అన్నట్లుగా, అసలు వరద బాధితులకు ఇచ్చింది ఎంత అనే విషయం చెప్పకుండా, ఇంకుడుగుంతలు, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు వరకు పోయారు. ఎందుకు సార్ ఆ విమర్శలు? వారు (తెలుగుదేశం పార్టీనుద్దేశించి) చేయలేదు కాబట్టే అక్కడకు పోయారు. ప్రజలు తీర్పు ఇచ్చారు. వ్యవసాయశాఖ మంత్రిగారు అన్నీ మాట్లాడుతున్నారు కదా, అనంతపురం జిల్లాలో ఇద్దరు మెంబర్లను గుంజుకుని జిల్లా పరిషత్‌ను గెలుచుకున్నామనే విషయం ఎందుకు చెప్పరు....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్, షేమ్ అనసాగారు)

సార్, అసలు విషయాన్ని వదలిపెట్టి, మీకు బుద్ధి లేదు అని రకరకాల మాటలు ఇప్పుడు అవసరమా? వరద బాధితులకు సంబంధించి అనేక విషయాలున్నాయి. ప్రజలకు సంబంధించినవి అనేక సమస్యలున్నాయి. మనం ప్రజలకు సంబంధించిన వాళ్లం, కాబట్టి ఒక నిర్దిష్ట పద్ధతిలో వ్యవహరించాలి. తప్పు చేస్తే ఎవరూ శాసనసభలోకి రారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఎందుకంటే 400 సీట్లు సంపాదించినా, ఆ తరువాత మళ్లీ నిలబడని చరిత్ర మన ముందు అగుపడుతోంది. దయచేసి సబ్జక్టు వరకు కన్‌ఫైన్ అయి చర్చ జరిగేలా చూడండి. అసలు ధవళేశ్వరం ప్రాజక్టుకు సంబంధించి ఎన్ని గేట్లు లేచాయి, కాల్వ గట్ల మీద నుండి నీళ్లు ఎందుకు పారాయి? ఎత్తు లేపితే ఏమయింది? అసలు గేట్లు లేవకపోవడానికి కారణం ఏమిటి? ఎన్ని గంటలకు వరద వచ్చింది, ఎన్ని గంటలకు గేట్లు లేపారు? దాని గురించి కనీసం ఏ ఒక్క మంత్రిగారైనా చెప్పారా? కాల్వ గట్ల మీద నుండి నీళ్లు పోవడం వల్ల కాల్వ గట్లు తెగిపోయి, పంట పొలాలు మునిగిపోయాయి. వీటి గురించి ఎవరూ చెప్పరు. గుజరాత్ ప్రభుత్వం అక్కడ వచ్చిన వరదల విషయమై విచారణ కమిటీ వేసింది. వరదలు ఎంత వచ్చినా మనం ఎదుర్కోవలసి ఉండిది, ఎక్కడ వైఫల్యం జరిగింది అని విచారణ జరుపుతోంది. ఆ ఆలోచన మనకు లేదు. పైగా బురద చల్లుకునే కార్యక్రమం ఉందని చెప్పేసి మాట్లాడుకుంటూ పోతే, ఇదెట్లా న్యాయం? ఈ రోజు చర్చను పూర్తి చేస్తారా లేదా? అసలు వరద సహాయానికి సంబంధించి సుప్రీంకోర్టు సాధికారిక కమిటీ ఉంది. సుప్రీంకోర్టు ఒక మాట చెప్పింది. అది మీకు అనేక రకాలుగా ఎదురు దాడిగా ఉంది అంటే, అది సిపిఎం పార్టీ అభిప్రాయంగా చిత్రీకరిస్తున్నారు. వరద ప్రాంతాల్లో మేమేదో ఇళ్లు కట్టమన్నట్లుగా, వారేదో మెట్ట ప్రాంతాల్లో కడుతున్నట్లుగా అంటున్నారు. మనం ప్రజలకు బాధ్యులము. మీరు గాని, మేము గాని ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయానికి సంబంధించి, యంత్రాంగంలో ఉన్న నిర్లక్ష్యానికి సంబంధించి యంత్రాంగం ఇప్పుడు ఏ రకంగా పనిచేస్తున్నది అనే విషయం చెప్పడం పోయి, ఇంకుడు గుంతలు, ఇందిరమ్మ పథకాలు అంటున్నారు. మీరు చేయలేదని ఎవరు అన్నారు? ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల ఎంపిక ఎవరు చేశారండీ? గ్రామ పంచాయితీ చేసిందా, మండల పరిషత్‌లు చేశాయా? ఎం.ఎల్.ఏ.లు చేశారు. ఇప్పుడు అవన్నీ ఎందుకండీ? వరదలకు సంబంధించి సహాయ కార్యక్రమాలు అమలు చేయడంలో ఎక్కడెక్కడ తప్పులు జరిగాయో ascertain చేసుకుని చెప్పండి. మావి ఏమైనా తప్పులుంటే చెప్పండి, అంతే తప్ప వరదల విషయాన్ని వదిలి సభను తప్పుదోవ పట్టించవద్దు. ఈ రోజు సభను వాయిదా వేయకుండా చర్చను పూర్తి చేయండి.

MR. SPEAKER : We will close it now.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మొన్న బిఏసిలో స్పష్టంగా మాట్లాడుకున్నాము.

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ, ఇష్యూ ఏమిటంటే, రెవిన్యూ మినిస్టర్‌గారు మాట్లాడారు. Minister for Agriculture has made a mention. తరువాత సి. ఎం.గారు మాట్లాడుతారు. ఆ తరువాత, we will take up clarifications. ఇప్పుడు నరసింహయ్యగారు ఎందుకు ఇంటర్‌వీన్ అయ్యారంటే సబ్జెక్టు డీవియేట్ అవుతుందని చెపుతూ, దాని గురించి కొన్ని సూచనలు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. దాని తరువాత, we will take up clarifications. Then, you can take a decision.

(శ్రీ నాయిని నర్సింహారెడ్డి నుండి అభ్యంతరం )

మీకూ అవకాశం వస్తుంది. మీ అందరికీ అవకాశాలు వస్తాయి. సమాధానం ఇంకా పూర్తి కాలేదు. సమాధానం వచ్చిన తరువాత మాట్లాడుదురు. ఎస్ ....వెంకటరెడ్డిగారూ పూర్తి చేయండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : సార్, మొన్న బిఏసిలో చర్చించుకున్నాము. ఈ రోజు కూడా టీ బ్రేక్‌లో మాట్లాడుకున్నాము. సమస్య ఏమిటంటే, సబ్జెక్టుకు సంబంధించి కన్‌ఫైన్ అయి సభలో చర్చ జరగాలి. కాని అలా జరగకుండా సబ్జెక్టు డీవియేట్ అవుతున్నారు. దానివల్ల సభా సమయం వృధా అవుతోంది. వ్యవసాయ శాఖ మంత్రిగారు వ్యవసాయ శాఖకు సంబంధించి ఎన్ని విషయాలు చెప్పినా తప్పులేదు, అభ్యంతరం లేదు. కాని ఇంకుడుగుంతలు అని, ఇంకొకటి అని మాట్లాడుతూ డీవియేట్ అవుతున్నారు. గతంలో అటువంటి తప్పులు జరిగాయి కాబట్టే వారు అటు వెళ్లారు, మీరు ఇటు వచ్చారు. మీరు మంచి పనులు చేస్తే ప్రజలు తిరిగి మిమ్మల్ని ఆదరిస్తారా లేదా అనేది వేరే విషయము. కాని ఇప్పుడు చర్చ జరుగుతున్నది వరదలు మీద. దానికి సంబంధించి పునరావాస చర్యలు తీసుకుంటున్నారా లేదా చెప్పాలి. నేను దీని గురించి సభలో అనేక విషయాలు చెప్పాను. కాని సరైనటువంటి ఆన్సర్స్ రాలేదు.

మిస్టర్ స్పీకర్ : సమాధానం ఇంకా పూర్తి కాలేదు. వచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : గత తెలుగుదేశం ప్రభుత్వం మీద దాడి చేయడానికి ఎంత ప్రయత్నం చేస్తున్నారో, మాకు ఆన్సర్స్ ఇవ్వడానికి అంత ప్రయత్నం చేయడంలేదు. బడ్జెట్ సెషన్‌లో సింగరాయ ప్రాజక్టు గండి పడింది అని చెప్పాను, దాని గురించి ప్రభుత్వం ఎందుకు ఆన్సర్ చెప్పలేదు? సభలో ఇచ్చిన అస్యూరెన్స్‌లు ఇంప్లిమెంట్ కావడం లేదు. దానికి సంబంధించి జవాబు చెప్పకుండా, తెలుగుదేశం వారి మీద కాంగ్రెస్ వారు దాడి చేయడం, వారు కాంగ్రెస్ మీద దాడి చేయడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ, your point is well taken. ఇప్పుడు రిప్లయ్ వచ్చిన తరువాత, ఇష్యూస్‌పైన క్లారిఫికేషన్‌స అడుగుదురు.

శ్రీ చాడా వెంకట రెడ్డి : గౌ.సభాపతికి మనవి చేసేదేమిటంటే, స్పీకర్ స్థానంలో ఎవరు కూర్చొన్నా, సబ్జెక్టు డీవియేట్ అయినప్పుడు, అది తెలుగుదేశం నుండి అయినా, మా వైపు నుండి అయినా, కాంగ్రెస్ వైపు నుండి అయినా, అది కరెక్టు కాదు అని చెప్పనంత కాలం మన సభలో వాస్తవాలు చర్చించబడవు. కాబట్టి ఇప్పటికైనా ఈ అనుభవాల్ని దృష్టిలో పెట్టుకుని సభను తప్పనిసరిగా సజావుగా జరిపించండి.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) : అధ్యక్షా, బిఏసిలో క్లియర్‌గా చెప్పాము. వరద సమస్య మీద చర్చ వరదలాగే ప్రవహిస్తుంది, మా విషయాలు చర్చకు రావు అని చెప్పాము. తెలంగాణ భూముల్ని అమ్ముకుంటున్నారు సార్. తెలంగాణ ప్రజల్ని అన్యాయం చేస్తున్నారు సార్. ఇప్పుడు అసలు విషయాన్ని వదిలి పెట్టి పక్కకు పోతున్నారు. చంద్రబాబునాయుడు చేసిండు, ఇప్పుడు రాజశేఖర్‌రెడ్డి చేస్తుండు. మంత్రిగారు వారికి బుద్ది లేదంటే, వాళ్లు మీకు సిగ్గు లేదూ అన్నారు. వారికి బుద్ది లేదు, వీరికి సిగ్గు లేదు........

MR. SPEAKER : You have made your point. Please leave it there. It is not good to use such a language.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : గత రెండు, మూడు సెషన్స్ నుండి మొత్తం అసెంబ్లీని తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలే హైజాక్ చేసేసింద్రు. మిగతా పార్టీలు ఏమి కావాలి? వరదల వల్ల నిజంగానే ప్రజలకు అన్యాయం జరిగింది. ......

MR. SPEAKER : You seek clarifications.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : సబ్జెక్టు వదిలిపెట్టి, ఆయన బుద్ది లేదు అని అనుకుండా ఉండే, ~~ఈ~~యన సిగ్గు లేదని అని అనకుండా ఉండే....

MR. SPEAKER : Narasimha Reddy Garu, you have made your point now.

శ్రీ నాయని నర్సింహారెడ్డి : ఇప్పటికైనా సరే వరదల మీద చర్చను పూర్తి చేసి, తెలంగాణ ప్రజలకు సంబంధించి అన్యాయం జరుగుతున్నది. 610 జి.ఓ. ఇష్యూ ఉంది. దానిని టేకప్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : రిప్లయ్ పూర్తి కాలేదు. Let it be completed.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్‌కర్నూల్) : సార్, మంత్రిగారు రిగ్రెట్స్ చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు చెప్పారు కదా ! All these issues will be taken up. Let the reply be given Janardhana Reddy Garu. Minister for Agriculture has expressed his regrets over the language used by him. మీరు రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయమన్నారు. He has expressed his regrets. It is on record. That is enough. No more. He has expressed his regrets and I am also cautioning all of you, in the due course, by slip of the tongue, if you err in your language, it should be immediately rectified. I mean both the sides.

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం)

Now, you want reply. He is replying.
మ . 2 .00

SRI M.A. GAFFOOR : When we speak, you restrict us. They have taken one hour time.

MR. SPEAKER : Let not the fury be exhibited here. Let the fury be discussed.

SRI PONNALA LAXMAIAH : I would like to clarify some of the issues raised. సార్, ధవళేశ్వరం వద్ద 37 గేట్లు పనిచేయడంలేదనే అంశం గౌరవ ప్రతిపక్ష నాయకుడు, ఇతర సభ్యులు ప్రస్తావించారు . ఇది వాస్తవం కాదు .

MR. SPEAKER : Specifically, on the subject, Laxmaiah Garu.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఆరోపణలు చేయడం గానీ, కథలు వినడం గాన, కథలు చెప్పడం గానీ నాకు చేత కాదు . ఆరోపణల మీద సమాధానం చెబుతున్నాను . ఎస్ ఆర్ ఎస్ పి ఫ్లడ్ గేట్స్ గురించి సమాధానం చెప్పాను . ధవళేశ్వరం దగ్గర 37 గేట్లు పనిచేయడంలేదనే విషయం వారికి ఎట్లా తెలిసిందో నాకు తెలియదు . గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే సమాధానం చెబుతూ అన్నారు గేట్లు పని చేయకపోతే క్రింద ఎట్లా వరద వచ్చి కొట్టుకు పోయింది ? గేట్లు పనిచేస్తున్నాయి . తాత్కాలిక మరమ్మతులు అవసరమైనపుడు ఈ ప్రభుత్వం చేస్తుంది . లాంగ్ టెరంగా చేసే చర్యలు గురించి ప్రభుత్వం దృష్టి సారిస్తుంది . ఈ వరదల కారణంగా ఈ సంవత్సరం వచ్చిన మైనర్, మేజర్, మీడియం ఇరిగేషన్ సోర్స్ దాదాపు 5 వేల పై చిలుకు యుటిలైజేషన్ చిన్న ట్యాంకులకు టెంపరరి రిపేర్స్ వెంటనే చేయించాలని జిల్లా కలక్టర్లను ఆదేశించాము . అదే విధంగా గత సంవత్సరం మాదిరిగానే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో తాత్కాలిక మరమ్మతు చేపట్టిన విషయాన్ని , రెండవ సంవత్సరం కూడా చేపడుతున్న సంగతి సభదృష్టికి తెస్తున్నాను . మేడెపు లంక, సానపల్లి లంక ఫ్లడ్ బ్యాంక్స్ ఏవయితే వున్నాయో అవి బ్రీచ్ అయిన నేపథ్యంలో 13 వ తేదీ అంటే వారం రోజుల ముందే పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడానికి పూజలుచేసి, మెషినరీ అప్పగించి కార్యక్రమం ప్రారంభం చేసి రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా వున్న మేము వాటిని పూర్తిచేయడానికి పనులు ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . కృష్ణా రివర్లో వస్తున్న ప్రవాహం గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా దానిని మానీటర్ చేస్తూ, క్రిందిప్రాంతాలకు పెద్దఎత్తున వరదలు సంభవించకుండా ముందుచూపుతో 5 లక్షల 40 క్యూసెక్కుల కంటే ఎక్కువ వాటర్ రిలీజ్ చేస్తే లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతాయనే ఉద్దేశ్యంతో దీనిని రెగ్యులేట్ చేస్తూ వస్తున్నాము . గత సంవత్సరం కర్ణాటక, మహారాష్ట్రలలో వరదలు వచ్చినపుడు ప్రాపర్ మానిటరింగ్ లేక జలమయం అయిన సంగతి, ఆస్థినష్టం, ప్రాణనష్టం చూచిన సంగతి తెలుసు . దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్ల నుండి ఫ్లడ్ వాటర్‌ను రిలీజ్ చేయడం జరుగుతున్నది . మిగతా విషయాలకు వస్తే, రిలీఫ్ విషయం చూచినపుడు వారం రోజులు అక్కడే వుండి వచ్చాము . ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం దాదాపు 136 గ్రామాలకు కరంటు పోయినపుడు వారం రోజులలో పూర్తిస్థాయిలో తిరిగి ఇవ్వడం జరిగింది . అదేవిధంగా 15 బస్ రూట్లలో పూర్తిగా సౌకర్యం లేకుండాపోతే మొత్తం వారం రోజులలో పునరుద్ధరించాము . టెలికాం సర్వీసులు పూర్తిగా దెబ్బతింటే మూడు రోజులలో పునరుద్ధరించాము . కొన్ని వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉంది గౌరవ ప్రతిపక్ష నాయకుడు చేనేత కార్మికులు వరదలలో వారు పడుతున్న అవస్థల గురించి చెప్పారు . రాజకీయాల జోలికి పోకుండా, రాజకీయాలు చేస్తున్నది ఎవరు అని చెప్పడానికే చెబుతున్నాను . వరదలలో మునిగిన వారిని ఆదుకోడానికి మానవతా దృక్పథంతో కన్‌సోల్ చేయడానికి పోవడం మంచిదే, అయినా క్రిందిస్థాయిలో రాజకీయపార్టీలు ఏమిచేస్తున్నాయనే దానికి ఇది నిదర్శనం .

మనకు రాజకీయాలు ముఖ్యం కాబట్టి ఆ మాటలు మాట్లాడుతున్నాము . నేను ఒకటే చెబుతున్నాను . మన ఇంటికి నలుగురు బంధువులు వస్తే వారికి మంచి భోజనం ఏర్పాటుకు ఒక అరగంట లేట్‌గా అవుతుంది . ఇంట్లో పెండ్లి అయితే కనీసం నెలరోజుల నుండి ప్రతిదీ చూసినా ఏదో ఒక నెపం ఉంటుందనే బాధ కూడా ఉంటుంది . ఇంత పెద్ద విపత్కర పరిస్థితిలో ఇన్ని లక్షల మంది ఇబ్బందుల పాలయితే ధైర్యం ఇచ్చి ప్రాపర్‌గా, సజావుగా కార్యక్రమాలు జరిగేట్లు, స్వచ్ఛంద సంస్థలతో పాటుగా రాజకీయ పార్టీలు కూడా చేసే నేపధ్యం ఉన్న పరిస్థితులలో వాటిని పక్కనపెట్టి రెచ్చగొట్టే ప్రయత్నం చేసే పద్ధతి బాగుండదని మనవిచేస్తున్నాను . అయితే ఇక్కడ స్థానిక రాజకీయ నాయకులు, వారయతే చేనేత కార్మికుల గురించి పదే పదే చెప్పారు . ఈ అసెంబ్లీలో మంచిమాట చెప్పారు . వాళ్లవాళ్లు వెళ్లి వాళ్లమీద దాడిచేసి కమ్యూనిటీ కిచెన్ మీద దాడిచేసి క్రిమినల్ కేసు కూడా బుక్ అయింది, స్థానిక రాజకీయనాయకుడు, ఆపార్టీకి సంబంధించిన జడ్‌పిటిసి . I do not want to go into the details. But the fact is, ఒకవైపు ఈ హౌస్‌లో అందరిగురించి మాట్లాడుతున్నామనే సమాచారం ప్రజలకు అందజేసే విధంగా, సానుభూతి పొందే విధంగా ఒక వైపుచేస్తూ, తమపార్టీ నాయకులు ఆ గ్రామాలలో రెచ్చగొట్టే విధంగా వరద సహాయం అందకుండా ఉండే విధంగా చేసే కార్యక్రమం, క్రిమినల్ కేసులు బుక్ అయిన సందర్భం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

నష్టపరిహారం ఇన్‌పుట్ సబ్సిడీ డా . వై . ఎస్ . రాజశేఖర రెడ్డిగారు 30, సెప్టెంబరు 2005 లో చాలా సంవత్సరాల నుండి పెంచని దానిని 20 శాతం పెంచి అన్ని పంటలకు ఇస్తున్న విషయం సభదృష్టికి చెబుతున్నాను . ఇరిగేషన్ ఒక్కటే కాదు . ఇరిగేషన్ మంత్రిని అయినా సమిష్టి బాధ్యత ఉంటుంది కాబట్టి సహాయ కార్యక్రమాలలో భాగం పంచుకున్నాను కాబట్టి ఇప్పటివరకు వచ్చిన అంశాలలో కొన్ని అంశాలు మాత్రమే చెప్పాను . ఇక ఇరిగేషన్ గురించి చెప్పమని అంటున్నారు, చాలా సంతోషం, వీళ్ల పూర్వాపరాలు చెబుతాను . 1953 లో 28 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చింది . 1986 లో 34 . 35 లక్షల క్యూసెక్కుల అత్యంత ఎక్కువ ప్రవాహం రికార్డు అయింది . 1986 లో వచ్చిన వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకోకుండా అప్పటి ప్రభుత్వం వెంటనే స్పదించాల్సిన అవసరం ఉంది . కరకట్టలు 1986 లో స్థాయికి తీసుకోలేదు, డబ్బులు ఖర్చుపెట్టలేదు . ఇరిగేషన్ గురించి మాట్లాడమని అంటున్నారు . 12 సంవత్సరాల వారి పరిపాలనలో రు . 61 కోట్లు తాత్కాలిక మరమ్మతులకు ఖర్చుచేశారు . డా . వై ఎస్ . రాజశేఖర రెడ్డిగారి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు సంవత్సరాల 4 మాసాల కాలంలో రు . 36 కోట్ల 65 లక్షలు ఈ తాత్కాలిక మరమ్మతులకు ఖర్చుపెట్టిన వాస్తవం గుర్తించాలని కోరుతున్నాను . ఇక్కడ గండ్లు పడ్డాయి . పడడం దురదృష్టకరం . దానికి కారణం గతంలో అత్యంత ప్రవాహాన్ని గుర్తించిన తరువాత కూడా నష్టాన్ని చూచిన తరువాత ఆ కార్యక్రమాలను మీరు చేయలేకపోయారు కాబట్టి ఇంత పెద్దఎత్తున వచ్చింది . గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి శాశ్వత ప్రాతిపదకన ఈ కార్యక్రమం చేపట్టాలనే విషయం రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుంది . వరద సహాయం ఈ రకంగా చిత్రీకరిస్తున్నారు అంటే అసెంబ్లీలో ఒక మాట, బయటకు ఒక మాట, వాళ్లకు ఇచ్చేది ఒక మాట . ఈ రకంగా మీరు చేస్తున్నారు . ఇది ఈ హౌస్ వారు మాట్లాడింది . ఏమి మాట్లాడారు . ? మేము ఆ రోజయితే ఏమి ఇచ్చామో, అదే ఇచ్చారు తప్ప రూపాయి ఎక్కువ ఇవ్వలేదు . దానికంటే ముందు ఏమన్నారు ? మనం 20 కిలోల బియ్యం, 5 లీటర్ల కిరోసిన్ మాత్రమే ఇచ్చాము . ఆరోజు మేము ఏదైతే ఇచ్చామో అదే ఇచ్చారు తప్ప ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఇవ్వలేదు . ఇంకొక మాట అన్నారు . ఆరోజు బియ్యం 25 కిలోలు ఇస్తే ఈరోజు దాంట్లో 5 కిలోలు తగ్గించారు తప్ప కొత్తగా ఏమీ ఇవ్వలేదని చెప్పారు . This is on record. I

am not saying anything. It is not a story. అంటే ఈ హౌస్ద్వారా ప్రజలకు మీ ప్రభుత్వం ఉండగా మీరు మెరుగైన సేవలు అందించామని చెప్పడం దురదృష్టకరం . ఆ రోజు మీరు 10 కిలోలు బియ్యం ఇచ్చారు, 2 లీటర్లు కిరోసిన్ ఇచ్చారు . ఈ రోజు డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఎన్ని డబ్బులు అయినా ఫరవాలేదని జిల్లా కలక్టర్లకు ఆదేశాలు ఇచ్చి వరద సహాయం అందించేవిధంగా , ఒక పకడ్‌బందీ వ్యూహంతో కార్యక్రమం చేసి 20 కిలోల బియ్యం, 5 లీటర్లు కిరోసిన్ వచ్చేట్లుగా కాకుండా , బ్రెడ్, పాలు, మెడిసెన్స్ ఇచ్చాము . ఈ రకంగా మెరుగైన వరద సహాయ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం మెరుగైన కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తే బురదచల్లడానికి ప్రయత్నం చేసి , దాడిచేసి మేమేదో ఎదురుదాడి చేస్తున్నామని అంటున్నారు . మేము చేసేది ఎదురు దాడి అయితే, దాని అర్థం మీరు దాడి చేసినట్టే అంగీకరించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను .

మ.2.10

అదే విధంగా ఈ కార్యక్రమాలలో మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు తీసుకున్న నిర్ణయాలు కాని, ఆచరణలో వస్తున్న కార్యక్రమాలు కాని, ఏమైనా కాని, వరద బాధితులకు సహాయం చేయాలనే సదుద్దేశ్యంతో చేసామే తప్ప మరొకటి కాదని సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ జి. సూర్యారావు ః అధ్యక్షా, గోదావరి వరదల వల్ల ముంపుకు గురైన ప్రాంతాలలో ... ... ...

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈవాళ ముంపుకు గురైన ప్రాంత సభ్యుడిగా కాకుండా ఈ రాష్ట్ర మంత్రిగా నాకు సంబంధించిన పరిధిలో వున్న పశు సంపదకు సంబంధించిన తీవ్రమైన నష్టాన్ని ఒకసారి తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు రావాలని మొన్ననే నేను సమయాన్ని కోరాను.

( శ్రీ కె.సుబ్బారాయుడు చే అంతరాయం )

సర్, నాకు సుబ్బారాయుడు గారు ఇష్టమైన నాయకులు. కాని ఆయన గడచిన 2,3 రోజులుగా చెబుతున్న విషయాలను చూస్తున్నపుడు నేను కనుక ఒక సభ్యునిగా వుండి వున్నట్లయితే తప్పకుండా స్పందించి మాట్లాడే వాడిని. కాని మంత్రిగా అన్ని సందర్భాలలోనూ అవకాశాలు రావు కాబట్టి సుమారు 4, 5 రోజుల నుంచీ అవకాశం కోసం తమరిని ప్రాధేయపడుతున్నాను. మా ముఖ్యమంత్రి, డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు 1999-2004 మధ్య కాలంలో ప్రతిపక్ష సభ్యునిగా వున్నపుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల యొక్క మనసును ఆయన చూరగొనడమే కాక, ప్రతిపక్ష నాయకుడు అనేవాడు ఏ విధంగా వుండాలి, ప్రజా సమస్యల మీద ఏ విధంగా స్పందించాలి అనే విషయాలలో చాలా ఆదర్శప్రాయంగా వున్నారనే దానికి ఒక ఉదాహరణను మీ ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఎక్కడైనా ధాన్యం బియ్యం అవుతాయి కాని, బియ్యం ధాన్యమైన సంగతి ఎక్కడా లేదు. ఆ మహానుభావుడు రాష్ట్ర ప్రజల యొక్క హృదయాలను చూరగొన్నాడు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

దయచేసి నేను ఎవరి పేరూ మెన్షన్ చేయలేదు. నా నియోజక వర్గంలో వున్న 3 మండలాలు సబ్‌మెర్జ్ అయిపోయాయి. సహజంగా నా నియోజకవర్గ ప్రజలు కూడా నా నుంచి సహాయాన్ని ఆశిస్తారు. మా సమస్యలను సభ దృష్టికి తీసుకువెళతారని అనుకొంటారు. నిన్నా, మొన్నా, నిన్నా, నా నియోజకవర్గంలో

తిరిగినపుడు ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ప్రస్థావించాలనే నేను మిమ్మల్ని సమయం ఇవ్వమని కోరాను. ముఖ్యమంత్రి గారు కూడా వారి సమాధానం చెప్పాలి.

గౌరవ ప్రతిపక్ష నాయకుకులు నారా చంద్రబాబు నాయుడు గారు ఈవాళ మా నియోజక వర్గంలోని భీమునిపల్లి అనే గ్రామానికి వెళ్లారు. ఆయన జిల్లాలో చాలా చోట్ల పర్యటించారు. ఎక్కడైనా ఏ ఒక్క మనిషైనా మాకు సరైన సహాయం, ప్రభుత్వ పరంగా అందవలసింది అందలేదని చెప్పారా ? లేదు. నారా చంద్రబాబు నాయుడు గారు 9 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకుడు. నాకు వ్యక్తిగతంగా ఆయనంటే చాలా ఇష్టం . అటువంటి పెద్ద మనిషి ఎందుకు ఇంత చిన్న విషయంలో ఈ రకంగా ప్రభుత్వం మీద అభియోగాలు మోపడానికి ప్రయత్నిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. నిజంగా అవకతవకలు జరిగినపుడు, ప్రజలు ఇబ్బందులతో బాధ పడుతుంటే, ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారాలను ఎవరైనా దోచుకుపోతోంటే, ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, పథకాలు బాధితులకు అందడం లేదని అనుకుంటే, అటువంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసకువస్తే, మేము కూడా ఏకీభవించి, మేము చేసే చిన్న చిన్న పొరపాట్లను సరిదిద్దుకుని వుండే వారం.

తూర్పుగోదావరి జిల్లాలో, కోనసీమలో మొత్తం 275 గ్రామాలు వుంటే, అందులో 164 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. 8 మండలాలు మునిగిపోయాయి. అమలాపురం నియోజకవర్గంలో 4 మండలాలు, నగరం నియోజక వర్గంలో 4 మండలాలు, మునిగిపోయాయి. అటువంటి పరిస్థితులలో, ప్రజలు ఇబ్బందులలో వుండగా చంద్రబాబు నాయుడు గారు అక్కడకు వచ్చారు. ఆయన అక్కడకు వచ్చినపుడు అందరూ ఆహ్వానించారు. సర్, నేను ఒక్క విషయమైనా తప్పు చెప్పడానికి కాని, సమయాన్ని దుర్వినియోగం చేయడానికి కాని ప్రయత్నించను. గడచిన 4, 5 రోజుల నుంచి జరుగుతున్న చర్చలకు సంబంధించి, ఆ ప్రాంతంలో వున్న ఒక వ్యక్తిగా మాట్లాడుతున్నాను.

1986వ సంవత్సరంలో నేను శాసన సభ్యునిగా వున్నపుడు వరదలు వచ్చాయి. అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు, ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ గారు వచ్చి విజిట్ చేసారు. ఎప్పుడూ, ఎవరూ ఊహించని రీతిలో గోదావరి కరకట్టలు తెగుతూ వుంటాయి. 6వ తారీఖున ఇంకా ఎన్నికలు జరుగుతున్నాయి. అధికారులు, మిగిలిన యంత్రాంగ మంతా ఎన్నికల హడావిడిలో మునిగి వున్నారు. జడ్.పి.టి.సి.లు, ఎం.పి.టి.సి.లు, మేము – ఇలా మొత్తం ప్రజా ప్రతినిధుల అందరి దృష్టి ఎన్నికల మీద వుంది. మా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గారు సానెపల్లి లంకలో నిలబడి వున్నారు. ఆయనను అక్కడి ప్రజలు బలవంతంగా అక్కడ నుండి లాక్కుని వచ్చారు. ఆయన కాని అక్కడే మరో రెండు నిమిషాలు నిలబడి వుంటే మనం ఒక మంచి ఆఫీసర్‌ను కోల్పోయే పరిస్థితి సంభవించి వుండేది. ఎవరూ ఊహించని విషయం 8 గంటలలో జరిగిపోయింది. మామూలు పరిస్థితులలో అయితే, గోదావరికి వరదలు వస్తే, 15, 20 రోజుల సమయం పట్టి, 1, 2, 3 వార్నింగ్స్ ఇచ్చిన తరువాత వరద వచ్చేది. ఆ వరదలను చూడడానికి మహిళలు, పిల్లలు, పెద్దవారు, ఇట్లా అందరూ వెళ్లి చూడడం అక్కడి సాంప్రదాయం. మహిళలైతే ఆ గోదావరిలో డబ్బులు, పసుపు, కుంకుమ వేసి పూజిస్తారు.

అయితే ఈసారి పరిస్థితి చాలా ఊహాతీతంగా వచ్చింది. కేవలం 8, 9 గంటలలోనే ఉధృతంగా వరద రావడం, బ్రీచెస్ పడడం జరిగింది. ప్రజలు కష్టకాలంలో వున్న పరిస్థితులలో చంద్రబాబు నాయుడు గారు

అక్కడకు రావడం జరిగింది. బాధలలో వున్నారు కాబట్టి తమ కష్టాలను చెప్పుకున్నారు. ఇంత నీటిని మేము ఎప్పుడూ చూడలేదని చెప్పారు. అటువంటి పరిస్థితులు వచ్చినపుడు కష్టకాలంలో వున్నపుడు రీహాబిలిటేషన్ క్యాంప్స్‌లో బియ్యం ఇవ్వడం చూసాను, కిరసనాయిలు ఇవ్వడం చూసాను, కాని పాలు, పప్పులు, కాయగూరలు, బిస్కట్లు, మంచినీరు, ఉల్లిపాయలు వంటివి ఇవ్వడం నేనెప్పుడూ చూడలేదు. మొత్తం సుమారుగా 5 లక్షల మంది నిరాశ్రయులై వున్నారు.

మ.2.20

మిస్టర్ స్పీకర్ః ఆ ప్రాంతంలో వరద సివియారిటి ఎంత పెద్ద ఎత్తున ఉందో వివరించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం తరఫు నుండి చెప్పండి. కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. సుర్యారావుః మా కోనసీమ ప్రాంతంలో కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి ఏదో ఒక కాలామిటి వస్తూ ఉంటుంది. 1986లో వరదలు వచ్చాయి. 1996లో భయంకరమైన తుఫాను వచ్చింది. 1999లో కూడా వచ్చింది...

( గౌరవ తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ః మీరిలా కంటిన్యూస్‌గా ఇంటరప్ట్ చేస్తూ ఉంటే ఎలా ? వారిని పూర్తి చేయనివ్వండి. ఆ తరువాత క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జి. సూర్యారావుః ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ విధంగా వచ్చిన వరదల వల్ల కేవలం తూర్పు గోదావరి కాకుండా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, పశ్చిమ గోదావరి , ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ మొదలగు జిల్లాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా నా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి అనేక రకాల నష్టాలు వాటిల్లాయి. పశు సంపద మీద ఆధారపడ్డ రైతులు, చిన్న చిన్న పేద వర్గాలకు చెందిన వారు ప్రభుత్వం ద్వారా తీసుకొన్న ఆవులు, గేదెలు, గొర్రెలు కలిగినవారు చాలా మంది ఉన్నారు. వారికి జరిగిన నష్టం చూసినట్లయితే, 2,499 ఆవులు , గేదెలు ఈ రోజు వరదల వల్ల కొట్టుకు పోయి చనిపోవడం జరిగింది. 3,508 గొర్రెలు, మేకలు ఈనాడు కనబడకుండా పోవడం జరిగింది. ప్రభుత్వం దీనిని ఈ పశు సంపద కలిగిన వారి వ్యక్తిగత సంపదగా భావించడం లేదు. జాతీయ సంపదగా ఈ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన ఒక సంపదగా భావిస్తున్నాము. కొన్ని జీవులను కోల్పోయాము. అనేక రకాలుగా బాధపడుతున్నాము. మిగిలిన పశు సంపద ఎలా కాపాడాలనే ఉద్దేశ్యంతో అప్పటికప్పుడు పశు గ్రాసాన్ని ఉచితంగా ఇవ్వడం జరిగింది. 8 జిల్లాల్లో షుమారు 100 టన్నుల పశు గ్రాసాన్ని మేము తీసుకువెళ్లి ఎక్కడ ఈ గేదెలు మొదలగు పశువులు ఉన్నాయో అక్కడ పంచిపెట్టడం జరిగింది. ఈ విధంగా జరిగిన నష్టానికి సంబంధించి, ఇంతకుముందు చంద్రబాబునాయుడుగారు ప్రతిపక్షంలో ఉండగా జరిగిన సంఘటన చెప్పదలచాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీరు ఫ్లడ్ ఎఫెక్టెడ్ విలేజెస్‌లో ఉన్నారు. డిపార్ట్‌మెంట్ వైపు నుండి మీరు మెన్షన్ చేశారు. సరిపోయింది. సలహాలు ఉండనివ్వండి.

శ్రీ జి. సుర్యారావుః వరద ప్రాంత బాధితుడిని. వరదల్లో మునిగిన గ్రామంలో నా కుటుంబం ఉంది. ఇటువంటి సంఘటనలకు సంబంధించి అనేక అనుభవాలు ఉన్నాయి. ఒకటి, రెండు వరకూ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారికి తెలుసు. బియ్యం దొంగిలించిన పరిస్థితి మనం అప్పుడు చూశాము. ఈనాడు 25 ఫ్యాక్టరీల ద్వారా 50 టన్నుల క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేసాము. వారి జిల్లాకు చెందిన పార్టీ నాయకులను, వారి కార్యకర్తలను ఒక్కసారి ఎలర్ట్ చేయమనండి. ఒక మంచి సంకల్పంతో పద్ధతిగా వారికి అందించాలి. ఆ పశు గ్రాసం ప్రజలకు అందడం లేదు. 50 క్వింటాళ్ల బియ్యం ప్రజలకు చేరడం లేదు. కేవలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వారి వారి ఇళ్లలో ఉంటున్నాయని తమ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మా సహచర మంత్రివర్యులు సభలో చాలా వివరంగా చెప్పారు. ప్రతిపక్ష నాయకులు ఈ ప్రభుత్వం డైరెక్షన్ ఇవ్వలేదనీ, ముఖ్యమంత్రిగారు ఏ డైరెక్షన్ ఇవ్వలేదని అన్నారు. ఏ విధంగా డైరెక్షన్స్ వచ్చాయి, ఏ విధంగా పనులు జరిగాయని మంత్రులు ఏ విధంగా, అధికారులు ఏ విధంగా, స్పెషల్ ఆఫీసర్స్ ఏ విధంగా పోస్ట్ చేయబడ్డారో రెవెన్యూ మినిస్టర్ చాలా స్పష్టంగా చెప్పారు. ప్రతిపక్షనాయకులు మరో విధంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవారికి దయాగుణం ఉండాలి, కంపాషన్ ఉండాలనే పద్ధతిలో మాట్లాడారు. వివక్ష చూపరాదన్నారు. దయాగుణం బాగా ఉండాలన్నారు. వివక్ష ఏ విధంగానూ చూపకుండా ఉన్నామనేది ప్రసాదరావుగారు చెప్పారు. ఈ ఒక్క విషయమే కాకుండా ఇంకా పెద్ద పెద్ద విషయాల్లో వివక్షతతో పని చేశామని వారు చెప్పారు. ఆ విషయాలన్నింటిలోకి వెళ్లడం లేదు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన చాలా మంది సభ్యులున్నారు. మిగిలిన పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులున్నారు. వారందరిని అడగమనండి. సి.యం రిలీఫ్ ఫండ్ ఒకటి ఉంటుంది. సి.యం., రిలీఫ్ ఫండ్‌లోప్రతి రోజూ కూడా ఎవరు నా వద్దకు వచ్చినా కూడా ఎం.ఎల్.ఏలు రిప్రజెంట్ చేయవలసిన అవసరం లేదు. వారంతట వారే నేరుగా వచ్చేవారు దాదాపు 20 నుండి 50 మంది వరకూ ఉంటారు. ఏ ఎం.ఎల్.ఏ ఏ ఒక్క విషయం చెప్పినా, ఎవ్వరు చెప్పినా లేదని నేను చెప్పానా? ఎంతో మంది ఎం.ఎల్.ఏలు ఉన్నారు చెప్పమనండి.

( సభలో చప్పట్లు )

ప్రతిపక్ష నాయకుడిగా నాకు ఆ విధంగా అడ్వైజ్ ఇచ్చిన వారు, గతంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటూ, అప్పుడు వారు సి.యం ., రిలీఫ్ ఫండ్‌ని ఎంత మంది ప్రతిపక్ష శాసనసభ్యులు అడిగినా ఇవ్వలేదు. ఇచ్చి ఉంటే ఎప్పుడు ఇచ్చారో చెప్పమనండి. కావాలని అంటే గుండె మీద చేతులు వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోమనండి. ప్రతి రోజు రు.20 లక్షల నుండి రు.30 లక్షల వరకూ సి.యం., రిలీఫ్ ఫండ్ నుండి డబ్బులు ఇస్తున్నాము. దయాగుణంఅనే విషయానికి వస్తే నా దృష్టిలో వచ్చినవి ఏ విధంగానూ వెనుకాడడం లేదు. రెండు సంవత్సరాల క్రితం 12 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్స్ చేయించుకునేవారికి పెద్ద ఎత్తున మేలు చేయాలని ఒక ప్రదర్శన ద్వారా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే రాష్ట్రం మొత్తం మీద మెడికల్ క్యాంప్స్ నిర్వహించి దాదిపు 5,500 మందికి ఈ విధంగా 12 సంవత్సరాలకన్నా తక్కువ వయస్సు ఉన్న చిన్న పిల్లలందరికి గుండె ఆపరేషన్స్ చేయించుకోలేక వారి తల్లిదండ్రులు వారి కళ్ల ముందే పిల్లలు చావుకు దగ్గరవుతూ ఉంటే, చూస్తూ బాధపడే తల్లిదండ్రులు, అందుకు సంబంధించిన 5,500 మంది పిల్లలను గుర్తించాము. 4,500 మందికి గుండె ఆపరేషన్స్ పూర్తి చేయించాము. అంతకుముందు 12 సంవత్సరాల లోపల ఉన్నవారికి గుండె ఆపరేషన్ చేయించకుండా, చేయించలేకుండా వారి తల్లిదండ్రుల

కళ్లముందే వారి పిల్లలు చనిపోయే పరిస్థితి వారికి కనిపించిందో, లేదో నేను దాని గురించి కామెంట్ చేయదలచుకోలేదు. హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఏ ఒక్కరికయినా పేదవారికి, సామాన్య ప్రజలకు జబ్బులు వస్తే ప్రభుత్వాసుపత్రికి వెళతారు. మామూలు జబ్బులు వైద్యం ద్వారా పరిష్కారం చేసుకుంటారు. అయితే మేజర్ ప్రాబ్లమ్స్ లాంటివి క్యాన్సర్, కిడ్నీ ప్రాబ్లమ్, హెల్త్ ప్రాబ్లమ్, మేజర్ సర్జరీస్, యాక్సిడెంట్స్‌లో ఇన్‌వాల్వ్ అయితే సదరు సమస్యలకు దాదాపు ఒకటి రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసి వస్తుంది. చాలా మంది ఈ విధమైన ఖర్చులను భరించలేక ఆయా కుటుంబాలు ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులను చూసి ఈ మెడికల్ ఇన్సూరెన్స్‌ని తీసుకువచ్చే ప్రక్రియలో ఉన్నాము.
మ.2.30

మరో రెండు, మూడు మాసాల్లో అందరికి యూనివర్సల్ మెడికల్ ఇన్స్యూరెన్స్ తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాము. న్యాచురల్ కలామెటీస్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రి అన్న వాడికి దయార్ద్ర హృదయం ఉండాలని ప్రతిపక్షనాయకుడు నాకు సలహా ఇచ్చారు. అది నాకు ఎంతో కొంత రీజనబుల్‌గా అనిపించి, మీకు ఇంతకంటే ఎక్కువ కంపాషన్ ఉందేమో చూడండని ఒక పర్యాయం మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండని చెపుతున్నానే తప్ప విమర్శకోసం కాదు.

ప్రభుత్వం ఆపద్బంధు పథకం క్రింద కానీ, ఆపద్బంధు రాని వారికి మరో విధంగా గానీ ఎక్స్‌గ్రేషియా క్రింద రూ.50వేలను మాత్రమే అనౌన్స్ చేశారని, ప్రధాన మంత్రి గారు లక్ష రూపాయలు అనౌన్స్ చేశారని గౌరవ సభ్యులు తెలియజేస్తూ, ప్రభుత్వం మరింత సాయం చేస్తే బాగుంటుందని సూచించారు. వీరి సూచనను గౌరవిస్తూ ఎక్స్‌గ్రేషియా మరో

(సభ్యులు హర్షధ్వానాలు ప్రకటించారు)

లక్షరూపాయలు ఎక్కువగా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. అంటే ప్రభుత్వం ఇచ్చే రూ.50వేలు, ప్రధానమంత్రి గారు ఇచ్చే లక్షరూపాయలు కాక మరో లక్ష రూపాయలు అంటే మొత్తం రెండున్నర లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషయాద్వారా వారికి లభిస్తుంది.

ప్రాజెక్టులకు సంబంధించి, డిస్‌ఛార్జ్ మేనేజ్‌మెంట్ విషయంలో చాలా బాగా పని చేశాము. ఇంతకు ముందెన్నడు లేని విధంగా చేశాము. శ్రీశైలం, నాగార్జునసాగర్‌కి వరదలు వస్తున్నాయనే విషయం చూసి ముందే కొంత ఎమ్టీ చేసే కార్యక్రమాన్ని చేశాము. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో చాలా తక్కువ ప్రాంతాలు కృష్ణ వల్ల ముంపుకు గురికాకుండా చేసిన ఘనత మా మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారిది. వారి శాఖది. నేను వారిని అభినందిస్తున్నాను.

ఇంత భారీ స్థాయిలో వరదలు వచ్చినప్పుడు, అదేపనిగా ఎపిడమిక్స్ బ్రేక్ కావడం సర్వ సాధారణమైన విషయం. ఈ ఎపిడమిక్స్ బ్రేక్ కాకుండా చేసే విషయంలో మా రోశయ్య గారి ఆధ్వర్యంలోని మెడికల్ అండ్ హెల్త్ శాఖ చాలా బాగా పనిచేసింది. వేలాది మెడికల్ క్యాంప్స్‌ని, హెల్త్ విజిట్స్‌ని చేశామని మా రెవెన్యూ మంత్రిగారు కూడా ఇందాక చెప్పారు. Five men delegation from Government of India exclusive గా వరదలు వచ్చిన సమయంలో మెడికల్ ఎమర్జెన్సీస్ చూడడానికి, ఎపిడమీస్ బ్రేక్ కాకుండా చుడడానికి National Rural Health Mission కి సంబంధించిన ఒక బృందం వచ్చి రాష్ట్రంలో వరద సంభవించిన

ప్రాంతాలను వారం రోజుల పాటు పర్యటించింది. వారు ఈ రోజు ఇక్కడకు వచ్చి చెప్పిందేమంటే ' వరదలు వచ్చినప్పుడు మళ్లీ మళ్లీ ఎపిడమిక్స్ బ్రేక్ కాకుండా చేసిన పరిస్థితి మీ రాష్ట్రంలో చేసినంత బాగా ఏ ఇతర రాష్ట్రంలో చేయలేదని రోశయ్య గారితో వారు చెప్పి వెళ్లారు.

(అంతరాయం)

మీరు గమనించండి. జనార్ధనరెడ్డి గారు You are also a doctor. మీరు అంతో ఇంతో ప్రాక్టీస్ చేసిన డాక్టర్‌వి. గడిచిన పది, 12 రోజుల్లో ఒక్క చోటైనా ఒక్క ఎపిడమిక్ వచ్చిందా. చెప్పవయ్యా. రాకుండా చూసిన ఘనత ఈ ప్రభుత్వంది కాదా. ఒప్పుకోండయ్యా. ఇంత పెద్దఎత్తున వరదలు విచ్చనప్పుడు గడచిన 53 సంవత్సరాలో రెండవ పర్యాయం మాత్రమే ఇంత పెద్ద ఎత్తున వరద వచ్చింది. చిన్న చిన్న లోటుపాట్లు, ఇన్ని లక్షల మందికి మేలు చేయాల్సి వచ్చినప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు జరిగి ఉండవచ్చు. హెలీ క్యాప్టర్ ద్వారా ఆహార పొట్లాలను విడిచే సందర్భంలో కొన్ని కొన్ని చోట్ల ఇళ్లల్లో పడక ప్రక్కన ఉన్న నీళ్లలో పడితే పడి ఉండవచ్చు. అవి కూడా ప్లాస్టిక్ ప్యాకెట్లు కాబట్టి పెద్దగా డ్యామేజ్ కాకపోయి ఉండవచ్చు. ఒక వంద ప్యాకెట్ల ఒక్కో గోనె సంచుల్లో పెట్టినప్పుడు పది, పదిహేను పగిలి ఉండవచ్చు. మిగిలిన ప్యాకెట్స్‌లో ఫుడ్ తీసుకొని తింటారు కదా. అదేదో సమస్య అయినట్లు పత్రికల్లో ప్రచురించడం జరిగింది.

ప్రతిపక్షనాయకుని హోదాలో చంద్రబాబునాయుడు ఖమ్మం జిల్లాలో పర్యటించినప్పుడు ఎవరో ముక్కిపోయినబియ్యాన్ని చూపించగా, ఆయన ఎమ్.ఆర్.ఓ.ని పిలిచి నీవు ఇటువంటి బియ్యాన్ని తింటావా అని నిలదీశారు. ఆయన దృష్టికి ఇటువంటి విషయం వస్తే అడగాలి. దాంట్లో తప్పులేదు. ఈ విషయం పేపర్‌లో వచ్చినప్పుడు నేను వెంటనే యింక్వైరీ చేయించాను. జిల్లా కలక్టర్‌తో మాట్లాడాను. అదే ఉదయం కోనేరు రంగారావు గారు, జిల్లా కలక్టర్, అధికారులు ప్రెస్ వెళ్లి ప్రతి గ్రామంలో అందరికి బియ్యం అందాయా, లేదా, ఇచ్చిన బియ్యంలో ఇబ్బంది ఏమైనా వచ్చిందా అని అడిగారు. ముక్కిపోయిన బియ్యాన్ని అందిస్తే వారిలో ఏ ఒక్కరైనా వారికి చెప్పేవారే కదా. వారు వెళ్లినప్పుడు ప్రెస్ వారు కూడా ఉన్నారు. వారైనా చెప్పేవారు కదా? స్పెసిఫిక్‌గా కలక్టర్ చెప్పినా నేను పూర్తిగా నమ్మకుండా, ఇంటెలిజన్స్ వారి నివేదిక కూడా తెప్పించుకొన్నాను. బియ్యంలో ఎటువంటి ఇబ్బందీ లేదని వారు అన్నారు. వారికి ముక్కిపోయిన బియ్యం ఎక్కడి నుండి వచ్చాయంటే... మా వారు చెప్పిందేమంటే, ఆ గ్రామంలో అంతకు ముందు కొన్ని ఇళ్లలో నీరు వచ్చినప్పుడు అప్పటికే ఇంట్లో ఉన్న బియ్యం తడిసిపోతే, ముక్కిన బియ్యం గవర్నమెంట్ ఇచ్చిన బియ్యంగా చూపించి ఉంటారు. అదే నిజం అనుకొని ప్రతిపక్షనాయకుడు ఎమ్.ఆర్.ఓ.ను నిలదీస్తే ఎట్లా. ఆఫీసర్లు, కలెక్టర్స్ ప్రాణాలకు తెగించి పనిచేశారు. అందులో ఏమాత్రం తేడా లేదు. ఇంతకు ముందు సూర్యారావు గారు కూడా ఈ విషయాలు చెప్పారు. ఒక్క 5 నిమిషాల ముందు ఆ కట్ట నుండి కలెక్టర్‌ని లాక్కుపోకపోతే కలక్టర్ The Collector would have definitely got washed away along with the floods.

చిట్టిఅబ్బాయి విషయానికి వస్తే, ఆయన కొన్ని గ్రామాల్లో రిలీఫ్ మెజర్స్ ఇవ్వడానికి వెళ్లినప్పుడు He was about to be got washed away. ప్రాణాలకు తెగించి వారిని రక్షించే ప్రయత్నం చేశాడు. అదే చిట్టి అబ్బాయి విషయంలో ఏదో తప్పు చేసినట్లు చూపించారు. చిట్టిఅబ్బాయి విషయం పేపర్‌లో వస్తే, సంబంధిత విషయంలో I checked with Intelligence sources. అక్కడ చిట్టిఅబ్బాయిని కావాలని నిలదీసింది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక రౌడీ షీటర్. He was involved in a murder case. ఆయన సెక్షన్ 302 క్రింద ఇన్‌వాల్వ్ అయ్యాడు. అటువంటి వ్యక్తి, చిట్టి అబ్బాయి తో ఏదో ఒక తగాదా పెట్టుకోవాలని చూస్తే, కులం పేరుతో దూషిస్తూ, వెనుకబడిన కూలనికి చెందిన వాడు కావడమే చిట్టి అబ్బాయి తప్పు అయినట్లు,

కులం పేరుతో దూషించినా అప్పటికీ చిట్టి అబ్బాయి రెస్పాండ్ కాలేదు. కొట్టడానికి ప్రయత్నం చేయలేదు. ఎదురుపడి తిట్టలేదు. తాను దిగేటప్పుడు ఫోటో తీసి ఆ ఫొటోలు వేయించడం జరిగింది.
మ. 2.40

ఇది ఏ మాత్రం సమంజసం కాదు. పత్రికలలో రాసిన విషయాలు కొంచెం చూడండి. నేను ఒక విషయం తమకు చెప్పాలి. 9 వ తేదీకి బహుశా రెండు రోజుల ముందు అనుకుంటాను నేను భద్రాచలం వెళ్లాను. 9th if my rememberance is right. 7 తేదీన నేను భద్రాచలం వెళ్లాను. ఈస్టు గోదావరి నుంచి భద్రాచలం వెళ్లాను. అదే వారన్నట్లు 6 వ తేదీన అనుకుంటా భద్రాచలం వెళ్లాను. 4 – 5 తేదీలలో ఉత్తర కోస్తాలో ఉన్నాననుకుంటా. I am not very sure. He was in East Godavari district. ఆ రోజు భద్రాచలంలో ఒక రిలీఫ్ క్యాంప్ జరుగుతున్నది. జరుగుతూ ఉంటే, దానికి సంబంధించి ఆ క్యాంప్ ఏ విధంగా జరుగుతోందని దాని మంచీ చెడూ అడిగాను. అక్కడి వారితో మాట్లాడాను. తర్వాత నాకు తెలిసింది, అక్కడకు అంతకు 2 రోజుల ముందే ఒరిస్సా నుంచి ఒకరు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కొందరు వారి వారి సొంత పనుల మీద అక్కడకు వచ్చి ఉన్నారని. వారు ఈ పరిస్థితులు ఏర్పడటంతో తిరిగి వారి ప్రాంతాలకు చేరుకో లేక పోయారని తెలిసింది. అయితే .....

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీరు మాట్లాడినప్పుడు మేము వింటున్నాము. మేము మాట్లాడేప్పుడు వినే ఓపిక లేకపోతే ఎలాగండీ? కొంచెం వినండి సార్. ఎందుకంత రన్నింగ్ కామెంటరీ . కోపం కాదండీ. బాధ . వరదలు వస్తే, దాని గురించి చెబితే మీకు నవ్వులాట. వరదలు వస్తే అక్కడికి వెళ్లి విక్టరీ సైన్లు . ' ఏం పద్ధతులు ఇవి? ఊరుకోండయ్యా .'

నేను భద్రాచలం వెళ్లాను. అంతకు రెండు రోజుల క్రితం ఒరిస్సా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు, ఈ వరదల మూలంగా తమ ప్రాంతాలకు వెళ్లలేక పోతున్నామని, కాబట్టి తమకు వారి ప్రాంతాలకు పోయేందుకు బోట్లును ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టరును, సబ్ కలెక్టరును అడిగినట్లు తెలిసింది. వారలా అడిగినప్పుడు కలెక్టరు గారు, ' మీకు కాదు ప్రిఫరెన్సు మీరు సేఫ్ ప్లేస్‌లో ఉన్నారు. ప్రియారిటీ ఇవ్వవలసింది ఎక్కడైతే ఇబ్బందులలో ప్రజలు ఉన్నారో వారిని రక్షించేందుకు. అందుకోసం ఇప్పుడు ఇక్కడ బోట్లును వాడుతున్నాము. అలాంటి వారికి భోజనాలు, మంచి చెడుల వంటివి చూసేందుకే వాడుతున్నాము. మీరు తొందరపడకండి. మీరు సేఫ్ ప్లేస్‌లో ఉన్నారు కదా, ఇక్కడే ఉండండి ' అని చెప్పారుట. నేను కూడా వారితో అదే విషయం చెప్పాను. ' తొందరెందుకు? భోజనాలు అవి జరుగుతున్నాయి కదా? కష్టపడుతున్న వారికి సహాయం చేయాలి. ఇక్కడే ఉండండి , రెండు మూడు రోజుల తర్వాత ఏర్పాట్లు చేస్తారు , అప్పుడు వెళుదురుగాని ' అని అన్నాను. అప్పుడు వారు ఊరుకున్నారు. మరుసటి రోజు కాక, ఆ మరుసటి రోజు వాళ్లు ధర్నా చేశారు. వారిని ఊరికి పంపించమని. అది వార్తా పత్రికలలో వచ్చింది. వార్తా పత్రికలలో దానిని పెద్దగా ప్రచురించారు. ఆ విధంగా ఎందుకు ధర్నా చేయబడిందో, ఎవరు చేశారో ఆలోచన చేయకుండా ఆ పత్రికల వారు ధర్నా చేశారని ప్రచురించారు. దానిని గమనించండి. చిన్నచిన్న విషయాలను వార్తా పత్రికలలో బ్యానర్ హెడ్ లైన్స్‌లో ఇస్తారు. Well. We have highest regards for the Papers. 11 – 12 వ తేదీలలో వరదల ఇబ్బందుల తర్వాత వారికి శాశ్వతమైన ప్రయోజనం జరగాలన్నదే మా ఉద్దేశ్యం . 1986 వ సంవత్సరం లో వరదలు వచ్చాయి. 1996 వ

సంవత్సరంలో మళ్లీ వరదలు వచ్చాయి. ఇంత పెద్ద ఎత్తున వరదలు కనీసం 10 సంవత్సరాలకు ఒకసారి ఇంచుమించు వస్తున్నాయి. 1986 వ సంవత్సరంలో వచ్చిన వరదల సమయంలో తిరిగి ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో 480 కి.మీ. గోదావరిలో పోలవరం కింద బండ్స్ కరకట్టలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని ఆ రోజు పని మొదలు పెట్టారు. 480 కి.మీ లలో బండ్స్‌ను స్ట్రెంగ్తన్ చేయడం అన్నది ప్రధాన ఉద్దేశ్యం . అప్పుడు పనులు మొదలు పెట్టి 80 కి.మీ చేశారు. మిగిలిన 400 కి.మీ. అప్పుడు పూర్తి చేసి ఉంటే ఈ సమస్య ఇప్పుడు వచ్చి ఉండేది కాదు.

ఈ 480 కి.మీటర్లతోబాటు ఇంకా ఖమ్మం, వరంగల్ జిల్లాకు సంబంధించి, ఏ ప్రాంతంలో, ఎక్కడైతే అవసరం ఉంటాయో అక్కడ అన్ని ప్రాంతాలలో, ఇవి కాకుండా వంశధార, నాగావళి ప్రాంతాలలో అవసరం ఉన్న చోట్ల ఈ కరకట్టలను పూర్తి చేసి, పూర్తిగా స్ట్రెంగ్తన్ చేసే కార్యక్రమం తప్పనిసరిగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదాము. వారు ఎంత ఇస్తే అంత తీసుకుందాం . ఇచ్చినా ఇవ్వక పోయినా కరువు వచ్చినప్పుడు మళ్లీ మళ్లీ ఇటువంటి పరిస్థితులు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దీనికి సంబంధించి దాదాపు ఒక్క గోదావరికి సంబంధించిన ఫండ్స్ రూ. 650 కోట్లు, పోలవరం పైన గోదావరి, నాగావళి, వంశధారలకు రూ. 1000 కోట్లు అవుతాయని నేను అధికారులను పిలిపించి ఒక రెవ్యూ మీంటింగును అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. ఆరోజు ఇరిగేషన్ మినిస్టరుగారు కూడా అక్కడ లేరు. వారు ఈస్టు గోదావరి జిల్లాలో ఉన్నారు. వారికి సంబంధించిన ఆఫీసర్సును పిలిపించి ఆగస్టు మాసం చివరిలోపు ఎస్టిమేషను తయారు కావాలని, సెప్టెంబరు మాసం చివరిలోపు టెండర్సు పిలచే కార్యక్రమం పూర్తి చేయాలని, అక్టోబరులో పనులు మొదలు పెట్టి , వచ్చే సంవత్సరం జూన్‌లో పనులు పూర్తి చేయాలని, ఆవిధంగా పనులు పూర్తి అయి మళ్లీ ఇటువంటి పరిస్థితులు రాకుండా ఉండే విధంగా చేయాలన్న విధంగా , ఇంత పెద్ద నిర్ణయం తీసుకుంటే దానిని గురించి ప్రచారం ఎలా చేస్తున్నారంటే..... రాష్ట్రంలో అత్యధిక సర్క్యు లేషన్ ఉన్న వార్తా పత్రికలో 12 వ పేజీ చివరన ఎక్కడో 3 సెంటీ మీటర్సులో ప్రచురించారు.

అధ్యక్షా, పత్రికలు వాటి జోలికి నేను పోదలచుకోలేదు. ఫ్రీడం ఆఫ్ ప్రెస్ అంటే నాకు గౌరవం ఉంది . కానీ దురదృష్టవశాత్తూ ఫ్రీడం ఆఫ్ ప్రెస్ అంటే ఫ్రీడం ఆఫ్ జర్నలిస్ట్స్ కాదు. ఫ్రీడం ఆఫ్ మేనేజ్‌మెంట్ అయిపోయింది. మేనేజ్‌మెంట్ ఏ విధంగా చెబితే వారి ఆలోచనలను బట్టి చేయవలసిన పని లేదు. We are not going into that. రామోజీ రావు నాతో మట్లాడూతూ తాను జర్నలిస్ట్‌లను ఈ విధమైన పద్ధతిలో రాయమని తాను చెప్పమని అన్నారు. నేను ఆ రోజే అన్నాను రామోజీ రావుతో, మీరు చెప్పవలసిన పని లేదు. మీరు గడచిన 30 , 40 సంవత్సరాలుగా మీరు పేపర్ పెట్టిన సంవత్సరం నుంచీ ఇందిరాగాంధీ గారి కుటుంబానికి పూర్తిగా వ్యతిరేకతే అన్న విషయం అందరికీ తెలుసు. మీ వద్ద పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ తెలుసు. రామారావును 1983 వ సంవత్సరంలో రాజకీయాలలోకి తీసుకు వచ్చే విషయంలో పూర్తి మీరు పాత్ర వహించిన విషయం అందరికి తెలుసు. ఆ తర్వాత రామారావును దించిన విషయం, చంద్రబాబు నాయుడును అధికారంలోకి తీసుకు వచ్చిన విషయంలో మీ పాత్ర అందరికీ తెలుసు. కాబట్టి నేను దీనికి సంబంధించి , మీ ఆలోచనా పద్ధతులకు సంబంధించి విషయాలు చెప్పవలసిన పని లేదు. మీ ఆలోచనలను బట్టి మీకు సంబంధించిన వారందరు పని చేస్తారని అన్నాను. నేను ఇంక ఈ విషయాలలోకి పోదలచుకోలేదు. ఒకటి మనవి చేస్తున్నాను. పత్రికలు అంటే ఫ్రీడం ఆఫ్ ప్రెస్. అది అంటే మాకు చాలా గౌరవం . కాని వారిని కొంచెం వార్తలను ఆబ్జెక్టివ్‌గా ప్రెజెంట్ చేయమని చెప్పవలసిందిగా కోరుతున్నాను. దేనికి సంబంధించిన దానికి కావలసిన ఇంపార్టెన్స్ దానికి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మేము తప్పులు చేస్తే చెప్పండి. మేము

చేసిన తప్పులు దయచేసి చూపించండి. వాటిని కరెక్టు చేసుకోవడానికి మా సాయశక్తులా మేము పని చేస్తున్నాము. దురదృష్టం ఎంత దూరం పోతోందంటే ఆగస్టు 15 వ తేదీన భారత ప్రధాని ఎర్రకోట పైన నుంచి జాతిని ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగం కూడా ఎక్కడో లోపలి పేజీలలో ప్రచురించారు. మెయిన్ పేజీలో బ్యానర్ హెడ్ లైన్స్‌లో రాలేదు. అనవసరమైనవి కొన్ని బ్యానర్ హెడ్ లైన్స్‌లో మెయిన్ పేజీలలో వస్తాయి. నేను దీని గురించి డీటెయిల్డుగా మాట్లాడను. I am not going into that. నేను ఒకటైతే మనవి చేయదలచుకున్నాను. ఈ రోజు వచ్చిన the disaster is a very చాలా పెద్దిది. పోతే మళ్లీ మళ్లీ ఇటువంటివి రాకుండా చూసుకోవడం ఒకటి. వచ్చినా వాళ్లకు ఏ విధమైన ప్రయోజనం కలిగిస్తున్నామో ఒకటి. ఈ రెండు విషయాలలో ఎక్కడా కూడా మేము ఫెయిల్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం చాలా జాగ్రత్తగా పనిచేసింది. అన్ని రకాలుగా అందరూ కష్టపడి వారి ప్రాణాలను కూడా లెక్క చేయకుండా కష్టపడ్డారు. ఎంపిక కాబడ్డ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ కూడా వారి వారి పరిధిలో బాగా కష్టపడ్డారు. శాసన సభ్యులు లేక స్థానికి సంస్థల ప్రతినిధులుగానీ, సంఘ సేవకులు గానీ ప్రతి ఒక్కరూ కూడా ఎవరికి చేతనైన విధంగా ఉన్న లిటిగేషన్ తగ్గించడానికి ప్రయత్నం చేశారు.

మ.2.50

మనందరం కూడా కష్టపడదాము. ఇవాళ వచ్చిన వాళ్లకి మనం ఎంత ఎక్కువ మేలు చేయగల్గితే అంత ఎక్కువగా చేద్దాము. రైతాంగాన్ని పూర్తిగా ఆదుకోవలసిన అవసరం వున్నది. అందుకే ఇన్‌పుట్సు సబ్సిడీ కాకుండా సీడ్సు సబ్సిడీ కూడా ఇచ్చాము. పోయిన సంవత్సరం అంతకు ముందు సంవత్సరం కంటే ఇన్‌పుట్సు సబ్సిడీ 25 శాతం పెంచాము. అది చాలదు అన్నట్టుగా మళ్లీ సీడ్సు సబ్సిడీ కూడా ఇచ్చాము. ఏ విధంగా వీలుంటే ఆ విధంగా రైతాంగాన్ని, బీదవాళ్లను ఆదుకొనే విషయంలో మా ప్రభుత్వం ఏ కొంచెము కూడా దయార్ద్ర హృదయానికి తక్కువ లేనేలేదు అనే విషయాన్ని మనవిచేస్తూ మాతోబాటు మీరు ముందుకు రండి. తప్పనిసరిగా మనందరం కలసి కూడా వచ్చిన ఇబ్బందుల నుంచి రాష్ట్రాన్ని బయట వేసుకుందాము. ఇక్కడే కాదు ఇబ్బందులు రేపు మళ్లీ మనం కరువు గురించి మాట్లాడుకోబోతున్నాము. కరువు పరిస్థితి ఉంది. చాలా ఇబ్బందులు ఉన్నాయి . దాదాపు రాష్ట్రంలో 8,9 జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ చాలా ఇబ్బందులు ఉన్నాయి. వాటిని కూడా పట్టించుకోవలసిన అవసరం వున్నది. వరద కానీయండి కరువు కానీయండి ఒక్క నేచరల్ కలామిటి వచ్చినా కూడా .... I will only take this opportunity to called upon all the Members irrespective of party affiliations, to come together and work together in the best interests of the State. Let us all rise above party lines and see that all these problems will be mitigated to the best extent possible.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను, ఇవాళ రిలీఫ్ కొంతవరకు అయినా కన్సిడర్ చేస్తారని అనుకున్నాము. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఆయన టూరు వెళ్లినప్పుడు వారు ఎనౌన్సు చేసింది ఆపద్బంధు పథకం దాంట్లో 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ఇళ్లు పోయిన వారికి ఐఎవై క్రింద ఇళ్లు. ఐఎవైక్రింద ఇచ్చిన ఇళ్లు అన్ని వరదలో పోయిన వాళ్లకి, లేకపోతే ఎక్కడైనా ఫైర్ యాక్సిడెంటు అయితే ఇవ్వాలని చాలా స్పష్టంగా వుంది. ఆటోమ్యాటిక్‌గా వచ్చే ఇళ్లు , ఆపద్బంధుకు ఎవరు రికమెండేషన్ అవసరం లేదు, ఆటోమ్యాటిక్‌గా వస్తుంది. మేము చెప్పాము హ్యూమన్ యాంగిల్‌లో ఆలోచించండి, మానవతాదృ క్పథంతో మీరు వెళ్లండి అని . ప్రధాన మంత్రి గారు వచ్చినప్పుడు మీరు ఇవ్వలేదని చెబితే దానికి మమ్ములను క్రిటిసైజ్ చేశారు. ప్రధాన మంత్రిగారు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారు. ఇప్పుడు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారు. హ్యూమన్ యాంగిల్ మేము చెబుతున్నా మంత్రిగారు ఏమి తగ్గించలేదని అంటున్నారు.

ఈ నెల 4వ తేదీన జి.ఒ. నెం .24627 విడుదల చేశారు. దాని ద్వారా నష్టపరిహారం 1500 రూపాయలు నుంచి 1200 రూపాయలు చేశారు. అదే మాదిరి వెయ్యి రూపాయలు నుంచి 800 రూపాయలు చేశారు. మేము క్రిటిసైజ్ చేసిన తరువాత 13.8.06 జి.ఒ. నెం .1157 ఇచ్చి 1200 రూపాయలు నుంచి 2 వేల రూపాయలు చేశారు, 750 రూపాయలు నుంచి 1200 రూపాయల చేశారు. అంటే మళ్లీ మీరు మార్చారు. హ్యూమన్ యాంగిల్ ఏమి వుందో మీరు అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మీరు అంటున్నారు హ్యూమన్ యాంగిల్ వుంది అన్నప్పుడు పేద వాడికి ఇచ్చే పరిహారం ఎంత దారుణంగా ఇచ్చారో ఆ విషయాన్ని మేము చెప్పాము. దానిపైన మీరు ఇవి అన్ని ఇప్పుడు మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను, మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. మన రాష్ట్రానికి వేరే రాష్ట్రానికి ఎంత తేడా వుందో ఒకసారి చూడండి. చత్తీస్‌ఘడ్‌లో కూలిన ఇంటికి 10 వేల రూపాయలు ఇస్తున్నారు. మనం 2 వేల రూపాయలు ఇస్తున్నాము. వస్త్రాలకు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు, మనం 500 రూపాయలు ఇస్తున్నాము. వంట పాత్రలకు 500 రూపాయలు, మనం 500 రూపాయలు, పాక్షికంగా కూలిపోయిన ఇంటికి 6 వేల రూపాయలు ఇస్తున్నారు, మనం 1200 రూపాయలు ఇస్తు న్నాము. ప్రక్క చుట్టు నీరు వుంటే వచ్చిన కూడా ఊర్లో మెరిన్ అయిపోతే 240 రూపాయలు, గేదకు 4,125 రూపాయలు ఇస్తారు. మేకకు 400 రూపాయలు ఇస్తారు. మేము ఎన్నో సార్లు చెప్పాము కూడా అంతా హ్యూమన్ యాంగిల్ వుంది అందరికి బ్రహ్మాండంగా ఇచ్చామని మాట్లాడుతున్నారు. నేను రాష్ట్రం అంతా కూడా తిరిగాను అతిభయంకరమైన పరిస్థితి పంటలు పెట్టిన తరువాత ఈ రోజు పూర్తి పంట అంతా పోయింది. ఎకరా వరి పంటకు 7,8 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. ప్రత్తికి 8 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. నేను స్వయంగా చూశాను మంత్రిగారు అంతా చూశారో లేదో నాకు తెలియదు కాని స్వయంగా చూశాను. ప్రత్తి పూర్తిగా కుళ్లి పోయింది వరి పూర్తిగా కుళ్లిపోయింది చెరకు తోట అయితే కొట్టుకొని వెళ్లిపోయింది. వేరుసెనగ, కూరగాయలు, మొక్కజొన్న ఇవి అన్ని పోయాయి. మేము అడిగింది ఇంత పెద్ద ఎత్తున పోయినప్పుడు జొన్నలు, సజ్జలకు అయితే 3 వేల రూపాయలు ఇవ్వమని, మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు, సోయాబీను హెక్టారికి 4 వేల రూపాయలు ఇవ్వమని వరి, ప్రత్తి, చెరకు, వేరుశనగ, కూరగాయలకు అయితే హెక్టారుకు 5 వేల రూపాయలు, వాళ్లు ఎకరాకు 8 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. మనం అడిగేది హెక్టారుకు 5 వేల రూపాయలు ఇచ్చారు. పండ్ల తోటలకు 7,500 రూపాయలు ఇవ్వమని, మామిడి, నిమ్మ, జామా, సపోట 7,500 రూపాయలు, అరటికి 10 వేల రూపాయలు, తమలపాకు సెంట్‌కి 250 రూపాయలు, పొగాకు 500 రూపాయలు, ధనియాలు వీటికి 4 వేల రూపాయలు అని మేము అడిగితే మరి ఎక్కువ అడిగామని అన్నారు, వాళ్లు నష్ట పోయింది దాంట్లో 20 శాతం, 10 శాతం ఇవ్వమన్నాము. ఆ విధంగా ఆలోచించుకొంటే ప్రభుత్వం కూడా ఆలోచించి కొంచెము ఉదారంగా ఇవ్వాలని చెప్పి అన్నాను. మీరు ఆలోచిస్తే అప్ప టికిఇ ప్పటికి పరిస్థితులు మారుతున్నాయి, మారుతున్న పరిస్థితులు దృష్ట్యా మనం ఆలోచించుకోవాలి. మీరు ముందు జాగ్రత్తలో పూర్తిగా ఫెల్యూరు అయ్యారని చెప్పాము. ఇప్పుడు నేను ఆ మాట చెబుతున్నాను. ప్రధాన మంత్రికి ఇచ్చిన మెమొరాండంలో 1014 కోట్ల రూపాయలు నష్టం అని చెప్పారు. ఫైనాన్సు మినిస్టర్ ఆలోచించాలి, రిలీఫ్ మినిస్టర్ ఆలోచించాలి మీ ప్రభుత్వంఎంత యాక్టివ్‌గా పనిచేస్తుందో అసెస్‌మెంటు ఎంత పర్‌ఫెక్టువ్‌గా చేస్తున్నారో మీరు ఆలోచించాలి . మేము మీకు సహకరించాలని ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రిని మేము కలిశాము. వరదల కోసం వచ్చిన సెంట్రల్ టీమ్‌ని కలిశాము. ఆ రోజు చెప్పాము, మీరు ఇచ్చిన వెయ్యి కోట్ల రూపాయలు తక్కువ ఎసెస్‌మెంట్, ఇంకా ఎక్కువ నష్టం కలిగిందని చెప్పాము. మీరు అసెంబ్లీలో ఇచ్చింది 1435 కోట్ల రూపాయలు నష్టం అని ఇచ్చారు. ప్రధానమంత్రికి ఇచ్చింది 1014 కోట్ల రూపాయలని ఇచ్చారు. మొన్న సెంట్రల్ టీమ్‌ని అడిగిన మొత్తం చూస్తే 3616 కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని చెప్పారు. నష్టం మీ స్టేట్‌మెంటులో 3 రకాలుగా ఇచ్చి మనకు

జరిగిన నష్టం తక్కువగా చూపించారు. మనం ఇచ్చినప్పుడు ఎక్కడ కూడా మీరు చెప్పిన దాంట్లో, ఫైనాన్సు మినిష్టర్ ఇప్పుడు చెప్పి అప్పుడు ఇన్షియల్ ఎస్టిమేట్సు మీరు ఒక మాట కూడా చెప్పవచ్చు. ఎప్పుడు కూడాడు కూడా ఒక పద్దతి ప్రకారం ..........................

శ్రీ కె.రోశయ్య:అధ్యక్షా, ఇప్పుడు ప్రిలిమనరీ నష్టం అంటే ఫ్లడ్సు ఉండగానే ఎస్టిమేట్ వచ్చింది. వారికి సంపూర్ణమైన అనుభవం వుంది ఫ్లడ్ రిసీడ్ అవుతున్న కొద్ది డిఫరెంటు ఎస్టిమేట్సు వస్తావుంటాయి. నిన్న సెంట్రల్ టీమ్ వచ్చినప్పుడు వారు కూడా ఇదే అభిప్రాయంలో ఉన్నారు. సరిగా అడిగాలి అని నిన్న ఫైనల్‌గా ఫ్లడ్ రిసీడ్ అయి లాస్ వచ్చాయి కాబట్టి ఎస్టిమేట్సు ఫిగర్సు వచ్చాయి అంతే తప్పా వారికి ఒకటి, వీరికి ఒకటి కాదు . మామూలుగా ... as and when we will get estimates, we will revise them. కనుక అదనంగా సాయం అడగడం కోసం అంకె ఇదే ఇన్‌ఫ్లేట్ చేసినారు, ఎసెస్‌మెంటు లేటెస్టుగా వచ్చినటువంటి ఎసెస్‌మెంటు బేస్ చేసుకొని ఇచ్చాము. ఇదివరిలో మీరు కూడా దయచేసి ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి, ఇమీడియట్‌గా వచ్చినటువంటి ఫిగర్సు ఎస్టిమేట్ ఒక రకంగా వుంటుంది. రిసీడ్ అయిన తరువాత యాక్టువల్ ఎసెస్‌మెంటు మరొకరకంగా వుంటుంది. ఇది నేను ఊరికే ఫర్ సబిమిషన్ తప్ప ...but not to contradict it.
మ.3.00

DR. Y.S. RAJASEKHARA REDDY: In continuation of what Rosaiah said, కేంద్ర హోంమంత్రిగారికి సుమారు రూ.1014 కోట్లతో ఒక రిపోర్ట్ ఇచ్చినప్పుడు ఆ రిపోర్ట్‌లో క్లియర్‌గా మెన్షన్ చేశాము. We mentioned in black and white that this is only a preliminary report, ఇంకా చాలా ఏరియాస్‌లో ఫ్లడ్ రిసీడ్ కాలేదు, ఫ్లడ్ రిసీడ్ అయిన తరువాతగాని ఎంత లాస్ అనేది తెలియదు అని అప్పుడు అన్నాము. ప్రైమ్ మినిస్టర్‌గారు వచ్చినప్పుడు కూడా సుమారు రూ.1400 కోట్లు మెన్షన్ చేశాము. బేసిక్‌గా ఒక రిపోర్ట్ అంటూ ఇవ్వాలి. లేనిది, కన్పించనిదీ ఇవ్వలేము. Afterall government is the responsible government. Whatever we see must be reported as close to the truth as possible. ఆవిధమైన ఆలోచనే తప్ప ఎక్కువ ప్రాజెక్ట్‌చేసి ఎక్కువ మేలు సంపాదించకూడదనేది మాకు ఎందుకు ఉంటుంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఫస్టునుండి మీరు ఎసెస్ చేయటంలో ఫెయిల్ అయ్యారు కాబట్టే ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయని చెప్పాము. ఇవి నేను ఇచ్చిన ఫిగర్స్ కావు. 4వ తేది వరదలు వచ్చాయి. మీరు అసెంబ్లీలో 17, 18వ తేదీలలో సమాధానం ఇచ్చారు. అప్పటికే 14 రోజులు అయిపోయింది. ఈనాడు సెంట్రల్ టీమ్ కూడా వచ్చింది. ముందు జాగ్రత్త ఉండకపోవటంవలననే నష్టం వస్తుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. జాగ్రత్తగా లేకపోతే మనకు ఇంకా నష్టం వస్తుంది కాబట్టే చెప్పాను. పోయిన సంవత్సరం వరదలు వచ్చినప్పుడే మీకు చెప్పటం జరిగింది. ఇంతవరకు కొన్నింటినీ పట్టించుకోనే లేదు. అది కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. అదేవిధంగా సునామీ వచ్చినప్పుడు చాలా డబ్బు వచ్చింది. అది మొత్తం ఖర్చు పెట్టారో, లేదో తెలియదు. చాలా చోట్ల కంప్లైంట్స్ ఉన్నాయి. మనం ముందుగానే జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువ ప్రాజెక్ట్ చేయటం, ఆరోజు కూడా చెప్పాము. పి.ఎమ్.గారు వచ్చినప్పుడు వారిని కలిసి వారికి కూడా చెప్పాము. కేంద్రంనుండి డబ్బులు తీసుకురావటంలో మేము కూడా సహకరిస్తాము. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో మేమే రెయిజ్ చేశాము. మీ ఎమ్.పి.లు రెయిజ్ చేయకపోయినా మా తెలుగుదేశంపార్టీ ఎమ్.పి.లు రెయిజ్ చేశారు. ఈ విషయంలో మీతోనే ఉంటాము. అందరికీ సహాయం అందేవరకు మానిటర్ చేయాలి. కాని మీరు ఆ విషయంలో ఫెయిల్ అయ్యారు. అది గుర్తుపెట్టుకోవాలి. వంశధారకు జులై నెలలో బ్రీచెస్ అయ్యాయి.

అప్పటినుండి ఒక నెల టైమ్ ఉన్నది. ఆ నెలలోనే మీరు కూర్చుని సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే రెండవ సారి వరదలు వచ్చినప్పుడు ఆ ఊర్లు అన్నీ మునిగిపోయేవి కావు. జులైకంటే ముందు రైతులు నారుమళ్లు పెట్టుకున్నారు. అవన్నీ కొట్టుకుపోయాయి. మన ఫెయిల్యూర్‌కు రైతులను పనిష్ చేయటం సబబా? వారికి 100% లేక 90% సబ్సిడి ఎందుకు ఇవ్వరు? మీ గవర్నమెంట్ పూర్తిగా ఫెయిల్ అయినది. కె.సి. కెనాల్ పరిధిలో వరదలు వచ్చినప్పుడు సోయాబీన్‌కు 90% సబ్సిడి ఇచ్చి ఆనాడు రైతులను ఆదుకున్నాము. ఆ విషయాన్ని ఒక్కసారి వెరిఫై చేసుకోండి. గోదావరి విషయం మీరు చెప్పారు. గోదావరి గేట్లు మీరు ఎత్తలేదు. అక్కడ మెయింటెనెన్స్ సరిగా లేదు. అదేవిధంగా గండ్లు పడతాయని చెప్పినప్పుడు కలెక్టర్ అక్కడకు పోయారని చెప్పారు. ధవళేశ్వరంవద్ద 32, 37 గేట్లు పనిచేయలేదు.

గుజరాత్‌లో వరదలు వచ్చినప్పుడు వారు ఎక్కడెక్కడ ఫెయిల్ అయ్యారో సమీక్ష చేసుకోవటానికి ఒక కమిటి వేశారు. అదేవిధంగా జుడిషియల్ ఎంక్వైరీ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. దానిపై సమీక్ష చేసుకోవచ్చు. తద్వారా భవిష్యత్తులు అటువంటి తప్పులు పునరావృతం కాకుండా చేసుకోవచ్చు. ప్రభుత్వం వరదల విషయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. Proper maintenance of gates చేయలేకపోయారు. వంశధారకు బ్రీచెస్‌పడిన విషయంలో మీరు సకాలంలో స్పందించలేకపోయారు. కనుక దీనిపై జుడిషియల్ ఎంక్వైరీ వేయండని డిమాండ్ చేస్తున్నాము. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి. వ్యవసాయంగురించి మేము కొన్ని విషయాలు చెప్పాము. ఈ రంగం చాలా నష్టపోయింది కాబట్టి మేము కోరిన సహాయం వ్యవసాయ రంగానికి అందించాలి.

ఈనాడు 14 పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ ఉన్నది. మిగిలినవాటికి ఇన్సూరెన్స్ లేదు. వాటికి కూడా ఇవ్వాలి. గ్రామాన్ని ఒక యూనిట్‌గా చేసుకునే అవకాశం ఉన్నది. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ అవసరం లేదు. క్రాప్ కటింగ్స్, శాంపిల్స్ గ్రామంవారీగా తీసి రికార్డ్స్ మెయింటైన్ చేస్తే దానిని ఇంప్లిమెంట్ చేయవచ్చును. కనుక గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఇన్సూరెన్స్‌ను క్లెయిమ్‌చేసే పరిస్థితి రావాలి. అది చేస్తారో, లేదో చెప్పాలి. ఇసుకమేటలు వేశాయి. పరిస్థితి చాలా బాధాకరంగా ఉన్నది. ఈ ఇసుకమేటలు తీసివేయటంకోసం ప్రభుత్వం ఏదో ఒక రకంగా సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. పాడిపశువులు చాలా నష్టపోయారు.

మిస్టర్ స్పీకర్: త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నిన్న, ఈరోజు సభ లో మనం చూస్తున్నాము. మంత్రులందరూ రెండు గంటలు రిప్లై ఇచ్చారు. నేను 10 నిమిషాలు ఎక్కువ టైమ్ తీసుకుంటే ఎక్కువ టైమ్ తీసుకున్నానని అంటున్నారు. ఈరోజు వారు ఎంత టైమ్ తీసుకున్నారు? ప్రజలకు మేలుకలిగే సమస్యలపై చర్చించాలి. ఈనాడు పాడిపశువులుపోతే వారేమి చెబుతున్నారు? ప్రభుత్వపరంగా వారికి సహాయంచేయాలి. కొంతవరకు మీరు సహాయం చేయండి. డి.ఆర్.డి.ఎ.పరంగా ఇచ్చి అయినా నష్టపోయిన వారందరినీ ఆదుకోవాలి. ఇళ్లు పూర్తిగాపోతే రూ.3,000 ఇవ్వండి. పాక్షికంగాపోతే రూ.1,500 ఇవ్వండి. బట్టలు, వస్త్రాలు కోల్పోయినవారికి రూ.1,500 ఇవ్వండి. ఈవిధంగా కొంతవరకు వారికి ఆర్థిక సహాయం అందించండి. వారికి పనులు లేవు. చాలావరకు ఇబ్బందులలో ఉన్నారు. కనీసం 40 కిలోల బియ్యం, 10 లీటర్ల కిరోసిన్ ఇవ్వాలి. నేను రాష్ట్రంలో 8 రోజులు తిరిగాను. 8 రోజులు తిరిగాను కాబట్టే వారుపడిన బాధ, ఆవేదన ఈనాటికీ నాకు కళ్లముందు కన్పిస్తు

న్నాయి. మత్స్యకారులు ఎంత అవస్థలో ఉన్నారంటే వీరి పడవలు, వలలు పోయాయి. చాలామంది రోడ్లమీద పడ్డారు. కనీసం వారికి ఒక వల, ఒక పడవ, ఒక సైకిల్ ఇచ్చి ఆదుకోవాలి. ఇటీవలి కాలంలో వారిని ఎక్కడా ఆదుకున్న దాఖలాలు లేవు. చేనేత కార్మికుల మరమగ్గాలు పూర్తిగా పోయాయి. వారి మరమగ్గాలు పూర్తిగా రిపెయిర్ చేయించి ఇస్తారా. ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించి వారిని ఆదుకుంటారా? చిల్లర దుకాణాలవారు చాలామంది ఇరవై, ముప్పైవేలు నష్టపోయారు. ఎటువంటి ఆర్థిక సహాయంచేసి వారిని ఆదుకుంటారు? విద్యార్థులకు పుస్తకాలు లే కుండాపోయాయి. కనీసం వారికి ఉచితంగా పుస్తకాలు ఇచ్చి కాలేజ్ ఫీజులు రద్దుచేయాలి. చాలా ఇళ్లు పూర్తిగా ముంపుకు గురయ్యాయి. కనీసం వాటిల్లో ఉండగలిగే పరిస్థితి కూడా లేదు. ముంపుకు గురైన ఇళ్లలోని విద్యుత్ బిల్లులను మాఫీచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఏడుకొండలు అనే వ్యక్తి భద్రాచలంవద్ద సుమారు 200 మందిని కాపాడాడు. సెంట్రల్ టీమ్‌కూడా వెళ్లి అతనిని అప్రీషియేట్ చేసింది. మీరు పదివేలు ఇచ్చి అయిపోయిందని అన్నారు. ఈస్ట్ గోదావరిలో కూడా ఈవిధంగా కాపాడుతూ ఒకతను చనిపోయాడు. ఈవిధంగా చేసినవారు వెస్ట్ గోదావరిలో కూడా నలుగురు ఉన్నారు. అటువంటివారికి అయిదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. అంతేకాకుండా బ్రేవరి అవార్డ్ల కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా అటువంటివారిని రికమెండ్ చేయాలి. పంటలు పూర్తిగా నష్టపోవటం జరిగింది. ఈసారి పంటలు వచ్చే అవకాశమే లేదు. వచ్చినా చాలా తక్కువ దిగుబడి వస్తుంది. కనుక వాటర్ సెస్‌ను పూర్తిగా మాఫీచేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER: Chandrababu Naidugaru, please complete.
మ.3.10

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు ఒకసారి రికార్డులన్నీ చూడండి. కనీసం మీ conscious శాటిస్‌ఫై అయితే నేనేమీ మాట్లాడను.

MR.SPEAKER: I am not getting into the subject. This is only clarification and you have to be very specific.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్ః మీరు కాన్సియస్ అనే మాట చెప్పారు. మిమ్మల్ని ఎందుకు ఇంటర్‌వీన్ అవుతున్నాను. They have expressed their regrets. This is only clarification and it has certain limitations. మీరు మాట్లాడేది మీరు మాట్లాడారు. వారు సమాధానం చెప్పారు. We will leave it here now.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మీరు అడ్వైజ్ చేస్తే ఐ యాం వెరీ హ్యాపీ. కాని ఇదే హౌస్‌లో అవతలివారు ఎదురుదాడి చేయడం కోసమే మాట్లాడుతున్నారు. మేం డిమాండ్స్ తప్ప వేరే మాట్లాడడం లేదు. మీరు చైర్‌లో కూర్చొని విట్‌నెస్ చేశారు. ఎదురు దాడి చేసినప్పుడు మీరు కంట్రోల్ చేయలేకపోయారు. అదే మా బాధ.

మిస్టర్ స్పీకర్ః ఎదురుదాడి చేసినప్పుడు రిగ్రెట్స్ చెప్పించాను. మీకు తెలియనిది కాదు కదా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః క్లారిఫికేషన్స్‌లోనే డిమాండ్స్ రీయిటరేట్ చేస్తున్నాం. నేను అడిగింది క్లారిఫికేషన్సే. ఆ క్లారిఫికేషన్స్ అడగడం కూడా తప్పేనా?

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబునాయుడు గారూ, please complete it now, other wise I have to adjourn the House and take it up again tomorrow.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఇంకొకమాటకూడా నన్ను గురించి చెప్పారు. ఎక్కడికైనా వెళ్లినప్పుడు కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేయి చూపిస్తారు. చేయి వారి సింబల్ కాబట్టి మాకు చేయి చూపించడానికి ఇష్టం లేక రెండు వేళ్లు చూపిస్తాం. ఎందుకంటే మొండి చేయి చూపించలేం కాబట్టి రెండు వేళ్లు చూపిస్తాం. దానిని కూడా ముఖ్యమంత్రి గారు తప్పు పట్టేపరిస్థితికి వస్తే దానిని ఏమనాలో నాకు అర్థం కావడం లేదు. ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నా ను. మనం ఎక్కడికైనా వెళ్లినప్పుడు ఎవరికైనా నమస్కారం పెడతాము. లేకపోతే చేయి చూపిస్తాము. కాంగ్రెస్ వారు నమస్కారం పెడతారు. లేకపోతే మొండిచేయి చూపిస్తారు. అది అలవాటైంది. ఆ ప్రకారం మేము మొండి చేయి చూపించలేము కదా? అందుకే రెండు వేళ్లు చూపిస్తున్నాము. పైగా ఈ ముఖ్యమంత్రి గారు తప్పులు చేసిన వారిని సమర్థించడానికి ఏమేమో మాట్లాడుతున్నారు. చిట్టిబ్బాయిని టి డి పి రౌడీషీటర్ బెదిరించారన్నారు. ఆ విధంగా రాజ్యాంగబద్ధంగా వుడవలసిన ముఖ్యమంత్రి గారు అపోజిషన్ పార్టీస్‌పైన అటాక్ చేయడం, లేకపోతే ఎదురుదాడి చేయడం చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతుంది? ఈరోజు ఇదే హౌస్‌లో చూస్తున్నాము. పదే పదే మాట్లాడుతున్నారు. ఇదే ముఖ్యమంత్రి గారు అపోజిషన్ లీడర్‌గా వున్నప్పుడు పాదయాత్రలు చేసి గ్రామగ్రామాన తిరిగిన పరిస్థితుల్లో ఆయన ఫోటోలు ప్రెస్‌లో వస్తే ఆనందపడిన ముఖ్యమంత్రి ఈ రోజు అదే పేపర్లలో ఈయన గురించి రాస్తే తెగబాధపడిపోయే పరిస్థితి వస్తే ప్రజాస్వామ్యంలో ఎక్కడికి పోతున్నారు? మనం ప్రజాస్వామ్యంలో వున్నాం. నేను ఒకటే అడుగుతున్నాను. ప్రజాస్వామ్యంలో హుందాతనం వుండాలి. అధికారంలో వున్న మిమ్మల్ని అందరూ తప్పు పడతారు. అపోజిషన్ వాళ్లు తప్పుపడతారు. మీడియా వాళ్లు తప్పులు పడతారు. ఆ నవ్వులు కాని, అధికారాలు కాని తాత్కాలికం. నియంతలు కూడా చరిత్రలో కలిసిపోయారు.

MR. SPEAKER: I am going to close this within 5-7 minutes.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఏవైతే కరకట్టలున్నాయో ఆ కరకట్టల విషయంలో చాలా స్పష్టంగా చెబుతున్నాము. పదే పదే ఈ విషయం చెప్పారు. గోదావరి కరకట్టలేవైతే వున్నాయో.......

MR. SPEAKER: Please complete it now.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను కంప్లీట్ చేస్తున్నాను....... నేను మిమ్మల్ని ఒకటే అడుగుతున్నాను. నాకు ఐదు నిమిషాలటైం ఇవ్వండి. అంతకంటే ఒక్క నిమిషం కూడా తీసుకోను. దయచేసి మీరు ఒకసారి పాత కన్వెన్షన్స్ చూడండి. సభలో జరిగిన ప్రొసీడింగ్స్ ఒకసారి చూడండి. రూలింగ్ పార్టీ ఎంత టైం తీసుకున్నారు. అపోజిషన్ పార్టీ ఎంత టైం తీసుకున్నారు, ఎవరు ఎంత సేపు మాట్లాడారు. మీరు ఒకసారి రెవ్యూ చేసి ప్రజలకు కూడా చెప్పండి. అప్పుడు మీరు చెప్పిన దానికి మేం కూడా అబైడ్ అవుతాము.

MR. SPEAKER: I have the record with me. For your information, Telugudesam Party has used two hours eighteen minutes, which is inclusive of interventions,

clarifications and disturbances. The Congress Party has used two hours eighteen minutes, which is also inclusive of interventions, clarifications and disturbances. And others have taken two hours nineteen minutes and this is inclusive of interventions and clarifications. Now, you please complete it. ఇటువైపు నుండి రెండు గంటలా 19 నిమిషాలు అటు వైపు నుండి రెండు గంటలా 18 నిమిషాలు ఇది అంతా ఇంటర్‌వెన్షన్స్ మరియు క్లారిఫికేషన్స్‌తో కలిపి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఎవరు ఎంత సేపు మాట్లాడారు. ఎవరు ఎంత సేపు ఎదురుదాడి చేశారు, దానిపైన ఇంటర్‌వెన్షన్స్ ఎంత సేపు వచ్చాయి అవి కూడా అనలైజ్ చేసి చెప్పండి దాని వల్ల చాలవరకు క్లారిటీ వస్తుంది. ప్రజలకు తెలుస్తుంది. ఐ విల్ బి వెరీ హ్యాపీ ఫార్ దట్ మీరు ఇవన్నీ చెపితే మేము కూడా ఒప్పుకుంటాము. మీరు అవన్నీ కూడా అనలైజ్ చేసి చెప్పండి. నేను ఒకటే అడుగుతున్నాను. స్పీకర్‌గా మీరున్నారు. మీరు పాత కన్వెన్షన్స్ కూడా చూడండి. ఫైనల్‌గా అధ్యక్షా, ఈ రోజు గోదావరి కరకట్టలకు సంబంధించిన విషయానికి వస్తే ఇప్పుడు 28 లక్షల క్యూసెక్కుల వాటర్ వస్తే 1986లో 33 లక్షల క్యూసెక్కుల వాటర్ వచ్చింది. అప్పుడు 33 లక్షల వచ్చినా మేనేజ్ చేశాం. కాని ఇప్పుడు 28 లక్షలతోనే తెగిపోయాయి. రెండవది ..... ఈ రోజు ప్రభుత్వమే ఒప్పుకుంది. మేము 80 కిలోమీటర్ల మేరకు కరకట్టలను స్ట్రెంగ్తెన్ చేశామని. ఇప్పుడు వరదలు వచ్చిన సమయంలో అక్కడ శాండ్ బ్యాగ్స్ పెట్టలేదు మరియు పెట్రోలింగ్ చేయలేదు. ఇది గవర్నమెంట్ ఫెయిల్యూర్ తప్ప ఇంకొకటి కాదు. దానిని మేము తప్పు పడితే మళ్లీ మా మీద ఆరోపణలు చేస్తున్నారు అది కరెక్ట్ కాదు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః సార్, ఆయన మళ్లీ కరకట్టల గురించి, శాండ్ బ్యాగ్స్ గురించి చెబుతున్నారు. ఆయన చెప్పిన క్వశ్చన్స్ అన్నిటికీ మళ్లీ క్లారిఫికేషన్స్ చెప్పాలి. టైం ఇప్పటికే మూడున్నర అయింది. ఇక్కడ చాలా మంది డయాబిటిక్స్ వున్నారు. బాగా ఇబ్బందుల్లో వుంటారు. నేనైతే డయాబిటిక్ కాదు. అయితేఈ సభలో చాలామంది వున్నారు కాబట్టి వారందరికీ ఇబ్బందిగా వుంటుంది.అందరికీ క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు. ప్రతిపక్షనాయకునికి క్లారిఫికేషన్స్ అడగడానికీ ముప్పావు గంట పడితే మేం మళ్లీ క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి ఎంత సేపు పడుతుంది. కాబట్టి దయచేసి we can have the discussion tomorrow. It cannot go on like this. Please allow us to continue this discussion tomorrow.

(INTERRUPTIONS FROM DR. G. VIJAYA RAMA RAO)

MR. SPEAKER: I have the responsibility of controlling it. It cannot go on like this. I am going to close it within few minutes.
మ. 3.20

(INTERRUPTIONS)

MR. SPEAKER: I have to control it as I have the responsibility to conduct the business of the House. It cannot go on like this. I am closing it in the next few minutes.

(INTERRUPTIONS FROM SRI NOMULA NARASIMHAIAH, DR. G. VIJAYA RAMA RAO AND SRI K. RAMULU)

The Leader of Opposition has covered almost all the issues. If you all want to seek further clarifications, then I will take it up tomorrow.

(INTERRUPTIONS)

It cannot be done today. It is already 3.30 p.m. You will have to conclude it. After this I will ask the Minister to react to it and after Minister's reply I will close the issue.

(INTERRUPTIONS)

If this is the case, you all can seek clarifications tomorrow. Now, the House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 3.21 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Tuesday, the 22nd August, 2006.)